REGISTERED NO. 1118

విడిపత్రిక అణా.

ఆంధ్రుల అద్వితీయమగు
మ్యూచుయల్ భీమా సంస్థ
ఏజన్సీ ఆర్గనైజరు పదవులకు, భీమా సదుపాయములకు పే రెన్నిక గాంచిన
హిందుస్థాన్ మ్యూచుయల్ ఇన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.
మచిలీపట్టణము.

త్వరలో వస్తున్నది!

జయా ఫిల్ము వారి

"మహానంద"
(శ్రీమతి కృష్ణవేణి)

ముచ్చటైన 3-వ వారము
శ్రీ దుర్గాకళామందిరము,
బెజవాడ.
15-4-39 శనివారం మొ॥
వాహినీ పిక్చర్సువారి
వందేమాతరమ్
తెలుగుటాకీ
ముఖ్య పాత్రధారులు:
మిస్టర్ నాగయ్య, మిస్ కాంచనమాల

జ్వరము

జ్వరము వచ్చినప్పుడు నరములకు, మాంసాతువులకు నెరుపుజేయు విషములు గొప్ప బాధయును కలుగజేయును. అందుచేతనే నీకు వణుకు, నిస్త్రాణ కలుగుచున్నవి.

తిరిగి బలము కలుగవలెనంటే ధాతువులను బలపరచుకొనవలసియున్నది. అయితే నీకు జీర్ణశక్తి తక్కువగా ఉండుటంచేత సామాన్య పదార్థములనే జీర్ణించుకొనజాలకున్నావు. జ్వరము వచ్చినప్పుడు రోసులు యిరగ ఆహారములను జీర్ణించుకొనవలెనప్పుడు హార్లిక్సును తేలికగ జీర్ణించుకొనగలరని భారతదేశమంతట వైద్యులు శ్రద్ధపరచినారు. యింకను హార్లిక్సు ధాతునష్టమును, కృశత్వమే ఆది నీ శరీరమంతటికి క్రొత్త బలము నిచ్చును, నిస్త్రాణ తగ్గించును.

అతి త్వరితముగ నీకు నష్టి, మోహపటుత్వము కలుగును.

బ్లోగ్సు నుండి చిక్కి హార్లిక్సును తెప్పించుకొనుడు.

ఆర్థరైటిస్ కలవారు
ఆర్థరిటిస్ పోయునట్లు ఉపయోగించుడి

3142 31

ANDHRA PATRIKA DAILY.

Post Box No. 212 — Founder - K. NAGESWARA RAO — Telephone No. 2544

సంపుటము ౨౬ | చెన్నపట్టణము 1939-వ సం॥ ఏప్రిల్ నెల 19-వ తేది బుధవారము | సంచిక ౧౫

Vol. 26 | MADRAS WEDNESDAY 19th APRIL 1939 | No. 15

అమృతాంజనము

40 సంవత్సరముల ప్రఖ్యాతిగల
అమృతాంజనము



లక్షల కొలది ప్రజలచే ఉపయోగింపబడుచున్నది!

అన్నినొప్పులను బాధలను అరికట్టు భారతీయ పోలీసు భటుడు

అమృతాంజనము వ్యాప్తి కలదు.

జమ్మి వెంకటరమణయ్యగారి
"లివర్ క్యూర్"
చిన్నపిల్లల లివర్, స్లీన్ వ్యాధులకు దివ్యౌషధమని ప్రఖ్యాతిగాంచినది
సంప్రదింపు వేళ:

8, శాలైవీధి,	408, టంకసాలవీధి,	99, బిగ్ స్ట్రీట్
మైలాపూర్, మద్రాసు.	మద్రాసు.	ట్రిప్లికేన్, మద్రాసు.
ఉ॥ 8 మొదలు గం॥ 10-30	సా॥ 4-30 నుండి	సా॥ 6-15 నుండి
మ॥ 2 నుండి 3-30 వరకు	సా॥ 6 వరకు	సా॥ 7 వరకు
ఫోన్: 8139,	ఫోన్: 2764.	

మీరు యెక్కడఉన్నను పరవాలేదు

మీరు మాకంపెనీయొక్క రోజుకు ఒకఅణా పాలిసీలను విక్రయించి మీరాబడిని పెంపొందించుకొనవచ్చును. ఈసరికే 27,000 పాలిసీలకు పైగా అమలులో నున్నవి. మా పాలిసీపత్రాలకు డబ్బును కూడబెట్టు అందమైన గడియారములను మేము ఇచ్చెదము.
పూర్తి వివరములకొరకు నేడే వ్రాయుడు. బ్రాంచి మేనేజరు,
PEOPLE'S INSURANCE CO., LTD.
ది పీపిల్సు ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ్,
30, మూర్ స్ట్రీట్, జి. టి. మద్రాసు.

కాన్ థరిడెన్
తలనూనె
అత్యుత్తమమైన సువాసన తలనూనె
మరియు వెంట్రుకల టానిక్
చుండు, వెంట్రుకలు రాలిపోవుట, వెంట్రుకలు త్వరలో తెల్లబడుట మున్నగు అన్ని వెంట్రుకల జబ్బులకు అమోఘముగా పనిచేయును.
BENGAL CHEMICAL
Calcutta :: :: Bombay.
మద్రాసు ఏజెంట్లు: యన్. దేశాయ్ గౌండర్ అండ్ కో., 41, బందర్ స్ట్రీట్.

ది సౌత్ ఇండియా కో-ఆపరేటివ్
ఇన్సురెన్సు సొసైటీ లిమిటెడ్,
పోస్టు బాక్సు నెం. 182,
మద్రాసు.
ప్రెసిడెంటు:- గౌ॥ వి. రామదాస్ పంతులుగారు, బి. ఏ., బి. యల్.
"ముందు ఆలోచన"
డబ్బు ఆదా చేసికొను పొదుపుకొరకు, వృద్ధాప్యముకొరకు కూడబెట్టుకొనుటకు ఈ సొసైటీయొక్క భీమా పాలిసీని తీసికొనుట విశేషమైన పని. అది మీకు అత్యుత్తమ భీమా సౌకర్యములనొసగుటయే గాక తక్కువ ఖరీదునకే బాహ్యాత వహించుచున్నది. రు 100/- లు మొదలు రు 10,000/- లు వరకు పాలిసీలు కలవు. భీమా పాలిసీరక్షణ కోరు వారందరికి అందుబాటులో నున్నది. వివరములకొరకు వ్రాయగలరు.
వి. వెంకటాచలం, యం. ఏ., బి. యల్.,
కార్యదర్శి.

1 రూపాయికి రు 5,000 లు
మరియు
రు 5,000 లు వరకు ఉచిత భీమా సౌకర్యము
హిందూస్థాన్ బాండ్ కొని
జరుగబోవు సంపకమునందు పాల్గొనుడు
ప్రీమియం లేదు బకాయిపడుటం ఉండదు.
వేలకొలది ప్రజలకు ఇప్పటికే లాభించినది.
పూర్తి వివరములకు, ఏజెన్సీపద్ధతులకొరకు దిగువ అడ్రెసునకు వ్రాయుడు:
THE HINDUSTAN INSURANCE CO., LTD.,
Nisbet Road, Lahore.

వాల్కార్టు సెంట్రిఫ్యూగల్ పంపులు



VOLKART BROS
ENGINEERS
వాల్కార్టు బ్రదర్సు
ఇంజనీర్లు.
మద్రాసు, కోయంబత్తూరు, బెంగుళూరు, బెజవాడ.
నెం. 6

వసంతకుసుమాకరము
మధుమేహము (DIABETES), అతిమూత్రము, రాచపుండ్లు మొదలగు వాతరోగ చికిత్సకు తులం రు 20
వెంకటేశ్వర ఆయుర్వేద నిలయము
చీరాలబాడు, ఆంధ్రమహాలక్ష్మి, తూర్పుగోదావరి

ఇటువంటి చిత్రం ఇంతవరకు తెలుగులో రాలేదు.
ఆంధ్రులందరూ చూచి మెచ్చుకొంటున్నారు.
1-వ తేదీ అన్నిచోట్ల విడుదలైనది.

WANTED
Wanted Representative on Rs.100 per month with provident fund for a reliable Bank. Influence & activity is essential. No required guaranteed business.. P B. 2410, Calcutta.

కావలెను.
చీరెలు, చద్దార్లు, డ్రేపర్సు మున్నగు పట్టు నడ్డులును, ఉన్నినడ్డలు, జీతెము, కమిషన్ పద్ధతిపై అమ్ముటకు ఏజెంట్లు కావలెను. పూర్తి వివరములకొరకు దిగువ అడ్రెసునకు వ్రాయుడు.
BHARAT KNITTING WORKS, (Regd)
Ludhiana, (Punjab)

కావలెను.
ఆంధ్రజిల్లాలలో
జిల్లా ఆర్గనైజర్లు, ఇన్ స్పెక్టర్లు కావలెను. కొద్ది వ్యాపారము పూచీ ఇవ్వవలసి యున్నది. ధారాళమైన ప్రతిఫలము పద్ధతులు.
శాశ్వతమైన సంబంధము. ముందు మంచిలాభము.
ఇతర వివరములకొరకు ఈ దిగువ అడ్రెసునకు వ్రాయుడు: జే. ఏ. చౌదరిగారు,
ఏజెన్సీల సూపరింటెండెంటు,
ఇందుపల్లి. (కృష్ణా జిల్లా) లేక
విజయలక్ష్మి జనరల్ అష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.,
హెడ్డాఫీసు: 4/105, ఆక్స్మినియన్ వీధి, మద్రాసు.

కావలెను
ది న్యూ యేషియాటిక్ లైఫ్ ఇన్సురెన్సు కంపెనీ, లిమిటెడ్., (మేనేజింగ్ యేజంట్సు, మెస్సర్సు బిర్లా బ్రదర్సు, లిమిటెడ్.,) తరఫున లాభకర మగు పద్ధతులలో ప్రాతినిధ్యము వహించి పనిచేయుటకు ఆంధ్రదేశ మంతటా ఆర్గనైజర్లు, ఏజెంట్లు కావలసియున్నారు.
వివరములకొరకు ఈ దిగువ అడ్రెసునకు దరఖాస్తు చేయుడు:—
ఏ. సుబ్బయ్య,
బ్రాంచి మేనేజరు,
289, లింగశెట్టి వీధి, జి. టి. మదరాసు.

ప్రతాప కస్తూరిమాత్రలు



మిక్కిలి ఘాటు, సువాసన గలవి. 1-2 మాత్రలను పుచ్చుకొనిన అజీర్ణము, వాయువు, జలుబు, జ్వరము, దుస్సు, ఉబ్బసము, కలరా, మొదలగువానిని అద్భుతముగా ఖండించును.
300 మాత్రల సీసా రు 0-4-0
డజన్ సీసాలు రు 2-8-0
పోస్టేజి ప్రత్యేకము
(2) పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం — పెరిచేడు — నెల్లూరుజిల్లా.

బాదుషాహి
వెండ్రుకలరంగు

ప్రకటింపబడినట్లుగా పనిచేయని వెండ్రుకల రంగులను తెప్పించుకొని, వాడి అసంతృప్తి చెందినవారికి ఇది వరకు సాధ్యము. మా తయారు వెండ్రుకల రంగు వెదసిన వెండ్రుకలను తప్పకవలుపుచేసి, సహజసిద్ధముగ నుండునట్లు చేయును. వెండ్రుకలు నెరసినందున ముసలివానివలె కన్పించినచో, మా వెండ్రుకల రంగును ఒకమారి వాడి సహజ సిద్ధమైన వెండ్రుకలను కలిగియుండుడు.

ఒక్కుడ్డి ఖరీదు 1 రూపాయి, పోస్టేజి ప్రత్యేకం.

C. C. Mahajan & Co, Bombay. 2.

చెవుడు

చెవులో నీరుకారుట, పోటా, మంట, ధ్వని, దురద, పురుపిటికొయలు, చెవులో సుయిమను ధ్వనివినబడుట, చెవిలోనిధ్వని పొరలు సక్రమముగా లేక మాట సరిగాధ్వనిబడకుండుట జ్వరములవలనగాని, క్వినైను సరిగా వాడకపోవుటచేత గాని, కలిగిన కొంచెముగాని లేనిపూర్తిగాని చెవుడు మున్నసనవి మా బధిర్తహరన్ నూనెవలన పూర్తిగ నివారణ కాగలవు. ఈ అమోఘమైన చికిత్సవలన వందలకొలది ప్రజలకు చెవుడు పూర్తిగ నెమ్మళించి, శబ్దము బాగుగ విన వచ్చుచున్నది. గుణము కన్పించనిచో, సొమ్ము వాపసు చేయబడును. ఖరీదు రు 2.

AROGYA SADAN, Durgadevi St., BOMBAY 4.

భగవద్గీత

(టీకాతాత్పర్య విశేషార్థ వివరణ సారాంశ సహితము)

ద్వితీయముద్రణము

శ్రీ కా. నాగేశ్వరరావుగారు

చిరకాలముశ్రమించి, టీకా, తాత్పర్య, విశేషార్థ వివరణ, సారాంశములను స్వయముగా, స్వోపజ్ఞముగా రచించియున్నారు. అందమైన గ్లేజ్ కాగితములపై ముద్రించుటగా ముద్రింపబడియున్నది. 550 పుటల గ్రంథము. ఖద్దరుగుడ్డతో బెంది. గీతాధ్యయనము చేయు వారికి మహోపకారకమైన పుస్తకము.

వెల ఒకరూపాయి మాత్రమే.

కాపీలు మ్యానేజంట్లవద్ద దొరకును.

కలయుబాగు — మే నేజరు,

ఆంధ్ర గ్రంథమాల,

7, తంబుచెట్టివీధి, మద్రాసు.

సౌందర్యమునకు

You want to look your loveliest ?

Use KERALA ROSE SOAP

KERALA SOAP INSTITUTE CALICUT.

కేరళ రోజ్ సోపు

మానసోల్లాసినీ మాత్రలు

30 మాత్రలు 0-10-0

పోస్టుఖర్చులు రు. 0-9-0.

వెలసులభము! గుణమధికము!

(పోస్టుఖర్చులు ప్రత్యేకము)

శరీరములో ఉష్ణాధిక్యముచే కలిగెడి పైత్యకాలకు ఈమాత్రలు దివ్యామృతము. అజీర్ణము, అరుచి, ఆవులింతలు, అగ్నిమాంద్యము, అతిదాహము) చెక్కిళ్లు, సర్వాంగములయందు జలతుయము, పిక్కలు, పార్శ్వములు, శిరస్సు, వ్రేళ్లు, అస్థులు మొదలగు వానియందు గలిగెడి నొప్పులను బోగొట్టి దేహమును మంచి ఆరోగ్యమునకు దెచ్చును.

ఈ మాత్రలు మేహవాత నొప్పులను వెంటనే మాన్పును. ఇందు అనేక ఓషధులు చేరినవి. అనుభవ బౌషధ మగుటచేత పరమహంసక్రియ యని చెప్పవచ్చును. ఒక సారి వాడిచూచిన నిజము తెలియగలదు.

చిరునామా:—

ఆయుర్వేద వైద్యనిలయం,

ఎలకుర్రు, నిడుమోలుపోస్టు, (కృష్ణాజిల్లా)

ఆంధ్రదేశవార్తలు

సంగం
జాతీయవారము

(ఒకవిలేఖరి)

సంగం, ఏప్రిల్ 17:—

సంగంలో శ్రీ సంగమేశ్వరస్వామి బ్రహ్మోత్సవమును, జాతీయవారమును ప్రతి సంవత్సరము ఒకటే పర్యాయము లెటస్థించుచున్నది. మొన్న 12, 13-వ తేదీలలో నెల్లూరుజిల్లా కాంగ్రెసు సభ్యులు చింతలపల్లి చెన్నకృష్ణయ్యగారు, కాంగ్రెసు సభ్యులుగ తేరవలసినదనియు, ఖద్దరు కట్టవలెననియు, మద్యనిషేధము చేయవలెననియు అనేకబహిరంగసభలు జరిపిరి.

కల్లు సారాయి దుకాణములు బ్రహ్మోత్సవసందర్భములో ఏప్రిలు 10 మొదలు 14 వరకు కల్లు, సారాయి దుకాణాలను మూయించవలసినదని రైతు మహాసభవారు వ్రాయగా, జిల్లాకలెక్టరుగారు అదిన మూలలో కల్లు, సారాయి దుకాణములు సాయంత్రం 4 గంటలకు మూయునట్లు ఉత్తరు విచ్చిరి.

రాయలసీమయాత్ర

రామచంద్రపురము, ఏప్రిలు 18:—

సూరంపూడి శ్రీ హరిరావుగా రిట్లు వ్రాయుచున్నారు:—

రాయలసీమయాత్ర కొలినడకను చేయుటకు నేనును, కొలది మంది స్నేహితులును ఏప్రిలు 23 వ తేది ఉదయం 7గంటలకు ఏలూరులో బయలుదేరెదము. ఇంకను ఎవరైనా యువకులు సర్దారాగా రాదలచుకుంటే రావచ్చును. చుట్టలు, బీడీలు కాల్చేవారు పనికిరారు. ఈవిషయం మే శెంకవ వారంలో గంగవరంలో జరుగనున్న ప్రథమ కల్యాణదుర్గం తాలూకా రాజకీయమహాసభకు చేరుదురు.

రేపల్లె
తాలూకా రాచకీయ బాధితుల మహాసభ

(స్వకీయవిలేఖరి)

రేపల్లె, ఏప్రియల్ 17:—

రేపల్లె తాలూకా ప్రథమ రాచకీయ మహాసభ రేపల్లెలో జరుపుటకు యీ దిగువవారిని ఆహ్వాన సంఘముగా నియమించిరి. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీయుత మద్దుల వెంకటగిరిరావుగారు, ఉపాధ్యక్షులుగా శ్రీ పాలాటి వెంకయ్యగారు, కార్యదర్శులు శ్రీ తంగిరాల పిచ్చయ్యశాస్త్రి, యార్లగడ్డ శేషయ్యగార్లు, పబ్లిసిటీ ఆఫీసరు, కె. శ్రీరామాయయ్యగారు 22.4.39 తేదిన ఆహ్వానసంఘ సమావేశము పగలు 1 గంటకు రేపల్లెలో కాంగ్రెస్ ఆఫీసులో జరుగునని కార్యదర్శిగారు తెలియపర్చుచున్నారు.

ఓలేరు కృషిక విద్యాలయం తగాదాలు

కృషిక విద్యాలయం పాలకవర్గ ఎన్నికలు జరిగినప్పటినుంచి తగాదాలుపడి రెండు పార్టీలు కావటం, రెండు కార్యనిర్వాహక సంఘములు యేర్పడటం ఒక పార్టీవారైనదే నేని బసవయ్యగారు జేర్పించిన సభ్యులు నిబంధనలకు వ్యతిరేకమనియు, వారి సభ్యత్వము చెల్లకూడదనియు, యీ విషయములు అన్నియు పరిష్కరించుటకు ఆర్బిట్రేటర్‌గా ఒకరిని నియమించుమనియు, రెండవ పార్టీవారైన రవవరపు చినవెంకట్రామయ్యగారి పార్టీవారు రేపల్లె మునసబ్ కోర్టులో పిటిషన్ పెట్టటం యీ మధ్యలో శాంతికి భంగం కలుగుతుందని ఉభయపార్టీలకు 144 సెక్షన్ ఇవ్వటం, తరువాత రేపల్లెకోర్టులో పెట్టిన పిటిషన్ కొట్టివేయటం, తరువాత తిరిగి సబ్ కోర్టులో అప్పీలు చేయటం ఇంతవరకు యీ విషయములు అన్ని యీ పత్రిక ద్వారా పాఠకులకు విశదమే. తరువాత సబ్ కోర్టులో, శ్రీ గొల్లపూడి శీతారామశాస్త్రిగారిని, ఆర్బిట్రేటరుగానున్నూ శ్రీ కాగ్రపాటి వెంకట చలపతిరావు బి. ఎ. బి. యల్. గారిని రిసీవరుగాను నియమించిరి.

నూలువడుకు పోటీలు

అఖిలభారత చరఖా సంఘ ఆంధ్రశాఖవారి సంఘ పక్షమున శ్రీ పుట్టసంట కృష్ణయ్యగారిచే నడపబడిన నూలు పోటీలలో ప్రథమ బహుమతి రు 5-0-0 లు శ్రీమతి పుట్టసంట రాఘవమ్మగారున్నూ (నెల్లూరు) కొత్తపల్లి అరవిందాదేవిగార్లు పొందిరి. రెండవ బహుమతి రు 4-0-0 లు శ్రీమతి కోనేరు రాఘవమ్మ గొల్లపూడి మహాలక్ష్మమ్మ (నల్లూరు) దొడ్డపనేని సరస్వతమ్మ, (రావికంపాడు) అయ్యూరు దుర్గాంగ (రావికంపాడు) గార్లున్నూ, మూడవ బహుమతి రు 2-0-0 లు శ్రీమతి సజ్జా జయలక్ష్మమ్మ, పుట్టసంట బుల్లెమ్మ, పుట్టసంట లక్ష్మమ్మ, మిక్కినేని సరస్వతమ్మ, తోట్రెంపూడి నాగభూషణమ్మ, (నల్లూరు) గార్లున్నూ కోటపాటి రాఘవమ్మ, (పమిడిమర్రు) చింతల సాంబాజ్యం (రావికంపాడు) చెరుకూరి మహాలక్ష్మమ్మగార్లనూ; పొందిరి.

తాలూకా కాంగ్రెస్ సభ్యుల ఎన్నికలు

తాలూకా కాంగ్రెస్ సంఘ సభ్యులయొక్క నామినేషనులు ది 22-4-39 న తీసుకొనునని యు స్క్రూటిని ది 23-4-39 న అనియు, ఎన్నికలు 29-4-39 న అనియు తాలూకా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షకార్యదర్శుల ఎన్నికలు, ది 4-5-39 న అనియు, తాలూకా ఎన్నికోపసంఘ అధ్యక్షుడు శ్రీ యార్లగడ్డ శేషయ్యగారు తెలియపరుచుచున్నారు.

తిరుపతి
వర్షము

(స్వకీయవిలేఖరి)

తిరుపతి, ఏప్రిలు 16:—

కడచిన మూడురోజులుగా వర్షము కురియుచుండినది. ఈమూడురోజులకు నాలుగుపదులు మాత్రము లెక్కకాబడినది. సూర్యరశ్మి నేటికి బాగుగా కనబడుచున్నది. ఇదివరలో ఏప్రిల్ మాసమున ఎప్పుడున్నూ యింతవర్షముపడి యుండలేదు. గడచిన సంవత్సరము నష్టతగినంత వర్షము కురియకపోవుటచేత, త్రాగుటకుకావలసిన నీరుకూడ దుర్లభముగా యుండినది. ఈ వర్షమువలన కొంతకష్టము తీరినదని చెప్పవచ్చును.

బ్రహ్మోత్సవము

చిరుపతికి పరిసరమునందు అనృణపరోవరము అనిచెప్పబడు అప్పుకాయసంటలో, వేంచేసియుండు శ్రీప్రసన్నీ వెంకటేశ్వరస్వామి వారికి గడచిన ఎనిమిది సంవత్సరములలోను, నిత్యపూజాదికార్యములకే వరుంబడిచాలకయుండిన కారణమునను, పరిపాలనలో లోపములుండిన కారణమువలనను, బ్రహ్మోత్సవము జరిగి యుండలేదు. ఈసంవత్సరమున చుట్టుప్రక్కగ్రామాలలోని రయితులు చందాలు విరాళములు వసూలుచేసియు కొన్ని పుష్పయములు తామే జరుపుటకు తీర్మానించుకొన్నందున బ్రహ్మోత్సవము ఈసంవత్సరము జరిగినది. ఈపుష్పయము మొన్నటితో పూర్తి అయినది. దేవస్థానమువారున్నూ తిరుత్తణి దేవస్థానమున కున్నూ చేర్చి నియమింపబడిన, యెగ్జిక్యుటివ్ ఆఫీసు శ్రీ. టి. యల్. నారాయణస్వామినాయుడుగారు భక్తుల యిష్టానుసారము నడుచుకొనిరి. ఈ బ్రహ్మోత్సవము నిర్విఘ్నముగ నడచుటకుగాను సర్వవిధముల సహాయపడిరి.

భహిరంగసభ

మొన్నటిరోజు సాయంకాలం తిరుపతి బ్యాంకి భవనమున జరిగిన బహిరంగసభకు శ్రీ యం. శ్రీనివాసాచార్యులు అధ్యక్షత వహించిరి. శ్రీ టి. కే. దొరసామయ్యంగార్ జాతీయవారమును గురించియు జలియన్‌వాలాబాగ్‌లో జరిగిన దురంతములను గురించియు వుపన్యసించిరి. మద్రాసు శ్రీ టి. విజయరాఘవన్ గారు అమ్మకపుపన్ను విషయమై వుపన్యసించిరి. అమ్మకపుపన్ను విధించుటవలన వర్తకులకు నష్టము వాటిల్లదనియు కాంగ్రెసు గవర్నమెంటువారు ప్రజాక్షేమముకొరకే విధించుచున్నారనియు తెలిపిరి.

శ్రీ వి. రామకృష్ణయ్య బి. ఎ., ఆనర్సు స్టూడెంటు కాంగ్రెసు గవర్నమెంటువారు నిర్బంధప్రాథమికవిద్యను అమలులో పెట్టుటకు వెంటనే పూనుకొనవలసినదని వుపన్యసించిరి.

సభలో ఒకరు అధ్యక్షులు వుపన్యసించుటకు లేవగానే కాంగ్రెసు మునిసిపల్ పార్టీ చెదరిపోయినదన్న మాటనిజమేనాయని యడిగినందులకు మునిసిపల్ వైస్‌చేర్మన్ అయిన యం. శ్రీనివాసాచార్లు యిట్లు తెలిపిరి. పార్టీ లీడరుగారగు చేర్మన్‌గారు 10 లేక 12 పార్టీ మీటింగులకు హాజరు కాలేదనియు, అనేక మునిసిపల్ కమిటీ మీటింగులకు హాజరు కాలేదనియు పార్టీ చెదరిపోయినదనియే చెప్పవచ్చుననియు తెలిపిరి. బడ్జెట్టు మీటింగునకు కవున్సిలులకు చేర్మన్‌గారు పూరిలోనుండియు కవున్సిలు మీటింగునకు రాకపోయినందున పార్టీ తీర్మానములు కౌన్‌సిలులో కొనసాగకపోయినవనియు తెలిపిరి. మీటింగునకు అధ్యక్షత వహించిన తాను "హిందీభాషను, మునిసిపల్ పాఠశాలలో ప్రవేశపెట్టించవలయునని 5, 6 నెలలప్పుడు పంపిన తీర్మానమును యిదివరకు కౌన్‌సిలులో పెట్టలేదనిరి. పడుపువృత్తిని తొలగించుటకుగాను తయారు కాబడి అనేకపట్టణములలో అమలులో పెట్టబడియుండు చట్టమును తిరుపతి నగరమున ప్రవేశపెట్టవలసినదిగా గవర్నమెంటువారిని తిరుపతి పురపాలక సంఘమువారు కోరుచున్నారని 5, 6 మాసములప్పుడు రిజల్యూషన్ నోటీసు యిచ్చినదానిని చేర్మన్‌వారు కాంగ్రెసుపార్టీకి చేరినవారై యుండియు, ఏదోకారణము తెలిపి కౌన్‌సిలులో పెట్టుటకు నిరాకరించిరి. మరల, గడచిన కౌన్‌సిలు మీటింగులో చర్చసురాగా, తీర్మానం నిరాకరింపబడినది. మెంబర్లు సంపు తీర్మానములను వారికి యిచ్చుంటే, కౌన్‌సిలులో పెట్టించెదరు. లేనియెడల, ఏదో సాకుపెట్టి నిరాకరించుచున్నారు. మునిసిపల్ కాంగ్రెసు పార్టీ సక్రమముగ నిర్వహింపబడుచుండుటలేదని టౌన్ కాంగ్రెసు అధ్యక్షులు రాష్ట్రీకాంగ్రెసు సంఘమువారికి రిపోర్టు చేసియున్నారు. లీడరుగారగు చేర్మన్‌గారు, తదితరులపై చర్య తీసుకొనవలసినదిగా సూచించియున్నట్లు తెలియుచున్నదనిరి. ఉపన్యాసములు తిమ మునిసిపల్ వైస్‌చేర్మన్ పదవికిన్నీ, కౌన్‌సిలరు పదవికిన్నీ రాజీనామా యిచ్చివేయుటకు వుత్తర్వు యివ్వవలసినదిగా రాష్ట్రసంఘము వారికి వ్రాసియున్నట్లున్నూ తెలిపిరి. కాంగ్రెసుపార్టీ చెదరిపోయినదనిరి. యిటువంటి పరిస్థితులలో తాను మునిసిపాలిటీలో వైస్‌చేర్మన్‌గా యుండుట తనకే గౌరవలోపముగా యుండుచున్నదని తెలిపిరి. ఎలెక్ట్రికలుదీపముల విషయము జరుగుచుండు చర్చలను తెలిపిరి. చేర్మనుగారు తదితర కౌన్సిలర్లు ఏకమన్నుతో త్రికరణశుద్ధిగా పనిచేసిన ఎడల ఎలెక్ట్రిక్ దీపములకు చేట్లుతగ్గించుకొనవచ్చునని తెలిపిరి. సభ

గిద్దలూరు
పంచాయతీబోర్డు అధ్యక్షునిపై ఆరోపణలు

గిద్దలూరు, ఏప్రిలు 16:—

ఈవూరి పంచాయతీబోర్డు ప్రెసిడెంటు డి. వై. రంగారెడ్డిగారిపైన పౌరులుకొందరు చేసిన ఆరోపణలను విచారణచేయుటకు కర్నూలుజిల్లా అసిస్టెంటు పంచాయతీ ఆఫీసరు ఏప్రిలు 12, 13 తేదీలలోవచ్చి విచారణచేసిరి.

[illegible] వర్షము

తీవ్రమయిన యెండలతర్వాత మంచివర్షము కురిసినది. వర్షాధిక్యమువలన తుపానునష్ట నివారణార్థము ప్రదర్శింపబడవలసిన నాటకము 'హరిశ్చంద్ర' రేపటికి వాయిదావేయబడినది.

(స్వ. వి.)

ముద్దనూరు
అంకాళమ్మజాతర

(స్వకీయవిలేఖరి)

ముద్దనూరు, ఏప్రిలు 17:—

పులివెందుల తాలూకా అంకాళమ్మగూడూరుగ్రామంలో ప్రతివత్సరము జరుగుచుండిన అంకాళమ్మజాతర యీ వత్సరం వాలాశాంతంగావున్నది. జంతుబలులు ముక్కలుభాగము తగ్గినది. మామూలుగా జరుగుచుండిన జాబితా ఆపబడింది. ఇన్నిటికి కారణం కాంగ్రెసు మంత్రివర్గమువారు ప్రవేశపెట్టిన మద్యనిషేధ శాసనమేనని ప్రజలు చెప్పుకుంటూ వున్నారు. కొందరు కాంగ్రెసువారులు హింసలు జాబితా జరుగకూడదని ప్రజలను హెచ్చరిస్తూవున్నారు.

మార్కాపురం
నాయీబ్రాహ్మణ సమావేశము

(స్వకీయవిలేఖరి)

మార్కాపురం, ఏప్రిల్ 17:—

శ్రీమాయలూరు రామయ్యగారిచే యీపురమున నిర్మింపబడిన అన్నసత్రంవద్ద యీగ్రామస్థులున్నూ, పరిసర గ్రామస్థులున్నూ అయిన సుమారు 100 మంది నాయీబ్రాహ్మణులు సమావేశమైరి. వినుకొండ తాలూకా కాంగ్రెస్ సంఘాధ్యక్షులు శ్రీవారణాశి వెంకటమల్లయ్యగారు అధ్యక్షత వహించిరి. పలువురు పురప్రముఖులు సభ నలంకరించిరి. కార్యాంతరమున వచ్చియుండిన శ్రీ కట్టూరు సుబ్బరావు యం. ఆల్. ఎ. గారుకూడ సభకరుదెంచియుండిరి. అధ్యక్షులు జాతీయవారము యొక్క ప్రాముఖ్యము ఉద్దేశమునుగూర్చియు సంబంధించి యిరువది సంవత్సరములనుగూర్చియు విపులముగ నుపన్యసించిరి. తదుపరి తా. కాం. సంఘాధ్యక్షులగు శ్రీ పొణ్ణం వెంకటరమణశాస్త్రులు బి. ఎ. బి. యల్. గారు ఉపన్యసించుచు, ఏబది సంవత్సరములుగ స్వరాజ్య సంపాదనకై కాంగ్రెసు మహాసభ చేయుచున్న కృషిని వివరించి గాంధీమహాత్ముడు కాంగ్రెసుసంస్థను ప్రవేశించినప్పటినుండియు ప్రజలలో భీతి, దైన్యము నశించి, ఆత్మశక్తి విజృంభించినదనియు, ప్రార్థించుట మానుకొని మా హక్కులు మాకిండని అడుగు ధైర్యము ప్రజలలో కలిగినదనియు యువకులు కాంగ్రెసు కార్యక్రమమునందలి, ఖద్దరు, అస్పృశ్యత, ఐకమత్యము, మద్యనిషేధము, పనిని నెరవేర్చు కంకణము కట్టుకొని నిరంతరము దేశసౌభాగ్యమునకై పాటుపడవలెననియు హెచ్చరించిరి.

తరువాత చౌగూరు రంగరావుగారు మాట్లాడుచు, అన్నిటికంటె ముఖ్యమైనది అన్ని మతములవారు తాము మొదట భారతీయులనుట మరిచెంచి, ఐకమత్యముతో స్వపరిపాలన సంపాదించుటకై కృషి సలుపవలెననియు, పాఠశాలలయందు బాలురకు నిజమైన హిందూదేశ చరిత్ర బోధింపబడుటలేదనియు బాలురలో జాతీయ భేదము పెంపొందింప నిప్పటి పాఠ్యపుస్తకములు నిరుపయోగములనియు కాంగ్రెసు ప్రభుత్వము సరియైన గ్రంథములను వ్రాయించి పాఠ్యపుస్తకములను నుంచవలెననియు వక్కాణించిరి.

కడపటి శ్రీ కట్టూరు సుబ్బరావుగారుమాటాడుచు యిదివరకు కాంగ్రెసుచేసిన అఖండత్యాగమువలనసే నేడు యీ కొంతయైన స్వపరిపాలన లభించినదనియు, కాని పూర్ణ స్వాతంత్ర్యము సంపాదింప నిదివరకు చేసిన త్యాగముచాలదనియు, యింకను అపారమైన త్యాగముచేయ ప్రజలు సంసిద్ధులై యుండవలెననియు. కాంగ్రెసుమంత్రులు ఏవేని పొరపాటులుచేసిన వారి కడిచూపి, కారణ మడుగుటకు ప్రతివానికిని హక్కున్నదనియు, ప్రజల బలముచేతనే కాంగ్రెసువారు అధికారమునున్నారనియు, గాంధీవంటినాయకులు మన కుండుట మన దేశసౌభాగ్య మనియు చెప్పి ముగించిరి.

వెనుకొండలో జాతీయవారము
కాంగ్రెసు ప్రచారము

(స్వకీయవిలేఖరి)

వెనుకొండ, ఏప్రిల్ 14:—

నిన్నటిదినము జాతీయవారమున కడపటిదిన మగుటచేత యాయూరి బి. వి. రీడింగరూము ఆవరణమున నొక బహిరంగసభ సాయింకాలము 5 గంటలకు సమావేశపరుపబడెను. శ్రీయుత హట్టి శంకరరావు అధ్యక్షత వహించిరి. పలువురు పురప్రముఖులు సభ నలంకరించిరి. కార్యాంతరమున వచ్చియుండిన శ్రీ కట్టూరు సుబ్బరావు యం. ఆల్. ఎ. గారుకూడ సభకరుదెంచియుండిరి. అధ్యక్షులు జాతీయవారము యొక్క ప్రాముఖ్యము ఉద్దేశమునుగూర్చియు సంబంధించి యిరువది సంవత్సరములనుగూర్చియు విపులముగ నుపన్యసించిరి. తదుపరి తా. కాం. సంఘాధ్యక్షులగు శ్రీ పొణ్ణం వెంకటరమణశాస్త్రులు బి. ఎ. బి. యల్. గారు ఉపన్యసించుచు, ఏబది సంవత్సరములుగ స్వరాజ్య సంపాదనకై కాంగ్రెసు మహాసభ చేయుచున్న కృషిని వివరించి గాంధీమహాత్ముడు కాంగ్రెసుసంస్థను ప్రవేశించినప్పటినుండియు ప్రజలలో భీతి, దైన్యము నశించి, ఆత్మశక్తి విజృంభించినదనియు, ప్రార్థించుట మానుకొని మా హక్కులు మాకిండని అడుగు ధైర్యము ప్రజలలో కలిగినదనియు యువకులు కాంగ్రెసు కార్యక్రమమునందలి, ఖద్దరు, అస్పృశ్యత, ఐకమత్యము, మద్యనిషేధము, పనిని నెరవేర్చు కంకణము కట్టుకొని నిరంతరము దేశసౌభాగ్యమునకై పాటుపడవలెననియు హెచ్చరించిరి.

తరువాత చౌగూరు రంగరావుగారు మాట్లాడుచు, అన్నిటికంటె ముఖ్యమైనది అన్ని మతములవారు తాము మొదట భారతీయులనుట మరిచెంచి, ఐకమత్యముతో స్వపరిపాలన సంపాదించుటకై కృషి సలుపవలెననియు, పాఠశాలలయందు బాలురకు నిజమైన హిందూదేశ చరిత్ర బోధింపబడుటలేదనియు బాలురలో జాతీయ భేదము పెంపొందింప నిప్పటి పాఠ్యపుస్తకములు నిరుపయోగములనియు కాంగ్రెసు ప్రభుత్వము సరియైన గ్రంథములను వ్రాయించి పాఠ్యపుస్తకములను నుంచవలెననియు వక్కాణించిరి.

కడపటి శ్రీ కట్టూరు సుబ్బరావుగారుమాటాడుచు యిదివరకు కాంగ్రెసుచేసిన అఖండత్యాగమువలనసే నేడు యీ కొంతయైన స్వపరిపాలన లభించినదనియు, కాని పూర్ణ స్వాతంత్ర్యము సంపాదింప నిదివరకు చేసిన త్యాగముచాలదనియు, యింకను అపారమైన త్యాగముచేయ ప్రజలు సంసిద్ధులై యుండవలెననియు. కాంగ్రెసుమంత్రులు ఏవేని పొరపాటులుచేసిన వారి కడిచూపి, కారణ మడుగుటకు ప్రతివానికిని హక్కున్నదనియు, ప్రజల బలముచేతనే కాంగ్రెసువారు అధికారమునున్నారనియు, గాంధీవంటినాయకులు మన కుండుట మన దేశసౌభాగ్య మనియు చెప్పి ముగించిరి.

SWAIKA'S "DOG" BRAND LINSEED OIL

అన్నిరకముల పెయింటులతోను కలియును. త్వరగా ఆరిపోవును. పెయింటు యొక్క వకాలముండును. అందుచే ఐ. యస్. డి. సైనికశాఖ హెడ్ క్వార్టర్సు, రైల్వేలు విశేషముగా దీనిని వాడుచున్నారు.

స్వైకా ఆయిల్ మిల్సు, కలకత్తా.

మదరాసు యేజెంట్లు:—

ది బొంబాయి కంపెనీ, లిమిటెడ్., 169, బ్రాడ్వే, మదరాసు.

BONUS!

1938 డిసెంబరు 31వ తేదినాటికి అమలులోనున్న ఆర్డినరి బ్రాంచీ పాలిసీలబోనసు తూతూరికూడ క్రిందటి మారివలెనే నున్నది.

యావజ్జీవితం అష్యూరెన్సు రివర్షనరీ బోనసు రు 1,000 ల భీమా మొత్తమునకు రు 23 లు ఎండోమెంటు అష్యూరెన్సు రివర్షనరీ బోనసు రు 1,000 లకు రు 20 లు.

1938 లో కంపెనీ ఆర్డినరి బ్రాంచీలో జారీచేయబడిన క్రొత్తపాలిసీల మొత్తము రు 37,50,00,000 లకు మించినది. ఇది "ప్రూడెన్షియల్" పట్ల ప్రజలకు గల విశ్వాసమును సూచించుచున్నది. బ్రిటిష్ సామ్రాజ్యములోని గొప్ప భీమా సంస్థయగు ఈ కంపెనీతో సంబంధము యేర్పడి ఈ కంపెనీచే యొసగబడుచున్న రక్షణ వలన సౌఖ్యముపొందుచున్న లక్షలకొలది పాలిసీహోల్డర్ల సంఖ్యతో ఈ క్రొత్త పాలిసీహోల్డర్ల సంఖ్య చేర్చబడినది.

★

THE PRUDENTIAL ASSURANCE CO. LTD.

(ఇంగ్లండులో ఇన్‌కార్పొరేటు కాబడినది.)

కలకత్తా, లక్నో, న్యూఢిల్లీ, లాహోరు, బొంబాయి, మద్రాసు, రంగూన్.

దివ్యజ్ఞానోన్నత పాఠశాల వార్షికోత్సవము

స్థాపకుని ఛాయాపటము బహిరంగపరచుట

(స్వకీయవిలేఖరి)

మదనపల్లి, ఏప్రిలు 16:—

"ప్రస్తుత విద్యావిధానములోగల లోటులను గొప్పగొప్ప విద్యావేత్తలు గుర్తించుటేగాక, తలిదండ్రుల నిర్యాది మరింత కలవరపెట్టుచున్నదనియు, భారతజాతీయ సాంప్రదాయమున కనుగుణమైనట్టి విద్య నొసగి సరియైన భారతమాతపుత్రులను తయారుచేయుట మన కర్తవ్యమనియు, తత్ఫలితంగ ఏర్పడిందే జాతీయవార్ధాపాఠ్యవిధాన మనియు" నేటి సాయంత్రం దివ్యజ్ఞానోన్నత పాఠశాల 51 వ వార్షికోత్సవ సందర్భమున శ్రీయుతులు వి. యస్. కృష్ణస్వామి యం. ఏ. ఐ. యస్. యస్. గారును, కె. కోటిరెడ్డి యం. యల్. ఏ. గారును ఉపన్యసించారు.

నేటిదినం సాయంత్రం 4 ఘంటలకు వసంత భవనమున శ్రీ. వి. యస్. కృష్ణస్వామి ఐ. యస్. యస్ (పాలెస్టువర్కింగ్‌సబ్‌కమిటీ ఆఫీసరు) గారి అధ్యక్షతన మదనపల్లి దివ్యజ్ఞానోన్నత పాఠశాల 51 వ వార్షికోత్సవం కడుంగడు జయప్రదంగ జరిగింది. ప్రాతఃవిద్యార్థులు శ్రీయుతులు కె. కోటిరెడ్డి యం. యల్. ఏ. (కడప) కె. లక్ష్మణరావు, కె. జగన్నాథరావుగార్లు సభకు వచ్చియుండిరి. శ్రీ ఏ. సంజుండప్ప (పాఠశాల మేనేజిమెంటు సెక్రటరీ) ఆర్. లక్ష్మణరావు, (పాఠశాలకరస్పాండెంటు) ఆర్. స్వామిరావు (పాఠశాల మేనేజిమెంటు అధ్యక్షులు)ను, శ్రీమతి కె. రామసుబ్బమ్మ (జిల్లాబోర్డు అధ్యక్షురాలు కడప)గార్లు సభకు వచ్చియుండిరి.

ప్రథమమున పాఠశాల ప్రిన్సిపాలుగారైన శ్రీ పి. యస్. త్రిలోకి కరుగారు అధ్యక్షులు గారికి శ్రీ కోటిరెడ్డి, శ్రీమతి రామసుబ్బమ్మ గార్లకును అభిండమగు స్వాగతమిచ్చారు.

కార్యక్రమము మామూలు వివిధమత ప్రార్థన గీతములతో ప్రారంభమైంది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గారైన శ్రీ. ఆర్. రామచంద్రరావుగారు పాఠశాలయొక్క సాంవత్సరిక నివేదికను చదివి వినిపించారు.

ఆటుతర్వాత శ్రీమతి కె. రామసుబ్బమ్మ (కడపజిల్లాబోర్డు అధ్యక్షురాలు) పాఠశాల స్థాపకులైన ఆర్. గిరిరావుగారి ఛాయాపటమును వసంతభవనంలో బహిరంగపరస్తూ, ఆ మహనీయుడు గిరిరావుగారు తన సర్వస్వమును పాఠశాలకై వినియోగించిన దాతయనియు, నిరాడంబరజీవి యనియు చెప్పారు.

తర్వాత అధ్యక్షులుగారైన శ్రీ కృష్ణస్వామిగారు ఆధునిక విద్యావిధానములోగల లోటుల తెలియజేస్తూ, నేటి విద్యావిధానము విద్యావేత్తల కలవరపెట్టుటేగాక అంతకంటె మిన్నగ తలిదండ్రుల బాధించుచున్నదనియు చెప్పారు. విద్యార్థుల గ్రహణశక్తి, మనస్సులు సరిసమానములని తలంచి, ఒకవిధమైన నిస్సారమైన విద్యను బాలురకు బోధించుచున్నారని చెప్తూ, మంచి విలువైన సలహానిచ్చారు.

పాఠశాలలో ఆటపాటలలోను, తదితరములలోను గెల్చినవార్లకు శ్రీమతి. కె. రామసుబ్బమ్మగారు బహుమానముల పంచిపెట్టారు.

శ్రీమతి. రాజలక్ష్మి (4 ఫారం విద్యార్థినీ) మధురమైన కీర్తన పాడింది.

ఆతర్వాత విద్యార్థులకు శ్రీ. కె. కోటిరెడ్డి యం. యల్. ఏ గారుపన్యసిస్తూ, ప్రస్తుతవిద్యావిధానము సరియైనది కాదని, రాజకీయ నాయకులు, విద్యావేత్తలు నిర్వివాదాంశముగ అంగీకరించుచున్నారనియు, గాంధీమహాత్ముడు గొప్పగొప్ప విద్యావేత్తలతో సంప్రదించి నూతన విద్యావిధానమును కనిపెట్టినారనియు, ప్రస్తుతములోప భూయిష్టమైన విద్యావిధానమును మార్చుచేయుటకు వార్ధా విద్యావిధానముతప్ప గత్యంతరములేదనియు చెప్తూ, వార్ధా విద్యావిధానము ఏలాగు కొంతదాక నిరుద్యోగ సమస్యను పరిష్కరించకలదో, వృత్తివిద్యల కేలాంటిప్రాముఖ్యము నొసగినారో చెప్పారు. కడమాటగ తమ స్వానుభవమునుబట్టి ప్రస్తుత విద్యావిధానములో పరీక్షలే ప్రధానముగ ఉత్తీర్ణులేకావాలని పాఠముల పరిశుద్ధముచేయుటతప్ప వేరుకానమని ఉపన్యసించారు.

పాఠశాల విద్యార్థులు, ఆంగ్లము, హిందీ, తెనుగు, అరవభాషలనుండి, ఫిలాసఫర్, వరవిక్రయము, పీఠినాటకము, లవకుశ, మార్కండేయ నాటకములనుండి కొన్నిరంగములు సభారంజకముగను, జయప్రదముగను ప్రదర్శించారు.

శ్రీ సి. సుబ్బరావుగారి అభినందనము వాక్కులతో సభముగిసింది.

* * * *

మదనపల్లిలో జాతీయవారము

మదనపల్లి, ఏప్రిలు 10:—

మదనపల్లిలో జాతీయవారం జయప్రదముగ జరుగుచున్నది. శ్రీయుతులు టి. యం. సుబ్బరావు, శ్రీనివాసరావు, నూతి రాధాకృష్ణయ్య తదితరు ప్రముఖులు ఇంటింటికెళ్లి ఖద్దరు అమ్ముచున్నారు.

గాంధి మైదానంలో బహిరంగసభ జరిగింది. శ్రీ హెచ్. సూర్యనారాయణరావుగారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఇ. యస్. సుబ్రహ్మణ్యం యం. ఏ. బి. యల్. (గాంధిటికల్ సైన్సు ప్రొఫసరు), టి. యం. సుబ్బరావు, నూతి రాధాకృష్ణయ్యగార్లు జాతీయవారము, ఖద్దరు, అహింస సత్యము మొదలగువాని ప్రాముఖ్యతనుగూర్చి గంభీరంగ ఉపన్యసించారు. (స్వ. వి.)

రామచంద్రపురం కోఆపరేటివు బ్యాంకు

నూతనభవన ప్రారంభోత్సవము

ఆంధ్రరాష్ట్రముగురించి సాంబమూర్తిగారి ప్రబోధము

(స్వకీయవిలేఖరి)

రామచంద్రపురం, ఏప్రిల్ 17:—

మొన్న సాయంత్రము 3 గంటలకు గౌరవనీయులగు బులుసుసాంబమూర్తిగారు, జిల్లాబోర్డు అధ్యక్షులగు పళ్లంరాజుగారు, కళా వెంకట్రావుగారు, మండపాక రంగయ్యనాయుడుగారు మొదలగువారు రామచంద్రపురమునకు వచ్చారు. శ్రీ బిక్కిని వెంకటరత్నముగారు వారినందరిని పూర్వపు సెంట్రల్ బ్యాంకు భవనమువద్ద ఆహ్వానించి శ్రీసాంబమూర్తిగారి గౌరవార్థమై ఏర్పరుపబడిన ఆల్పాహారపు విందునకు తీసుకవెళ్లారు. విందు అనంతరము శ్రీసాంబమూర్తిగారిని కోఆపరేటివు సెంట్రలు బ్యాంకుయొక్క నూతనభవనమువద్దగరకు తీసుకువెళ్లారు.

రామచంద్రపురం కోఆపరేటివు సెంట్రలు బ్యాంకుయొక్క నూతన భవన గృహప్రవేశార్థమయి భవనమునకు యెదురుగా కొన్ని వేల జనులకు సరిపోయే పందిళ్లు నిర్మించారు. గృహప్రవేశమహోత్సవమునకు తాలూకాలోని వివిధ ప్రాంతములనుండి కొన్నివేలమందిజనులు, చెరుకువాడ వెంకటనరసింహము పంతులుగారు, పళ్లంరాజుగారు, దయానందరాజుగారు, కళా వెంకటరావుగారు, పైడిమర్రి సత్యనారాయణమూర్తిగారు, నరసింహదేవర సత్యనారాయణగారు, చాగంటి భీమశంకరశాస్త్రిగారు, డాక్టరు కనకరాజుగారు, గ్రామములోని వివిధశాఖల ఉద్యోగులు వచ్చారు.

సరిగా సాయంత్రము 4 గంటలకు భావరాజు సత్యనారాయణ బి. ఏ. ఆనర్సుగారు, పాఠశాలావిద్యార్థుల ప్రార్థనాగీతాలతో సభప్రారంభింపబడింది. బ్యాంకు అధ్యక్షులగు శ్రీబిక్కిని వెంకటరత్నంగారు బ్యాంకుయొక్క సంగ్రహ చరిత్రను చెప్పారి.

తరువాత శ్రీ బులుసు సాంబమూర్తిగారు భవన ప్రధానద్వారమునకు వేయబడిన వెండితాళమును తెరిచారు. లోపల హాలులోనికి వెళ్లిన తరువాత శ్రీ కళా వెంకటరావుగారు శ్రీ జోస్యుల రామచంద్రరావు, కీర్తిశేషులు దువ్వూరి రామకృష్ణరావు, మ. రా. శ్రీ బిక్కిని వెంకటరత్నముగార్లయొక్క తైలవర్ణ చిత్రపటములను బహిరంగపరిచారు. భవనముయొక్క మూడవ అంతస్తుపైన చెరుకువాడ వేంకటనరసింహము పంతులుగారు త్రివర్ణ జాతీయపతాకమును ప్రతిష్ఠించారు.

శ్రీ చెరుకువాడ వెంకటనరసింహము పంతులుగారు ఉపన్యసించుచు ప్రతిదేశముయొక్క పతాకమునకు కొంతచరిత్ర యున్నదని చెప్పారు. మన పతాకమునుగూర్చి పింగళి వెంకయ్యగారు 1913 సం॥లో చర్చించి 'జాతీయపతాకము' అనే పుస్తకము వ్రాశారు. వారు పతాకమువిషయమై మూడు నాలుగు కాంగ్రెసులలో ప్రచారము చేశారు. మొదటి పతాకము 1919 లో మహాత్ముని చేత ఏర్పరుపబడినది. అప్పుడు పతాకమునుగూర్చి చర్చించుటకై ఒక కమిటీ ఏర్పరుపబడినది. ఆ కమిటీవారు మన పతాకమునకు ఉన్న కేసరి, ఆకుపచ్చ, తెలుపురంగులకు సర్వమతముల కూర్పుక్రింద అర్థము చెప్పారు. ఆ అర్థమే 1935 వరకు చెప్పబడినది. 1935 లో కాంగ్రెసు యొక్క సంఘమును ఏర్పరచగా, వారు ఆకుపచ్చకు దేశముయొక్క సుభిక్షము, జాబరారంభనకు త్యాగశీలము, తెలుపునకు సత్యము, అహింస, రాట్నము గ్రామజీవనము, రైతు, కార్మికత్వం అని నిర్ణయించారు. కార్మిక, కర్షకులపై ఆధారపడిన మనదేశము సత్యము, అహింసలపై ఆధారపడిన త్యాగమువలన సుభిక్షముగా నుండవలెనని మన ఆశయము. ఆ ఆశయచిహ్నమే మనపతాకము-అని పల్కిరి.

ఇప్పటి సహకారసంఘములన్నియు ఎంతఅప్పను యిచ్చుచున్నాము అని మాత్రమే లెక్కవేసికొనుచు సహకార ప్రధానసూత్రమయిన ఆదాయవిషయమై పూర్తిగా మరచిపోయినవారు అని నరసింహంగారు అన్నారు. అప్పు యిచ్చేవాడు పుచ్చుకొనేవాడు ఒకడే అనే సహకార సూత్రము గ్రంథస్తమయి యున్నది. కాని ఆచరణలోలేదు. ఇది ఆచరణలోనికి రావలెనంటే అప్పు పుచ్చుకొనే ప్రతిమెంబరు ప్రతినెల కొంతసొమ్ము బ్యాంకులో దాచుకొనవలెననే నిబంధన ఉండాలి. అప్పుడు ఆదాచుకొనే సొమ్మును అప్పు యివ్వవచ్చును. అప్పుడే సహకారతత్వము అమలులోకి వస్తుంది అని చెప్పారు.

శ్రీ కళా వెంకట్రావుగారు శ్రీ జోస్యుల రామచంద్రరావు, దువ్వూరి రామకృష్ణరావు, బిక్కిని వెంకటరత్నముగార్లు బ్యాంకునకు చేసిన సేవ చెప్పిరి.

సాంబమూర్తిగారి ఉపన్యాసము

శ్రీ సాంబమూర్తిగారు ఉపన్యసించుచు గోదావరిజిల్లాలో రామచంద్రపురం తాలూకా తలమానికము వంటిది. రాబోయే పరీక్షలో కూడా ముందంజ వేస్తుందని ఆశిస్తున్నాను సంపూర్ణస్వాతంత్ర్యము రావడానికి ప్రజల పట్టుదల ప్రధానము. ప్రజాశక్తిలేనిదే యేపనికాదు. ప్రజాశక్తియొక్క రూపాంతరమే మన అభీష్టసిద్ధి. పట్టుదలలేనిదే మనకు ఆంధ్రరాష్ట్రము రాదు. ఈ మంత్రిగారు వ్రాయలేదని, వారు చేయలేదని మీరు అనవద్దు. ఆంధ్రరాష్ట్రము వారి చేతులలో లేదు. వారు చేయగలిగింది యిదివరలో నే చేశారు. మంత్రిగారు ఉత్తరము వ్రాసినంత మాత్రాన ఇంగ్లండునుంచి బంగీలో యిక్కడకు వచ్చేవస్తువకాదు ఆంధ్రరాష్ట్రము. అందుచేత రాష్ట్రసిద్ధికై మీరు గట్టికృషి జరిగేటందుకు పూనుకోవాలి. ఈ ప్రాంతాలలో 2 కోట్లమంది ఆంధ్రులు ఉన్నారు. ఇతర రాష్ట్రాలలో ఒక కోటి ఆంధ్రులు ఉన్నారు. ఈ రెండుకోట్ల మంది ఆంధ్రులకు రాష్ట్రమువస్తేనేగాని ఇతర రాష్ట్రాలలోఉన్న మన ఆంధ్రసోదరులు తాము ఒక గొప్ప శౌర్యవంతమయినజాతికి చెంది నామనే ధైర్యముండదు. యితరులుకూడా మనవారిని గౌరవముగా చూడరు" అని పల్కి బ్యాంకువిషయములో అధ్యక్షులైన బిక్కిని వెంకటరత్నముగారిసేవ కొనియాడిరి.

బ్యాంకువారు శ్రీ సాంబమూర్తిగారి గౌరవార్థమయి రాత్రి 400 మందికి విందుచేశారు. రాత్రి పదిగంటలకు సాంబమూర్తిగారు మొదలగువారు సాంబమూర్తిగారి జన్మస్థానమయిన దుళ్లగ్రామము వెళ్లారు.

ఆంధ్రరాష్ట్ర ఆందోళన చల్లారకూడదు

గౌ॥ బులుసు సాంబమూర్తిగారి ప్రబోధము

వీరేశలింగంపంతులవారి జయంత్యుత్సవము

(స్వకీయవిలేఖరి)

రాజమహేంద్రవరము, ఏప్రిలు 18:—

వీరేశలింగ హైస్కూలు స్థాపకుని జయంత్యుత్సవమును, ప్రాతఃవిద్యార్థిసంఘ వార్షికోత్సవమును నిన్నటిదినమున శ్రీ వీరేశలింగం హైస్కూలు ఆవరణలో అతివైభవముగా జరిగినవి.

ప్రాతఃవిద్యార్థి సంఘసభ్యులకు, స్కూలు ఉపాధ్యాయులకు, స్కూలుకార్యనిర్వాహక వర్గమువారికి అల్పాహారములతో ఉదయం 7-30 గం॥లకు కార్యక్రమము ప్రారంభమైనది. పోటీ పందెములు జరిగినపిమ్మట విషయనిర్ణయ సభ జరిగినది. సభకు స్థానిక న్యాయవాదులగు శ్రీ మద్దాలి వెంకటచలం బి. ఎ. బి. యల్. గారు అధ్యక్షత వహించిరి. సాంవత్సరికనివేదిక వాచింపబడినపిమ్మట కార్యనిర్వాహక వర్గమునకు యెన్నికలు జరిగినవి. శ్రీ మద్దాలి వెంకటచలం బి. ఎ. బి. యల్. గారు సంఘమునకు అధ్యక్షులుగను, డాక్టరు లెబ్బాప్రగడ సుబ్బరామయ్య, శ్రీయుత జె. వీరవెంకయ్యగార్లు సంయుక్త కార్యదర్శులుగాను ఎన్నుకొనబడిరి.

సాయంకాలము గం. 3 లకు వీరేశలింగం హైస్కూలునుండి వీరేశలింగంపంతులుగారి శిలావిగ్రహమువరకు ఉత్సవము బయలుదేరినది.

సభ

పిమ్మట గం 4-30 లకు, మద్రాసు శాసనసభాధ్యక్షులగు గౌ॥ బులుసు సాంబమూర్తిగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగినది. ప్రార్థనానంతరము స్కూలుకమిటి అధ్యక్షులగు రావుబహదూర్ అవసరాల రామారావుగారు గౌ॥ సాంబమూర్తిగారిని అధ్యక్షపీఠ మలంకరించవలసినదనికోరుచూ, స్కూలుస్థాపకులగు వీరేశలింగంపంతులుగారి గుణగణములను వర్ణించుచు ధన్యవాదము లర్పించిరి. బహుమతులను అధ్యక్షులగు గౌ॥ బులుసు సాంబమూర్తి మద్దాలి వెంకటచలంగార్లు పంచియిచ్చినపిమ్మట వినోదములు ప్రారంభమైనవి.

సాంబమూర్తిగారి ఉపన్యాసము

పిమ్మట గౌ॥ సాంబమూర్తిగారుపన్యసించుచు కీర్తిశేషులగు వీరేశలింగంపంతులుగారినిగూర్చి నిక్కిలి శ్లాఘించిరి. పంతులుగారిచే ఆంధ్రీకరింపబడిన శాకుంతలము ముద్దులాలుకచుంబుకనియు, పంతులుగారు తమరచనలచే ఆంధ్రులలో నవ్యత్వమును దీసుకొనివచ్చిరనియు నుడివిరి.

పంతులుగారు సంఘసంస్కారమునకు పడిన శ్రమ, అనుభవించినకష్టములు, స్త్రీలోకము నుద్ధరించుటకు వారుధరించిన బద్ధకంకణము మొదలగు వాటిని సభికులమనోవీథిని చిత్రించి వీరపురుషుని వలె జీవించి అస్తమించినవిభవమును కొనియాడుచు తుకు పంతులుగారియందున్న గౌరవమును గనబరచిరి. ఉబ్బసవ్యాధిచే నిద్రపోరుగని పంతులుగారు ఆకాలమున వాఙ్మయసేవకు వినియోగించెడివారని నుడివిరి. విద్యార్థులగూడ పంతులుగారివలెనే వీరపురుషులు గావలెనని వాంఛించిరి.

ప్రస్తుతము ఎట్టి విషమపరిణామములకు ప్రపంచము లోనగుచున్నదో తెల్పుచు మహాత్మాగాంధిగారు ప్రపంచమున కందిన శాంతిసందేశమును సభికులకు జ్ఞప్తికిదెచ్చిరి. ప్రతి భారతీయుని ఆశయము, పరమావధి దేశమునకు సంపూర్ణస్వాతంత్ర్యమును చేకూర్చుటయని బల్కిరి. శాసనసభాస్వీకారము గమ్యస్థానమునుచేరుట కొక సాధనముగామాత్రమే యెన్నబడినదనియు, మంత్రులు, శాసనసభాధ్యక్షులు ఏముహూర్తమునవైనను సర్వస్వము త్యజించి స్వాతంత్ర్యరణరంగమునదుముకుటకు సంసిద్ధులనియు చెప్పిరి. సాధారణపరిస్థితులలో విద్యార్థులను, ఉపాధ్యాయులను గౌరవించి వారుచెప్పినప్రకారముచేయుట విధియేగాని అసాధారణపరిస్థితులలోమాత్రము దేశస్వాతంత్ర్యమునకై గాంధిమహాత్ముడు ప్రోగించు యుద్ధభేరికి ప్రతిధ్వనించుటగూడ తిమవిధియని హెచ్చరించిరి.

ఆంధ్రరాష్ట్రము

ఆంధ్రరాష్ట్రనిర్మాణమునుగూర్చి ఉపన్యసించుచు రాష్ట్రనిర్మాణ మనునప్పు డెవ్వరునుగూడ అడ్డునిలువ లేరనియు, ఇండియా కార్యదర్శిగారికి రాష్ట్రాందోళన చల్లారినదనుఅపోహ కలుగనీయకూడదనియు చెప్పిరి. గౌ॥ ప్రధానిగారిపై నెంతమాత్రము అపోహలు తలపోయకూడదనియు, రాష్ట్రనిర్మాణ మనునదాకా రాయలసీమ తెరపిలేని ఆందోళనసల్పుచు రాష్ట్రసిద్ధికై బద్ధకంకణులు కావలెననియు హెచ్చరించిరి. రాష్ట్రనిర్మాణమైనపిమ్మట శాసనసభలు, న్యాయస్థానములు రాష్ట్రభాష (తెలుగు)యందే జరుగగలవనియు, అప్పుడు ఆంధ్రరాష్ట్రము దేశమునకు తలమానికమువలె నుండుననియు తెలిపిరి.

శ్రీయుతులు పెద్దాడ సుందరశివరావు, పెద్దాడ సీతాపతిరావుగార్లు అభివందనములతో కార్యక్రమము ముగిసినది.

ఆంధ్రమహిళ వ్యాపతి సుబ్బారావుపంతులు గారు నిన్నరాత్రి గౌ॥ సాంబమూర్తిగారి గౌరవార్థము తమ స్వగృహమున విందుజరిపిరి.

గౌ॥ సాంబమూర్తిగారు, నిన్నటిరోజున ఆనందాశ్రమము, గౌతమిగ్రంథాలయము, థియాసాఫికల్ లాడ్జి సందర్శించిరి.

తెనాలి తాలూకా కాంగ్రెసుఎన్నికలు

తెనాలి, ఏప్రిలు 14:—

తాలూకా యెన్నికల నుపసంఘంవారు సమావేశమై ఆయాఫిర్కాల ప్రాథమిక కాంగ్రెసు సభ్యుల సంఖ్య సమీక్షించి యీ దిగువ నుదహరించినప్రకారం నిర్ణయింపబడెను. నియోజకవర్గ వివరములు గ్రామకాంగ్రెసుసంఘ కార్యాలయములందును, తాలూకా కాంగ్రెసుసంఘ కార్యాలయములందును దొరుకును. దుగ్గిరాల ఫిర్కా 20, కొల్లిపరఫిర్కా 18, వేమూరుఫిర్కా 11, కొల్లూరుఫిర్కా 5, అమృతలూరుఫిర్కా 20, తెనాలి ఫిర్కా 5, చేబ్రోలు ఫిర్కా 9, మొత్తం 88 అని శరణు రామకోటయ్యగారు యెన్నికల నుపసంఘాధ్యక్షులు ప్రకటించుచున్నారు.

కొప్పూరు తాలూకా రైతుసంఘము

నిడదవోలు, ఏప్రిలు 18:—

పైసంఘ జిల్లా, తాలూకా సభ్యుల ఎన్నికలు ఏప్రిలు 26 వ తేదిని జరుగును.

(ఇ. వి.)

నర్సాపల్లి తాలూకా కాంగ్రెసు సంఘము

పత్తిపల్లి, ఏప్రిలు 18:—

పైసంఘ ఎన్నికల కార్యక్రమము-నామినేషనులు ఏప్రిలు 22, స్క్రూటినీ 23, 24, ఎన్నికలు 29, నూతన అధ్యక్ష కార్యవర్గుల ఎన్నికలు మే 4, అనియు పైసంఘ ప్రస్తుత కార్యనిర్వాహకవర్గసభ ఏప్రిలు 23 వ తేదిన పత్తిపల్లిలో జరుగుననియు కార్యదర్శిగారు తెలుపుచున్నారు.

రేపల్లె తాలూకా కాంగ్రెసు సంఘము

రేపల్లె, ఏప్రిలు 18:—

పైసంఘ ఎన్నికలకు నామినేషనుల తేది ఏప్రిలు 22, స్క్రూటిని 23, 24. మిగతావివరములు కార్యాలయములో దొరుకునని కార్యదర్శిగారు ప్రకటించుచున్నారు.

అత్యుత్తమమైన వజ్రములకు

సవనాగరిక ఆభరణములకు

నమ్మకమైన స్థలము.

"బాపలాల్"

"రామకోటి" బిల్డింగ్

రత్తన్ బజారు

పార్కు టౌన్, మదరాసు.

★

మా కంపెనీ 216, వైనాబజారునుండి పైన అడ్రెసునకు మార్చబడినది.

మా షాపు, ఆదివారములలోగూడ తెరచియుండును.

మ్యునిసిపాలిటీల క్రొత్తపద్ధతులు

మధ్యపరగణాల శాసనసభలో చట్టము

నాగపూరు, ఏప్రిలు 17:—

మ్యునిసిపాలిటీల వ్యవహారములు కట్టుదిట్టముగా సాగుచుండుటలేదు. కనుక యీచట్టమును శాసించవలసియున్నదని మధ్యపరగాణాల మంత్రియగు మిశ్రాగారు నేడు ఆచట్టమును అసెంబ్లీలో ప్రతిపాదించుచు ఇట్లు చెప్పిరి:—

మ్యునిసిపలు కవున్సిలు మెంబర్లచే మ్యునిసిపలు చెయిర్మను ప్రస్తుతం ఎన్నుకొనబడుచున్నాడు. పద్ధతి మార్పుచేయవలెను. మ్యునిసిపలు చెయిర్మనును వోటరులే ఎన్నుకొనవలెను.

మ్యునిసిపలు చెయిర్మనుమీద విశ్వాసరాహిత్యతీర్మానమును కవున్సిలులో ప్రతిపాదించినప్పుడు మెంబర్లలో నూడింట రెండువంతులుమంది ఆ తీర్మానమునకు అనుకూలంగా ఉండినయెడలనే ఆతీర్మానము నెగ్గినట్లు ప్రస్తుతము యెంచబడుచున్నది. ఇకముందు యెంతస్వల్ప తేడాగల అధికసంఖ్యాకులచే ఆ మోదింపబడినను ఆ తీర్మానము నెగ్గినట్లే యెంచబడవలెను. తనమీద విశ్వాసరాహిత్యము ప్రతిపాదింపబడి ఆమోదింపబడిన యెడల మ్యునిసిపలు కవున్సిలు వర్గమును రద్దుచేయవలసినదిగా కోరుటకు చెయిర్మనుకు అధికారమొసంగబడును. ఇట్టి క్రొత్తఏర్పాట్లవల్ల తరచు తుంటరితనమునకై విశ్వాసరాహిత్య తీర్మానములను ప్రతిపాదించుట జరుగదు. అంతేగాక, నిజమైన ప్రతిపక్షపక్ష ముకటి సభలో ఏర్పడి చెయిర్మనుయెడల విశ్వాసరాహిత్యమును చెల్లడించినప్పటికిని చెయిర్మను రాజీనామా యివ్వక భీష్మించుటకూడా సాధ్యపడదు.

మ్యునిసిపలు కవున్సిలు మెంబర్లు ఒకసారి ఎన్నుకోబడినవారలే సంll లవరకు సభ్యత్వంలో ఉండవచ్చునన్నే నిబంధన అమలులో ఉన్నది. కాని యీనుండు శాసనసభ్యవర్గమునకువలెనే అయిదేండ్లకొకమారు మ్యునిసిపాలిటీల ఎన్నికలు జరుగవలెను.

వోటరులే చెయిర్మనును ఎన్నుకోవలెనను పద్ధతి బాగుగా లేదని కాంగ్రెసుపార్టీ సభ్యులగు గోలేగారు ఆక్షేపించిరి.

ఈ చట్టమునుగూర్చిన చర్చ రేపుకూడ జరుగును. (అ. ప్రె.)

ఎక్కో పోలీసువారు దోపిడిగాండ్రను అరెస్టు చేయుట

తుపాకులు, మందుగుండుసామగ్రి పట్టుబడుట

లక్నో, ఏప్రిలు 17:—

అయోధ్య స్టేషనునకు కాన్పూరు లక్నో ప్యాసెంజరులైలు రాగానే ఒక లక్నో పోలీసు జట్టువారు ఆ రైలులో ప్రయాణము చేయుచున్న 7 సరుకు ప్రయాణికులను అరెస్టుచేసి నిర్బంధమునకు గొనిపోయిరి. వీరిదగ్గరనుండి 3 తుపాకులు, కొంత మందుగుండుసామగ్రి, యిండ్లను పగులగొట్టు సాధనములు పోలీసువారు వశపరచుకొన్నట్లు తెలియుచున్నది. ఆ సమయమునుండి కాన్పూరునుండి వచ్చుచున్న ఒక లారీని మరొక పోలీసు జట్టువారు ఆపి 7 సరు దోపిడిగాండ్రను అరెస్టుచేసి చాలతోటాలు, టార్చిలైటులు వశపరచుకొన్నట్లు తెలియుచున్నది.

ఆయుధములతోసహా చాల దోపిడులు జరుగుచుండుటచే, ఆ విషయమును జాగ్రత్తగా కనిపెట్టి విచారించుటకుగాను ప్రభుత్వమువారు ప్రత్యేకముగా ఒక ఉద్యోగిని నియమించిరి. (అ. ప్రె.)

సరిహద్దు ప్రజల రక్షణ

ప్రభుత్వ అధికారుల సమాలోచన సభ

బన్నూ, ఏప్రిలు 17:—

కొండజాతి దాడులనుండి బన్నూ, కొహాట్ డేరాయిస్మయిల్ ఖాన్ జిల్లాలయందున్న ప్రజల ఆస్తులను, జీవితములను కాపాడుటకు తగు సాధనముల నాలోచించుటకు యిక్కడ ఒక సమాలోచనసభ జరుగనున్నది. ఇందు సం. రాll గవర్నరు, మంత్రులు, జిల్లాల డిప్యూటీ కమిషనరులు పాల్గొనుచున్నారు.

నిన్న దివాన్ భంజూఖాన్ (ఆర్థికమంత్రి) గారు యిక్కడకు వచ్చిరి. ఈదినం ఉదయము పెషావరునుండి విమానముపై బయలుదేరిన గవర్నరుగారు సభ ప్రారంభసమయమునకు వచ్చెదరు. సభకు మూడుజిల్లాల డిప్యూటీకమిషనర్లు, క్షేత్రస్థానపు లెఫ్టినెంటు, సరిహద్దుసైన్యదళ నాయకులు, పోలీసు డి. ఐ. జి. లు ప్రత్యేకముగా ఆహ్వానింపబడిరి.

మహాసభయందు ప్రధాని డా. ఖాన్ సాహెబ్‌గారు, కాజీ అటౌల్లాఖాన్ (విద్యాశాఖ మంత్రి)గారు పాల్గొందురని భావింపబడుచున్నది. (అ. ప్రె.)

టాగూరు కవిగారు

పూరీలో సన్మానపు యేర్పాటులు

పూరీ, ఏప్రిలు 17:—

ఏప్రిలు 19వ తేది డాll రవీంద్రనాథ టాగూరుగారు సి. యఫ్. ఆండ్రూస్ గారితో సహా పూరీపట్టణ ప్రధాని అతిథిగా ప్రభుత్వ మందిరమున ఉండెదరు.

వారి రాకసందర్భమున వారికి ప్రజలతరపున సన్మాన మొసంగుటకు యేర్పాటులు జరుగుచున్నవి. ఈవిషయమై ఒకసంఘము యేర్పాటు చేయబడెను.

బహిరంగస్థలమునుండి సన్మానపత్రములు, కొంతడబ్బును రవీంద్రునకు బహూకరించుటకు ఉద్దేశింపబడినట్లు తెలియుచున్నది.

ఈదినం జరుగు మంత్రివర్గసమావేశమునకు ఒరిస్సాముఖ్యమంత్రులు నిన్నరాత్రి యిక్కడకు వచ్చిరి. (అ. ప్రె.)

మీరట్ ధర్మశాలలో ఒక అరెస్టు

తుపాకీగొట్టములు, ప్రేలుడువస్తువులు పట్టుబడుట

మీరట్, ఏప్రిలు 18:—

ఇక్కడనున్న ఒక ధర్మశాలయందు ఒకడు అరెస్టుచేయబడెను. వానివద్దనుండి ప్రేలుడువస్తువులు, తయారుచేయబడిన తుపాకీగొట్టములు పట్టుబడెనని తెలియుచున్నది. అరెస్టు చేయబడినవాడు విప్లవపక్షమునకు చెందినవాడనియు, కొందఱు వ్యక్తులను చెదరించుచూ వారికి పంపబడిన చాల ఉత్తరములకు వాడే బాధ్యుడని నేరమారోపింపబడెను. (అ. ప్రె.)

లక్నో బండ్లవాండ్ల సమ్మె

శాసనసభ్యులకు అసౌకర్యము

లక్నో, ఏప్రిలు 17:—

ఇటీవల ఇక్కడ ఒకబస్సుచక్రము మొదలు పెట్టబడెను. అందుకు తమ అనుమతి ప్రకటించుచూ లక్నో టాంగా, ఎక్కా బండ్లవారు సమ్మెచేసిరి. సమ్మెవలన చాల అసౌకర్యము కలుగుచున్నది. ఈదినంశాసనసభ్యులు స్టేషనులో ఉండిపోవలసివచ్చెను. ఒక పెండ్లి జట్టువారు పోవలసినస్థలమును చేరుటకు చాల కష్టపడవలసి వచ్చెను. (అ. ప్రె.)

పోలీసువారిఅవమర్యాద ప్రవర్తన

ముగ్గురుపోలీసువారు పనినుండి తొలగింపబడుట

జబ్బల్‌పూరు, ఏప్రిలు 18:—

క్రిందటి శీబ్రవరినెలలో జబ్బల్‌పూర్ జిల్లాలోగల బర్హి అనుగ్రామమందు ఒకబహిరంగ సభజరిగెను. ఆసందర్భమున జబ్బల్‌పూర్ జిల్లా పోలీసువారు అవమర్యాదగా ప్రవర్తించుటచే 3 పోలీసువారు పనినుండితొలగింపబడుటయు, ఒక హెడ్ పోలీసువానిపైనను, ఒకసబ్ యిన్‌స్పెక్టరుపైనను డిపార్టుమెంటుచర్య తీసుకొనబడెను. అవమర్యాదగా ప్రవర్తించినపోలీసువారు సభకువచ్చిన కాంగ్రెసువారిని లాటీలతో మోదుచు తమఅధికారమును దుర్వినియోగము గావించిరను నేరమారోపింపబడెను. (అ. ప్రె.)

పత్రికల సంపాదకుల కేసు కొట్టివేయబడుట

జిల్లా మేజిస్ట్రేటుగారి ప్రకటన

కాశీ, ఏప్రిలు 17:—

పట్టణములో పరిస్థితులు శాంతియుతముగా నున్నవి. సాంఘిక విద్వేష పూరిత వ్యాసములను ప్రకటించి నందులకు రెండు పత్రికలపై కేసులు జరుగుచున్నవి. గాని ఆ పత్రికా సంపాదకులు క్షమాపణలు కోరుకొనుటచే అభియోగములు ఉపసంహరించబడెనని తెలియుచున్నది.

ఇటీవల జరిగిన మతద్వేష కొట్లాటలయందు పనుకనుండి మనుష్యుల పైబడి కొట్టినవారి సమాచారమును, వారిని ఆపనులకు ఎవరు ప్రోత్సహించిరో వారి సమాచారమును తెల్పిన వారికి బహుమాన మివ్వబడునని జిల్లా మేజిస్ట్రేటుగారు ప్రకటించిరి. (అ. ప్రె.)

134 గురు షియాలు అరెస్టుచేయబడుట

లక్నో, ఏప్రిలు 17:—

నిషేధ ఉత్తరువును ఉల్లంఘించి టబట్టాను బహిరంగముగా పాడుటచే యీదినం 134 గురు షియాలు అరెస్టుచేయబడిరి. (అ. ప్రె.)

తిరుచినాపల్లి రేడియో స్టేషను

ప్రారంభోత్సవమున ప్రముఖులచే పాటలు ఉపన్యాసములు

క్రొత్తపల్లి, ఏప్రిలు 17:—

తిరుచినాపల్లిలో 5 కిలోవాటుల మీడియం వేవు రేడియో కార్యాలయ నిర్మాణము పూర్తిగా నున్నది. రేడియో కార్యాలయము చే 16 తేదిని తెరవబడును.

కార్యాలయ ప్రారంభ దినమున ఉదయం 8 గంటలకు మద్రాసు గవర్నరుగారు ఉపన్యసించుటకు సమ్మతించిరి. వారు ఉదకమండలము నుండిచేయు ఉపన్యాస ప్రసారమునకు తగు యేర్పాటులు గావింపబడుచున్నవి. మద్రాసు ప్రధాని గారు సి. రాజగోపాలాచారిగారు సాయంత్రము 6-15 గంటలకు అరవములో ప్రారంభోపన్యాసమును గావింపనున్నారు. ఆll భాll రేడియోకంట్రోలర్ లైనల్ ఫీల్డన్‌గారు ప్రారంభోత్సవమునకువచ్చి సాయంత్రము 7గంటలకు ఆంగ్లమున ప్రసంగించెదరు.

దక్షిణాయిండియాలో నాగస్వరసంగీతమందు ప్రవీణులైన పెరంబలూర్ యస్. అంగప్పపిళ్లగారు సాయంత్రము 6 గంటలకు కార్యక్రమమును తమప్రాచీనగీతముతో ప్రారంభించెదరు. ఆసందర్భమున తరువాత ప్రారంభోత్సవమునుగురించి ప్రత్యేకముగా వ్రాయబడినపాటను, సాయంత్రము 6-10 గంటలకు చేరుపొందిన గాత్రపాటకులను అరియకుడి రామానుజఅయ్యంగారు పాడెదరు. (అ. ప్రె.)

ఒరిస్సా వైద్యవిద్యార్థుల సమ్మె

మంత్రివద్దకు విద్యార్థుల ఫిర్యాదుకై ప్రతినిధుల రాయబారం

కటకం, ఏప్రిలు 17:—

ఒరిస్సా వైద్యవిద్యాలయ సమ్మెవలన గలుగుచున్న పరిణామములను వెల్లడిచేసి రాజీ గావించుటకు విద్యార్థుల ఫిర్యాదుకై ప్రతినిధులు రాయబారమొనర్చుటగా స్థానిస్వపరిపాలనా మంత్రి గ్రాంథం జీగారి కర్థులు వెళ్లిరి.

ఈ విషయమంగు ప్రభుత్వమువారి విధానమునురించి మంత్రిగారు రాయబార వర్గమునకు బాగుగా తెల్పినట్లు తెలియుచున్నది. (అ. ప్రె.)

నైజాం రాష్ట్రంలో కాంగ్రెసు ఖైదీలు

విడుదలచేయబడిరి గాని జరిమానాలు వసూలు చేయబడుచున్నవి

(స్వకీయవిలేఖరి)

నికింద్రాబాదు, ఏప్రిలు 18:—

నైజాంప్రభుత్వంవారు స్టేటుమెంటు కాంగ్రెసు ఖైదీలను విడిచిపెట్టిరి. ఇందువల్ల నైజాము ప్రభుత్వమువారు స్టేటుకాంగ్రెసు పార్టీవారి యెడల తమ వైఖరిని మార్చుకొన్నారని ప్రజలు తలంచిరి. కాని నైజాముగారి నిర్బంధవిధానము మార్పు చెందలేదు. ఎందువల్లననగా, విడిచిపెట్టబడినవారి శిక్షలు పూర్తిగా రద్దుచేయబడలేదు. వారువిడిచిపెట్టబడినప్పటికిని వారికి విధింపబడిన జరిమానాలనువసూలుచేయుటకుపూనుకొన్నారు. వాసుదేవరావు కుల్కర్ణీగారికి 1 సంll కఠిన శిక్ష విధింపబడెను. రూ 100 జరిమానా కూడా విధింపబడెను. జరిమానా చెల్లింపనిచో 6 నెలల శిక్ష అనుభవింపవలెననిరి. ఆయన ఇప్పుడు విడుదల చేయబడెను. కాని ఆయన జరిమానా చెల్లింపవలెనని భూతిపేట పోలీసువారు కోరుచున్నారు. ఆయన జరిమానా చెల్లింపజాలనందున ఆయన యింటిలోని అద్దం, బైసికిలు వగైరా జప్తుచేసిరి.

శ్రీరాములు అను మరొక స్టేటుకాంగ్రెసు సేవకుడు జైలునుండి విడుదల చేయబడెను. అతనికి అదివరకు రూ 50/- జరిమానా విధింపబడెను. ఆముత్తరును చెల్లింపవలెననిరి. అతడు చాలా బీదవాడనుటచేత జరిమానా చెల్లింపజాలకపోయెను. బీగంబజారు పోలీసువారు అతనిని ఒత్తిడి చేయుచున్నారు. వాయిదాలక్రమంగా జరిమాన చెల్లింపవలెనని చున్నారు.

నాందేడు జిల్లా నుండియు మెదక్ జిల్లానుండియు కూడ యిటువంటి వార్తలే వచ్చుచున్నవి. విడుదలయిన కాంగ్రెసు ఖైదీలను సర్వంధించి జరిమానాలను వసూలు చేయుచున్నారు.

ఈనిలగా జెయిలునుండి విడుదలచేసి జరిమానాలను వసూలుచేయుటకు కారణమేమని విచారింపగా, జెయిళ్లలో సత్యాగ్రహఖైదీల కందరకును ఉండుటకు స్థలము లేదనియు అందువల్ల విడిచిపెట్టబడుచున్నారనియు తెలియుచున్నది. కుల్బర్గా జెయిలులో చోటులేక డేరాలువేసి ఖైదీలను డేరాలలో ఉంచుచున్నారని తెలిసినది. ఆర్యసమాజమువారి సత్యాగ్రహులు తంగోపతంగులుగా వచ్చుటవలన జెయిళ్ళు నిండుచున్నవి. జనీతాలో ప్రకటింపబడిన ప్రకటనప్రకారముగా బొంబాయిలో ప్రచురింపబడు ఫ్రీప్రెస్ జర్నలు మున్నగు పత్రికలు నైజాంరాష్ట్రమునకు రాకూడదని నిషేధింపబడినట్లుగా తెలియుచున్నది.

కడప జిల్లాలో ఒక క్రొత్త తాలూకా

కామలాపురం తాలూకాను మరల ఏర్పాటు చేయుట

(స్వకీయవిలేఖరి)

కడప, ఏప్రిలు 17:—

కడపజిల్లాలో ఇదివఱకు ఒక ప్రత్యేక తాలూకాగా నుండిన కామలాపురం తాలూకాను మరల ఒక ప్రత్యేక తాలూకాగా ఏర్పాటుచేసి దానిని ఒక డిప్యూటీ తహశీల్‌దారుగారి చార్జిలో జూలయి 1 వ తేదీ యుంచవలెనని ప్రభుత్వమువారినుండి ఉత్తరువు వచ్చినది.

పరిపాలనా వ్యయమును తగ్గించవలెనని 1932 లో ప్రభుత్వమువారు కామలాపురము తాలూకాను రద్దుపరచి, 9 సర్కారు, గ్రామములను, ఇనాంగ్రామమును ప్రొద్దుటూరు తాలూకాకు చేర్చి మిగతా 48 సర్కారు గ్రామములను 10 ఇనాంగ్రామములను కడపతాలూకాకు చేర్చిరి.

1937 సంవత్సరములో రెవిన్యూ బోర్డువారు కామలాపురం తాలూకాను మరల పూర్వపు స్థితికి తేవలయుననియు, ఒక సబ్ రిజిస్ట్రారును కూడా యుంచవలెననియు అందువల్ల పరిపాలనా సౌకర్యములు బాగుగ నుండుననియు ప్రభుత్వమువారికి సిఫార్సుచేసిరి.

వారి సిఫార్సు ననుసరించి ప్రభుత్వమువారు ఇప్పుడు పైఉత్తరువును గావించిరి.

విద్యావారము

విజయనగరంలోజరుగుట

(స్వకీయవిలేఖరి)

విజయనగరం, ఏప్రిలు 17:—

విజయనగరం ఉపాధ్యాయసంఘం యాజమాన్యమున విద్యావారం 10, 11 తేదీలలో జరిగెను. విజయనగరం జిల్లా మునసబు శ్రీ వి. ఎస్. రామనాథరావుగారు విద్యా విషయక వస్తు ప్రదర్శనము తెరచిరి.

శ్రీ చెరుకూరి వెంకటజోగారావుగారు "విద్యావిధానము—నవీనత్వము" గూర్చియు డెప్యూటీ సూపర్వైజరు శ్రీ కొనవంటి వీరభద్రస్వామిగారు విద్యానిమయక ప్రదర్శనములు గూర్చియు, ఉపన్యసించిరి. అనంతరము శ్రీ డాll యం. వి. కృష్ణారావు బి. ఏ. యం. బి. బి. యస్ గారు "ఉన్నతవిద్య-ఆంధ్రోద్యమము" గూర్చి ఉపన్యసించుచు, తమిళ, కన్నడ, ఉర్దూ, తెలుగు సోదరులతో వైరము పూనుటకాదనియు, ఆంధ్రసాధ్యతను, భాష, ఆంధ్రవ్యక్తిత్వము ప్రత్యేకముగ నిరూపించుటకనియు సత్వరముగ ఆంధ్రరాష్ట్ర సిద్ధికి శక్తికలంచన లేక కృషి చేయవలెనను చెప్పిరి. పిమ్మట శ్రీ మల్లెమడుగుల జగన్నాథరావు బి. యస్. సి. యల్. యల్. బి గారు వార్తా విద్యావిధానము అవలంబనము గూర్చి ఉపన్యసించిరి. విద్యార్థులకు బహుమతులు పంచబడెను.

ఏలూరులో బండ్లవాండ్ల సమ్మె

పోలీసునిబంధనల కనమ్మతి

(స్వకీయవిలేఖరి)

ఏలూరు, ఏప్రిలు 17:—

పోలీసువారి సంవత్సరము క్రొత్తగా జట్కా సుల్కములన్నియూ, అవి ఆరోగ్యంగా ఉన్నట్లు వెటర్నరీ డాక్టరుగారిచే సర్టిఫైడు చేయబడినగాని లైసెన్సు యివ్వబడదను నిబంధన అమలులో పెట్టినందున, బీదలగు తామట్లు సర్టిఫైడు చేయలేమని, ఈపట్టణమందలి జట్కాబండ్లవాండ్రందరూ 4 రోజులనుండి సమ్మెచేసియున్నారు. వారియందు సానుభూతితో, నిన్నటినుండి ఒంటెద్దుబండ్ల వారుకూడ సమ్మెచేయుటచే, ఊరిలోని ప్రజలందరూ ఒకచోటినుండి మరొకచోటికిపోవుట కతికష్ట మనుభవింపవలసి వచ్చుచున్నది. ముఖ్యంగా తీవ్రమగు యెండలు చేయుచున్న యీరోజులలో రైళ్లలోనూ బస్సులలోనూ, దినప్రయాణీకులు, అందు ముఖ్యంగా స్త్రీలు, పనివాండ్రు పడుకష్టము, విపరీతముగా నున్నది.

సమ్మెకట్టిన బండ్లవాండ్రందరూ కలసి నిన్న నాయంకాలము, మీర్జాపురం బంగళాయందు సభచేసి, వారితరపున వారి కష్టనిష్ఠురములు పై అధికారులకు విన్నవించుకొనుటకు శ్రీ వడ్లపట్ల సంగరాజు, యం. యల్. సి. గారిని ఎన్నుకొనియుండిరి.

వ్యాసకారులకు విజ్ఞప్తి

శ్రీll శ్రీ దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి జ్ఞాపకార్థమయి నెలకొల్పబడిన శ్రీ దేశోద్ధారకాంధ్ర కవీశ్వర నిలయము వారి తరపున నేను ఒక త్రయిమాసిక పత్రికను వెలువరింతును. కాన సుప్రసిద్ధవ్యాసకారులందరు తమవ్యాసములను ఏప్రియల్ 30 వ తేదీలోపల నీక్రింది కార్యస్థానమున కంపవలెను. ఆపయిని వచ్చిన వ్యాసము లంగీకరింప బడవు. కేవలము హాస్యగద్య పద్యములంగీకరింప బడును. వ్యక్తిదూషణలు, రాజకీయవిమర్శ లంగీకరింప బడవు.

మన్నవ వెంకట రాధాకృష్ణమూర్తిశర్మ
చేబ్రోలు, తెనాలి తాలూకా.

సంగీత శాస్త్రోత్పత్తి

గద్వాలలో ఉపన్యాసము

గద్వాల, ఏప్రిలు 17:—

పండిత నుండేరావు జిల్లాజడ్జిగారి అధ్యక్షతను గద్వాల స్టేటుహైస్కూలులో పుచ్చా వెంకటసుబ్రహ్మణ్య శాస్త్రులుగారు సంగీత శాస్త్రోత్పత్తి దానిలాభముల గురించి, తేలికయైన తెలుగుభాషలో చక్కగ ఉపన్యసించి రెండుతరంగములుబాడి సభ ముగించిరి. అధ్యక్షులవారు సంగీతకళ పవిత్రమైన దని పల్కిరి. (జ. వి.)

అనకాపల్లి తాలూకా కాంగ్రెసు సంఘము

అనకాపల్లి, ఏప్రిలు 18:—

పైసంఘ కార్యనిర్వాహకవర్గముచారి అవసర సమావేశము ఏప్రిలు 25 వ తేదిన మధ్యాహ్నం 3 ఘంటలకు కరింకోట పెద్దబజారులోనున్న తాలూకా కాంగ్రెసుఆఫీసులో జరుగునని అధ్యక్షులు ప్రకటించుచున్నారు.

గుడివాడతాలూకా రైతుసంఘము

గుడివాడ, ఏప్రిలు 18:—

పైసంఘ అధ్యక్షు, కార్యనిర్వాహకుల ఎన్నికలు ఏప్రిలు 20 వ తేది పగలు 3 ఘంటలకు గుడివాడలో జరుగును. పాతకార్యనిర్వాహకవర్గ సమావేశము ఆనాడే 1 ఘంటకు జరుగును. (జ. వి.)

దీన్ని నోసంగిన యెల్లప్పుడు ఆనందంగాను ఉత్సాహముగానుండును.

మీరు కట్టించుకొనిన పండ్లు

యెంత శుభ్రముగ నున్నవి?



ఈ పరీక్షవలన తేలుచున్నది

1. మీరు కట్టించుకొనిన పండ్లను మామూలుప్రకారం శుభ్రపరచి పరిశీలింపుడు.

2. అప్పుడు కెమిస్టువద్ద "స్టెరడెంటును" తెప్పించుకొనుడు. దానిని కొంచెము గ్లాసెడు వెచ్చని నీటిలో వేసి కలియబెట్టుము. కట్టించుకొనిన పండ్లను రాత్రి దానిలో నుంచుము.

3. వాటిని బైటికి తీసి పరీక్షింపగా యెంత వ్యత్యాసముకన్పించునో గుర్తించుము. కట్టించుకొనిన పండ్లవరుస ప్లేట్లు పరిశుభ్రముగా నుండును.

ఈ స్వల్పపరీక్ష వేలకొలది ప్రజలను తృప్తిపరచెను. అది అట్లు చేయుననియే పూచీ యివ్వబడినది. లేనిచో "స్టెరడెంటు" ఖరీదు వెంటనే వాపసు చేయబడును. కట్టించుకొనినపండ్లను శుభ్రపరచు వస్తువులలో కెల్ల స్టెరడెంటు శ్రేష్ఠమయినదని దంతవైద్యులు అంగీకరించియున్నారు.

కట్టించుకొనిన పండ్లకు రంగుపోయినను, ప్లేట్లు పాతపడినను, మరకలు పడినను "స్టెరడెంటు" వాటిని శుభ్రపరచి క్రొత్తపండ్లవరుసవలె చేయును. మరలకలన్నియు మాయమగును. ఏండ్లతరబడి ఉన్న పొగాకు మరకలుకూడ పోవును. మరియు పండ్లసందులలోచేరిన నలకలుకూడ పోవును. క్రొత్త ప్లేట్లువలె నుండును. బ్రష్ అవసరములేదు. ఆసిడ్లు అవసరము లేదు. కట్టించుకొనిన పండ్లకు యెట్టి చెరుపుకలుగదు.

యే జెంట్లు:

అట్లాంటిస్ (ఈస్ట్) లిమిటెడ్.
20/1 చెట్లారోడ్, కలకత్తా.

Sterradent

No. 100

జీవిత భీమా

మంచిరక్షణ సదుపాయము

జీవిత కష్టసుఖములందు
స్త్రీ, పురుషులెల్లరు తగిన
రక్షణ కోరుచున్నారు. భీమా
అనునది జీవితములో "అయితే"
అను మాటను నిరర్థకముగా చేసి
కోరిక సఫలమగుటకు అవకాశము కల్పించును.

ఇదివరలో అనేకసార్లు
నేషనల్ వడిదుడుకులకు
ఆగెను. పాలిసీ హోల్డర్లకు,
ఏజెంట్లకు అది అనుకూలముగా
నుండి వారి పలుకుబడిని సంపా
దించియున్నది. రు 3,40,00,000 లు
ఆస్తులు కలిగిన ఈ సంస్థ నూటికి నూరు
పాళ్లు రక్షణ నొసగుచున్నది.

నేషనల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.
హెడ్ ఆఫీసు:
కలకత్తా.
నేషనల్ ఇన్సూరెన్సు బిల్డింగ్సు
యెస్ప్లనేడ్, మద్రాసు.

స్టేటుకౌన్సిలు :

వర్తకపు టొడంబడిక బిల్లు నెగ్గుట

ప్రజాప్రతినిధుల తీవ్రప్రాతికూల్యం

"వాగ్దానాలను నీటకలిపారు"

బట్టల దిగుమతులను పూర్తిగా నిషేధించాలని రామదాసుగారు

క్రొత్తఢిల్లీ, యేప్రేలు 18:—

ఇంగ్లండుతో ఇండియా ప్రభుత్వంవారుచేసుకున్న వర్తకపు టొడంబడికను అమలుపరిచేబిల్లు భారతశాసనసభలో ఓడింది, వైస్రాయి చేత పునరుద్ధరింపబడి స్టేటు కౌన్సిలులో ఇవ్వాళ చర్చకు వచ్చింది. స్టేటు కవున్సిలులో ప్రభుత్వంవారికి అధికసంఖ్య ఉండటంవల్ల బిల్లు నెగ్గటమైతే నెగ్గిందిగాని ప్రజాప్రతినిధులైన సభ్యులందరూ బిల్లుకు గట్టి ప్రాతికూల్యం కనబరిచారు. ముస్లిలీగు పార్టీవారు వోటింగు సమయాన తటస్థంగా ఉండిపోయినారు.

బిల్లును చర్చకు పెడుతూ వర్తక కార్యదర్శి డాగారు వర్తకపు టొడంబడికను ఈ సభవారామోదించారు గనుక, దానిని అనులుపరిచే ఈ బిల్లునుగూడా ఆమోదించాలన్నారు.

వాగ్దానాలను నీట కలిపారు

ఇంగ్లండుతో చేసుకునే వర్తకపుటొడంబడికల విషయంలో భారత శాసనసభయొక్క నిర్ణయానికి బద్ధులయ్యేటట్లు ఇండియాప్రభుత్వంవారు చేసిన వాగ్దానాలను పండిత హృదయనాథ కుంజ్రూ ప్రభుత్వ సభ్యులైన రెయినీ జస్టిస్ గార్ల ఉపన్యాసాలలోనుండి చదివి వినిపించి భారతశాసనసభ ఈ ఒడంబడికనూ ఈబిల్లునూ నిరాకరించియుండగా ఈ బిల్లును వైస్రాయిగారు పునరుద్ధరించటం ఆవాగ్దానాలకు ప్రత్యక్ష విరుద్ధం అని నిరసించారు. ప్రజాశాంతికి ఈ బిల్లు ఎట్లా అవసరమో నాకేమీ బోధపడటంలేదు. ఈ బిల్లును పునరుద్ధరించినది ఇండియా ప్రభుత్వంవారి స్వయం నిర్ణయమైనదనా, లేక ఇంగ్లండు ప్రభుత్వంవారు తాఖీదు పంపటం వల్లనా.

బిల్లు పునరుద్ధరణం సక్రమంకాదు

భారతశాసనసభ నిరాకరించిన బిల్లు వైస్రాయిగారు ఎట్టి సందర్భాలలో పునరుద్ధరించటానికి వీలున్నది? ఇంగ్లండు ఈదేశంలో చేస్తున్న వర్తకానికి ఆటంకం కల్పించేటట్లయితేగాని ఆవర్తకం పట్ల విచక్షణ చూపితేగాని ఆబిల్లును వైస్రాయిగారు పునరుద్ధరించవచ్చునని క్రొత్త రాజ్యాంగ చట్టాన్నిపట్టి వైస్రాయిగారికి జారీచేసినసలహాపత్రంలో (ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్సులో) ఉన్నది. ఈ బిల్లుకు అటువంటి ఉద్దేశ్యంలేదు గనుక దీనిని పునరుద్ధరించటం సక్రమంకాదు.

తాముచేసిన వాగ్దానాలను పాటించటం ఇండియా ప్రభుత్వంవారికి ఇష్టంలేకపోతే ఒక పనిచేస్తే బాగుంటుంది, మేముభుజబలంవల్లనే రాజ్యంచేస్తాం. మేము ఎట్లాచేసినా ఎదురాడరాదు అని స్పష్టంగా చెసితే.

బిల్లుమూలంగా ఇంగ్లండు వస్తువులను ఇండియాచేత కొనిపించటం, దిగుమతి సుంకం ఎంత తగ్గి, ఎంత చౌకగా ఇండియాలో ఇంగ్లాండు బట్టలమ్మినా, భారతీయులు సద్భావంలేకపోతే వాటిని కొనకేకొనరు. దిగుమతి సుంకం తగ్గించే ఈబిల్లు నిష్ప్రయోజనమే అవుతుంది. అని కుంజ్రూగారు దీర్ఘంగా వాదించారు.

అంతర్జాతీయ పరిస్థితులు విషమంగా ఉన్నప్పుడు భారతీయుల సద్భావం సంపాదించటం పోయి, సద్భావాన్ని చెడగొట్టే ఇటువంటి పనులు ప్రభుత్వంవారు చెయ్యటం గొప్పఅవివేకమనీ, ఈ బిల్లు పునరుద్ధరణ చర్య ఇండియాకు ఆర్థిక స్వాతంత్ర్యం ఇస్తూచేసిన ఫిస్కలు కన్వెన్షను ప్రకటనకూ భారతశాసనసభలో చేసిన వాగ్దానాలకూ విరుద్ధమని లాలా రామశరణదాసుగారు విమర్శ. భారతశాసనసభలోనూ స్టేటు కౌన్సిలులోనూగూడ ప్రజాప్రతినిధు లీబిల్లు పునరుద్ధరణం వారికోరికకు విరుద్ధం అన్నారు వర్తకపు టొడంబడిక మూలంగా ఇండియా పొందే లాభం కన్న చెయ్యవలసినత్యాగం చాలాఎక్కువగా ఉన్నదని వీరినిర్ధారణ.

బట్టల దిగుమతులేకూడదు

కాంగ్రెసు పార్టీనాయకులైన రామదాసు పంతులుగారిట్లా చెప్పారు:—"ఎల్లప్పుడూ అల్పసంఖ్యగా ఉంటున్న, ఇండియా ప్రభుత్వంవారు పరిపాలన చెయ్యటం చాలా చిత్రంగా ఉన్నది. ఏదేశంలో చూసినా అధిక సంఖ్యాకరాజ్యం కనబడుతుంటే, ఇండియాలో అల్పసంఖ్యాక రాజ్యంను ప్రతిష్ఠితంగా ఉన్నది. భారత శాసనసభ అల్పాధిక సంఖ్యతో నిరాకరించనబిల్లును పునరుద్ధరించాలంటే ఇంతకన్న అర్థం ఏమున్నది.? సుంకముల బిల్లును పునరుద్ధరించటానికి ఇదేప్రథమం. భారతీయ అనధికార సలహాదారుల సలహాలకు విరుద్ధమైన ఈవర్తకపు టొడంబడికను ఇండియా ప్రభుత్వంవారింగ్లండుతో చేసుకున్నారు. మార్చి 20 వ తేది భారతీయ ప్రజలకు తెలియకుండా సంతకం పెట్టారు. సరే ఇప్పుడు బిల్లునుపునరుద్ధరించారు.

ఇంగ్లండు మనప్రత్తినికొని తనబట్టలనుదిగుమతి చెయ్యటానికి సంబంధించినక్లాజు కేవలం అనవసరం. విదేశాల నుండి బట్టల దిగుమతులను దిగుమతిసుంకం మరీ ఎక్కువ. చెయ్యటం మూలంగా, పూర్తిగా నిషేధించాలి. దేశీయ మిల్లులలో తయారైన బట్టలకూ దేశంలో చేతిమగ్గాల మీద తయారైన బట్టలకూ, ఆప్పుడు గాని తగినంత ప్రోత్సాహంకలుగదు. దేశీయమిల్లు బట్టలు అతిచౌకగా అమ్మచేతిసేత బట్టల అమ్మకాన్ని చెడగొట్టకుండా దేశీయ మిల్లుబట్టలపైన ఎక్సైజు సుంకం హెచ్చించాలి. బట్టల దిగుమతులను నిషేధించటంవల్ల దేశంలో పండిన ప్రత్తి అమ్మకంకాదేమో అని భయపడవలసిన అవసరంలేదు. దేశంలోనే బట్టల తయారు ఎక్కువై పండిన ప్రత్తిఅంతా దేశంలోనే వినియోగం అవుతుంది. ప్రత్తి ఎగుమతుల కవనాశం కల్పించటంవల్ల ఈవర్తకపుటొడంబడిక పంటదారులకు మేలుచేస్తున్నదని కొందరివాదం. ఇదే నిజమైనట్లయితే పంటదారులకు లాభకరమైనట్లయితే, దేశీయ మిల్లులకు కొంతనష్టం కలిగినా గూడా ఒడంబడిక ఆమోదార్హమని నేను వాదించి ఉండేవాణ్ణి."

దేశీయ బట్టల పరిశ్రమకు రక్షణ తొలగిస్తున్నది

పి. ఎన్. సప్రూగారి క్రిందివిధంగా వాదించారు:—

"తమ పక్షాన తగినవాదాలు లేక పోవటంవల్ల ప్రభుత్వ కార్యదర్శి డాగారు బిల్లును సమర్థిస్తూ చేసిన ఉపన్యాసం చాలా క్లుప్తంగా ఉన్నది. భారత శాసనసభ ఆమోదించినా ఆమోదించక పోయినా ఒడంబడికను అమలు జరపటానికి ప్రభుత్వంవారు ముందే నిశ్చయించుకున్నారు. భారత శాసనసభలో చర్చకు పెట్టటం కేవలం ప్రహసనం. కొన్నివిధాల ఈ వర్తకపు టొడంబడిక, ఒటావా ఒడంబడిక కంటె మేలే. ఇంగ్లండుకు మనం ప్రత్యేకంగా సుంకం తగ్గించి, మాపవలసిన వాణిజ్యాభిమానం ఈ ఒడంబడిక తగ్గిస్తున్నది. తన్మూలంగా ఇతర దేశాలతో వర్తకపు టొడంబడికలు చేసుకోటానికి ఎక్కువ అవకాశం కలుగుచున్నది. కొన్ని విధాల చూస్తే ఈ ఒడంబడిక అధ్వాన్నంగా ఉన్నది. ప్రత్తి-ప్రత్తిబట్టల వర్తకానికి సంబంధించిన అంశం ఇందుకు ఉదాహరణం. ఈ అంశానికి సంబంధించిన క్లాజు పంటదారులకు నికరమైన లాభం కలిగించటంలేదు. ఈబిల్లు మనకు వద్దన్నా మన నెత్తికి రుద్దటం చూస్తే మనకు ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చినట్లు చెనుక చేసిన ప్రకటన నిజంగా అమలు జరుగటంలేదనీ, మన ఆర్థిక వ్యవహారాలను ఇంగ్లాండు ప్రభుత్వమే నిర్ణయిస్తున్నదనీ స్పష్టపడుతుంది. ఈ ఒడంబడిక ఇంగ్లండు ప్రభుత్వము ఇండియా ప్రభుత్వము చేసుకున్న ఒడంబడికగాని భారతీయప్రజలు చేసుకున్నదికాదు. కాబట్టి ఇది నిజమైన ఒడంబడిక కాదు. ఇండియాప్రభుత్వం భారతీయప్రజల అభీష్టాన్ని బట్టి ఈ ఒడంబడిక చేసుకుంటే, ఏమానసవచ్చు. కాని ప్రజాభీష్టవిరుద్ధంగా ఇండియా ప్రభుత్వం దీనిని అమలుపరచటానికి సిద్ధమయినది. ఇట్టి ఒడంబడికమూలంగా ఇంగ్లండుకు ఇండియాకు మధ్య వర్తకం అభివృద్ధి అవుతుందనుకోటం భ్రమ. వర్తకాభివృద్ధికి ప్రజల సద్భావం అత్యావశ్యకం. ప్రత్తి బట్టల దిగుమతులమీద సుంకం ఈ ఒడంబడికలో తెలిపినరీతిగా తగ్గిస్తే, దేశీయబట్టలపరిశ్రమకు రక్షణ చేకూరదు. ఇదే చాలా ముఖ్యమైన అభ్యంతరం. హిందువులు ముస్లిములు విభేదాలుమాని ఏకమై స్వరాజ్యం సంపాదిస్తేగాని నిజమైన ఆర్థికస్వాతంత్ర్యం చేకూరదు. మన ఆర్థికవ్యవహారాలను మన ఇష్టంవచ్చినరీతిగా పరిష్కరించటానికి వీలు కలుగదు."

ఇమాంగారి ప్రశ్న

ఈ ఒడంబడికను అమలుపరచటానికి బదులు, ఇన్నాళ్లు ఆమిలులో ఉన్న ఒటావా ఒడంబడికను మరికొన్నాళ్లు అమలులో ఉండనిచ్చి ఆలోగా ఈ ఒడంబడికపట్ల భారతశాసనసభకు సదభిప్రాయం కలిగే ప్రయత్నాలు చేసి ఉంటే చాలా బాగుండేది.అట్లా ఎందుకు చెయ్యలేదు? అని ముస్లిం లీగుపార్టీ నాయకులైన ఇమాంగారి ప్రశ్న "ఈ పనిచేసిఉంటే ఒడంబడికను భారత శాసనసభ ఆమోదించి ఉండేదే. ఒడంబడికను పరిశీలించటానికి కమిటీని నియమించాలనే ప్రతిపాదనను భారత శాసనసభ త్రోసివెయ్యటం బాగుండలేదు." అని తమ అభిప్రాయం వెల్లడిస్తూ ముస్లిం లీగువారు వోటింగుసమయాన తటస్థులుగా ఉంటారని ప్రకటించారు.

ఒడంబడిక పంటదారులకు లాభకరమని సానకొచంద్ గారి వాదం.

ప్రభుత్వ సమాధానం

డాగారు ప్రభుత్వం తరపున చర్చకు చెప్పిన ప్రత్యుత్తరం ఈ క్రిందివిధంగా ఉన్నది:—

"జపానుతోటి వర్తకపుటొడంబడికకూ ఈ వర్తకపుటొడంబడికకూ మధ్యఉన్న భేదాలను ఈ బిల్లు కనుకూలమైన వాదాలుగా ప్రభుత్వంవారుపయోగించలేదు. ఇంగ్లండు బట్టలదిగుమతులు ఈఒడంబడికమూలంగా విపరీతంగా హెచ్చుటానికి కవకాశంలేదు. 50 కోట్ల గజాలకన్న ఇంగ్లండు ఎక్కువ గుడ్డను దిగుమతిచేస్తే దిగుమతిసుంకం బాగా హెచ్చించటానికి ఒడంబడిక అవకాశమిస్తున్నది. కుంజ్రూగారు బిల్లు పునరుద్ధరణ సక్రమంకాదని చేసినవాదం నిలువదు. క్రొత్త రాజ్యాంగ చట్టప్రకారం వైస్రాయిగారి కాలాధికారమున్నది. భారతశాసనసభలో చేసిన వాగ్దానాలకు ఈ బిల్లు పునరుద్ధరణం విరుద్ధమని కొందరు వాదించారు. వీ రావాగ్దానాలయొక్క అర్థాన్నీ పరిమితినీ గ్రహించలేదు.

రామదాసుపంతులుగారు విదేశపుగుడ్డ ఇండియాకు రాకేకూడదంటున్నారు. వర్తకపు టొడంబడికకోసం సంప్రతింపులు జరిగిన సమయాన సలహాఇచ్చిన భారతీయ అనధికారసలహాదారు లీవిధమైన సలహా ఇయ్యలేదు. ఇంగ్లండుబట్టలను ఇండియాకురానిచ్చి, ఇండియా అందుకుతగిన ప్రతిఫలం పొందాలనిమాత్రమే వారు కోరికలెలిపారు. ఇంగ్లండుబట్టలను ఇండియాకొన్నా, కొనకపోయినాగూడా ఇండియాప్రత్తిని కొనకుండా ఇంగ్లండుకు గడవదని రామదాసుపంతులుగారి మరొకవాదం. ఈ వాదంతో భారతీయ ప్రత్తిపంటదారులను రామదాసుగారు తృప్తిపరిస్తే ఘనులే.

ఒటావా ఒడంబడికను మరికొన్నాళ్లు అమలుపరిచి ఈ ఒడంబడికపట్ల ఆమోదం సంపాదించడానికి ప్రయత్నిస్తే ఎంత బాగుండేది అని అంటున్నారు ఇమాంగారు. ఒటావా ఒడంబడికను 1939 మార్చి 31 వ తేదీకి అంతంచేస్తాం అని భారతశాసనసభలో వాగ్దానంచేసి, ఒటావా ఒడంబడికకాలం పొడిగిస్తే వాగ్దానాన్ని మీరినడివారని సభ్యులు చెప్పేవారా కారా?

ఒడంబడికవల్ల అద్భుతమైన లాభం

1939 మార్చి 31 తేదీతో దేశీయ బట్టలపరిశ్రమకు యిస్తున్న రక్షణ అంతమైనది. ఇంగ్లండు బట్టలమీద ఎంతదిగుమతి సుంకం విధించి దేశీయబట్టల పరిశ్రమకు రక్షణ ఇయ్యాలనే సంగతిని నిర్ణయించడానికి సుంకపుబోర్డును నియమించియుంటే ఆ అంశాన్ని నిర్ణయించి ఉండేది. కాని రక్షణ తప్పితే ఇతర ప్రయోజనం ఏదీ చేకూరేదికాదు. ఇప్పుడు దిగుమతిసుంకం ఎంత ఉండాలో వర్తకపు టొడంబడిక నిర్ణయిస్తున్నందువల్ల రక్షణమాత్రమే గాక ప్రత్తికొనగోలు అనే ప్రతిఫలంకూడా ఇండియాకు లభిస్తున్నది. సుంకపుబోర్డు విచారణచేసియున్నా, దిగుమతిసుంకం, ఒడంబడిక తగ్గిస్తున్నంతమేరకు తగ్గించి ఉండేదే. ఆసుంకపు తగ్గింపు ఈ ఒడంబడిక నిర్ణయించటంమూలంగా సుంకపు తగ్గింపుకు లెగిన ప్రతిఫలం చూపించవలసివచ్చింది. ఇది ఇండియాకు లాభకరంకాదా? బిల్లుమీద చర్చ త్వరత్వరగా ముగిసింది.

కాంగ్రెసు ఘనుకుంటే ఇంగ్లండు బట్టలగతి ఏమవుతుంది?

"భారతశాసనసభ కిష్టంలేకుండా ఈ ఒడంబడికను అమలుపెడుతున్నారే. కాంగ్రెసు ప్రభుత్వాలు బహిష్కరణోద్యమం మొదలుపెడితే ఈఒడంబడిక ఇంగ్లండుబట్టలఅమ్మకాన్ని రక్షించగలదా? అని రామశరణదాసుగారు ప్రశ్నిస్తూ అప్పుడు లొంగేదానికన్న ఇండియాప్రభుత్వంవారు ఇప్పుడేలొంగితే పరువుగాఉంటుందని బిల్లుమీదమాడవసూరు చర్చజరిగేటప్పుడు సలహా ఇచ్చారు.

బిల్లు చివ్వరిమారు 24-11 వోట్లతో నెగ్గింది.

సమావేశసమాప్తి

స్టేటుకౌన్సిలు ప్రస్తుతసమావేశం అంకటితో ముగిసింది. (అ. ప్రె.)

బెంగాలీ ఎసెంబ్లీ

ప్రధానమంత్రి ప్రలాపములకు అసమ్మతి

అడ్జోర్న్‌మెంటు ప్రతిపాదనకు నోటీసు

కలకత్తా మునిసిపాలిటీ సవరణబిల్లు విచారణ

కలకత్తా, ఏప్రేల్ 18:—

కలకత్తాలో జరిగిన బెంగాల్ రాష్ట్రీయ ముస్లిమ్‌లీగుసభలో ప్రధానమంత్రి హక్కుగారు గావించిన అధ్యక్షోపన్యాసమునకు అసమ్మతి తెలుపుచు నేడు కాంగ్రెస్ పార్టీ సభ్యుడగు డా॥ శశాంకశేఖర సన్యాల్‌గారు అడ్జోర్న్‌మెంటు ప్రతిపాదనమునకు నోటీసిచ్చిరి. దానిలో ప్రధానమంత్రి కాంగ్రెస్ ప్రభుత్వములను, హిందూ ప్రభుత్వములను మహమ్మదీయులను కష్టపెట్టెననియు, హిందూపత్రికా సంపాదకులు మహమ్మదీయుల క్షేమమునకు వ్యతిరేకముగా వ్రాయుచుండిరనియు, మహమ్మదీయులు నిరాశాపూరితులైయున్నారనియు మున్నగు ఆరోపణలు గావింపబడియుండెను. మంత్రి ప్రకటనవలన బెంగాలునందలి కాంగ్రెసువారులకును, హిందువులకును భయము కలిగెననియు, మహమ్మదీయులకు హిందువులయెడల విద్వేషభావము హెచ్చుటకవి తోడ్పడెననియు తీర్మానములో కలదు.

ఇదేదివిషయమై కాంగ్రెసు సభ్యుడగు కిరణశంకరరాయ్‌గారు స్వల్పవాయిదా ప్రశ్ననొకదానిని పంపియుండిరనియు, దానికి ప్రభుత్వమువారిచ్చు ప్రత్యుత్తరము సంతృప్తికరముగ లేనిచో శశాంకశేఖరుగారు అడ్జోర్న్‌మెంటు ప్రతిపాదనమును ప్రాతిపాదింపవచ్చునియు అధ్యక్షుడు చెప్పెను. స్వల్పవాయిదా ప్రశ్నకు ప్రత్యుత్తరము రేపు యివ్వబడును.

కలకత్తా మునిసిపలు సవరణ బిల్లు

సెలెక్టు కమిటీవారు విచారించి నివేదిక నంపియుండిన కలకత్తా మునిసిపల్ సవరణ బిల్లును సభవారు విచారింపవలెనని ఉడ్‌క్రాన్‌వాటుగారు ప్రతిపాదించిరి. బిల్లును సెలెక్టు కమిటీకి పంపవలెనని ప్రతిపక్షవర్గమువారి తరపున 6, 7 సవరణలు ప్రతిపాదింపబడెను.

సవరణలు వీగిపోయెను. బిల్లును విచారింపవలెనని మంత్రిగావించిన ప్రతిపాదనము సభవారిచే నామోదింపబడెను.

మరణావస్థ యందున్న శాసనసభ్యుడు మనోరంజనబెనర్జీ గారిని చూచుటకు సభ్యుల కవకాశమొసంగుటకుగాను సభ అరగంటముందుగా సమాప్తమయ్యెను. ఇటీవల జరిగిన రైలుప్రమాదములో ఈయనగారుపడెనని పాఠకులకు జ్ఞాపకముండును.

(అ. ప్రె.)

పంజాబు ఎసెంబ్లీ:

ఉపాధ్యక్షునిపై విశ్వాసరాహిత్య తీర్మానం

నేడు ప్రతిపాదింప వీలుకాలేదు

సభ యెదుట రయితుల ప్రదర్శనము

లాహోరు, ఏప్రేల్ 18:—

డెప్యుటీ స్పీకరను సర్దార్ దేశోంధసింగుపై విశ్వాసము లేదను ప్రతిపాదనమునకు ప్రతిపక్షవర్గమువారు నోటీసిచ్చిరి. దీనికి 51 మంది ఆమోదించును సంతకములు చేసిరి. డిప్యుటీ స్పీకరు ఉద్యోగమునకు తగదని ప్రతిపాదనము తెలుపుచున్నది.

నేడు తీర్మానముపై చర్చ జరుగునట్లు చేయుటకు ప్రతిపక్షవర్గమువారు ప్రయత్నములు గావించిరి. కాని ప్రధాని ప్రతిఘటించెను. నేడు అధికార కార్యక్రమమునకు ప్రత్యేకింపబడిన రోజని ఆయన చెప్పెను. అదిగాక తన్నుదాను సమర్థించుకొనుటకు డిప్యుటీ స్పీకరు సభలో లేడని ఆయన చెప్పెను.

దీనితో అధ్యక్షుడేకీభవించి ప్రతిపాదనపై రేపు ప్రశ్నోత్తరములయిన తరువాత చర్చజరుగునని చెప్పెను.

ప్రతిపక్షమువారు ప్రతిపాదించిన రెండు అడ్జోర్న్‌మెంటు తీర్మానములు అధ్యక్షుని చే నిరాకరింపబడెను. ఇందులో మొదటిది గుర్జాన్ జిల్లాయందు మిడిల్‌స్కూళ్లలో హిందీ, గురుముఖీభాషలద్వారా విద్యనేర్పుట ఆపివిషయమునకు సంబంధించియున్నది. ఇట్లు ఆపుటకు తాము ఉత్తరువుచేయలేదని విద్యామంత్రి చెప్పగా ప్రతిపాదనమును అధ్యక్షుడు నిరాకరించెను.

మరియొకటి ఫిర్ చోతురామ్‌గారు ఉపన్యసించి సభలో కాంగ్రెస్‌వాదులపై జరిగిన లాఠీచార్జికి సంబంధించియున్నది. ఇందువిషయమై ప్రభుత్వమువారికి సంగతు లింకను తెలియరాలేదను కారణముపై అధ్యక్షుడు దీనిని నిరాకరించెను.

మసీదుబాగుచేయుటకు సెస్సు

చరిత్రాత్మకమగు బాద్‌షాహీ-మసీదును మరమ్మతు చేయుటకు మహమ్మదీయ రయితులపై సెస్సువిధించు బిల్లు నొకదానిని ప్రధాని ఈ నెల 21 తారీఖున ప్రతిపాదింపనున్నాడు.

రైతుల ప్రదర్శనము

11 మంది రయితు సత్యాగ్రహులు పోలీసువారి కండ్లలో దుమ్మువేసి ఎసెంబ్లీ భవనము వద్దకు వచ్చి ప్రదర్శనముగావించిరి. యూనియనిస్టు పార్టి మురదాబాదు, ఇన్‌క్విలాబ్ జిందాబాదు అను కేకలు వారు వేయదొడగిరి. ఈకేకలు విని చాలమంది త్రోవను వెళ్లువారు సమిగూడిరి. శాసనసభ్యులు భవనముయొక్క వసారాలోనుండి ఈ దృశ్యమును చూచుచుండిరి. సత్యాగ్రహులను పోలీసులు చుట్టుముట్టి వారిని పోలీసు లాకపుకు గొంపోయిరి.

సిక్కు సత్యాగ్రహులకు శిక్షలు

లాహోరు, ఏప్రేలు 18:—

రయితు స్త్రీలు సత్యాగ్రహము చేసినప్పుడు వారికి మార్గము చూపిన యిరువురు సిక్కు యువకులు చెరి 9 మాసములు శిక్ష విధింపబడిరి.

(అ. ప్రె.)

సరిహద్దురాష్ట్రమున దుండగములు

ప్రత్యేక పోలీసుఅధికారి నియామకము

బన్నూసభవారి తీర్మానములు

పిషావరు, ఏప్రేలు 18:—

సరిహద్దురాష్ట్రమున దుండగముల నెదుర్కొనుటకు బన్నులో నొకసభ జరిగెననియు, ఆసభవారు కొన్ని పత్రికయలు సూచించియు నిన్న పిషావరువార్త తెలిపెను. సాధారణముగా దుండగములు జరుగునప్పుడు పరిసర కొండజాతులవారు ఆయా ప్రదేశములయందలి దుండగీండ్లతో మరికై దుండగములు చేయుదురుగావున కొండజాతుల దేశమున కానుకొనియున్న ప్రదేశమును ఒక స్పెషల్ పోలీసు డిప్యుటీ సూపరింటెండెంటు క్రింద, స్పెషల్ మేజిస్ట్రేటుక్రింద చూచుటకు సభవారు తీర్మానించిరని అసోసియేటెడ్ ప్రెస్ వారి బన్నూ విలేఖరి తెలుపుచున్నాడు.

(అ. ప్రె.)

అలహాబాదులో 144 శెక్షను

హిందూసభ జరుగలేదు

అలహాబాదు, ఏప్రేలు 18:—

అలహాబాదులో 144 శెక్షనను అన్ని పోలీసు స్టేషనుల క్రింది ప్రదేశములపను వర్తింపజేయుటచే నేడు ఈదయము జరుగవలసిన హిందూ మహాసభ జరుగవీలుకాలేదు. సభ ఆపుచేయబడెను. సభ ఆపబడినట్లు తెలియని ప్రజలు చాలమంది అచ్చట సమిగూడిరి. పోలీసులు కొందరిని అరెస్టుచేసిరి. కాని మహాసభ నాయకులు జిల్లా మేజిస్ట్రేటుతో మాట్లాడగా అరెస్టయినవారు విడుదల చేయబడిరి. (అ. ప్రె.)

బొంబాయి ఎసెంబ్లీ

దుకాణములో పనిచేయువారి బిల్లు

సెలెక్టుకమిటీకి పంపబడుట

బొంబాయి, ఏప్రేల్ 18:—

బొంబాయి ఎసెంబ్లీవారు షాప్‌ఎస్టేబ్లిష్‌మెంట్సు బిల్లును (దుకాణములలో పనిచేయువారి బిల్లు) మొదటిరీడింగులో నామోదించి 15 మంది సభ్యులకల సెలెక్టుకమిటీకి పంపిరి. ఆగస్టు 31 తారీఖులోగా ఈకమిటి నివేదిక నంపును. బిల్లునందలి సూత్రములు అందరికిని అంగీకారముగా నున్నట్లు మొదటిరీడింగులో జరిగిన చర్చయందుకనబడెను. ఇట్టిశాసనమునకుతోడు కనీసపుకూలి నిర్ణయించు శాసనముగూడ నుండినచో బాగుండెడిదని జమ్నాదాసు మెహతాగారు తమ ఉపన్యాసములో చెప్పిరి. లేనిచో దుకాణములలో పనిచేయువారికి యెక్కువలాభ ముండదని ఆయన చెప్పెను. ఈవిషయమును ప్రస్తుతసమయమున విచారింప వీలులేదని ప్రధాని చెప్పెను. (అ. ప్రె.)

యు॥ రా॥ అసెంబ్లీ

స్పీకరుదీర్ఘజాడ్యమునకు ఆదుర్దా

కార్యవర్గశాఖనుండి న్యాయశాఖను వేరుచేయుట

లక్నో, ఏప్రేలు 18:—

స్పీకరను బాబుపురుషోత్తమదాసుగారి దీర్ఘవ్యాధికి సంయుక్తరాష్ట్రీయ శాసనసభవారు ఆదుర్దా ప్రకటించి ఈ సమావేశములో మిగిలిన రోజులలో ఆయన హాజరుకానవసరములేదని తీర్మానించిరి. ఆయనజబ్బు త్వరలో నయమగుగాకయని అన్నిపార్టీలవారును కోరిరి. ఆయనయందు సంపూర్ణవిశ్వాసమును వారుప్రకటించిరి.

సం॥రా॥ ఎన్‌కంబర్డు ఎస్టేట్సు సవరణబిల్లును సభవారు ఆమోదించిరి. కార్యనిర్వాహకశాఖనుండి న్యాయశాఖను వేరుచేయువిషయమై న్యాయశాఖామంత్రి సభవారికి నివేదించిన స్కీమును సభవారు చర్చించిరి. ఆయోగ్యకోర్టుల సవరణబిల్లును న్యాయశాఖమంత్రి ప్రతిపాదించెను. (అ. ప్రె.)

మ॥ రా॥ ఎసెంబ్లీ

మ॥రా॥లలో మునిసిపల్ పరిపాలనము

సవరణ బిల్లు ఆమోదింపబడుట

దుష్పరిపాలనము తొలగించు బిల్లు

నాగపూరు, ఏప్రిల్ 18:—

రోజంతయు చర్చించినమీదట మ॥ రా॥ ఎసెంబ్లీవారు సి. పి. మునిసిపాలిటీల సవరణ బిల్లును ఆమోదించిరి. ఈబిల్లును మంత్రి డి. పి. మిశ్రాగారు ప్రతిపాదించిరి. మునిసిపాలిటీలయందలి దుష్పరిపాలనము నంతమొందించి సుపరిపాలనమును, సెలకొల్పుటకు బిల్లు ఉద్దేశించుచున్నది.

బిల్లును ప్రజాభిప్రాయమునకు పంపవలెనను ప్రతిపాదనమును సభవారు వోటులేకుండ నిరాకరించిరి.

ఇట్టిశాసనము అవసరమని మొదటి రీడింగులో యిద్దరు మహమ్మదీయసభ్యులు చెప్పిరి. ఐదను యిందువిషయమై మునిసిపాలిటీలఅభిప్రాయము కనుగొనుటకుగాను బిల్లును పంపవలెనని వారు కోరిరి.

బిల్లుకు పటేల్‌గారి ఆమోదము

మునిసిపాలిటీలలో పార్టీలుపడి పరిపాలనము అధ్వాన్నముకాకుండ నిట్టి శాసనమును తెచ్చినందుకు బ్రాహ్మణేతరపార్టీ సభ్యుడగు పి. ఎస్. పటేల్‌గారు మంత్రి మిశ్రాగారిని అభినందించెను.

మంత్రి ప్రత్యుత్తరము

పండిత మిశ్రాగారు చర్చకు ప్రత్యుత్తర మొసంగుచు ప్రజాప్రతినిధులను మంత్రులు మునిసిపాలిటీయందలి దుష్పరిపాలనమును సహింపజాలకుండిరని చెప్పెను. సభవారు బిల్లును వెంటనే ఆమోదించుటవసరమని ఆయన చెప్పెను. అధ్యక్షుని తొలగింపవలసినచో 2/3 మెజారిటి యుండవలెనను మరకు ప్రజాప్రతినిధి సూత్రములకు అనుగుణ్యముగా లేదనియు, స్వల్ప మెజారటీయున్నను అధ్యక్షుని తొలగించుటకు ఈ బిల్లుద్వారా అవకాశము కలుగుననియు ఆయన చెప్పెను. బిల్లు చాలమార్పులు కలిగించెనని ప్రతిపక్షవర్గము వారుగూడ గ్రహించినందుకు మంత్రి సంతోషించి మునిసిపల్ పరిపాలనమును చక్కబెట్టుటకు బిల్లు తోడ్పడుగాత మని కోరెను.

(అ. ప్రె)

అగ్నిప్రమాదం

సిరాజ్‌గంజి, ఏప్రేలో 19:—

అగ్నిప్రమాదమువలన పతియచిర గ్రామమంతా పూర్తిగా కాలిపోయెను. మొట్టమొదట వంట వండేపాకలో మంటలు బయలుదేరి వేగముగా గ్రామమంతట ప్రాకెను. గడ్డిమోపులతోసహా దరిదాపు 100 గుడిసెలు కాలిపోయెను. చాల ఆస్తి నష్టపడినట్లు అంచనా వేయబడెను.

(అ. ప్రె)

పూర్ణస్వరాజ్య నిమిత్తం బోసుగారి పద్ధతి

విదేశములలో భారతీయులు ఆమోదించుట

లండనులో భారతవిద్యార్థి సంఘంవారి తీర్మానం

బోసుగారి సంతృప్తి

ఝూరియా, ఏప్రిలు 18:—

"పూర్ణస్వరాజ్యమును వెంటనే యేర్పరుపవలెనని కాంగ్రెసువారు బ్రిటను దొరతనంవారికి అంత్యసందేశం పంపాలి. వారంగీకరించకపోతే తగినచర్యను జరపడానికి దేశీయుల నందరిని సిద్ధపరచాలి అని నేను సూచించినపద్ధతిని విదేశాలలోవున్న భారతీయులు బలపరుస్తూ వుండడంవల్ల నాకు అత్యధికమైన సంతృప్తికలిగింది. లండనులో యిటీవల భారతవిద్యార్థి సంఘంవారి సభ జరిగింది. ఆ సభలో యీతీర్మానం యేకగ్రీవంగా ఆమోదించబడినదని నిన్నటి పత్రికలో నేను చదివాను.

గ్రేటు బ్రిటనులో వేరువేరు విశ్వవిద్యాలయాలలో చదువుకొనుచున్న భారతవిద్యార్థులు చాలామంది సంతకాలతో యీమధ్యనే నాకొక వుత్తరం పంపారు. నాపద్ధతిని మనఃపూర్వకంగా ఆమోదించినట్లు వారుకూడా వ్రాశారు. ప్రస్తుతము విదేశాలలో కలిగిన పరిస్థితులకన్నను భారతదేశానికిన్నీ గల సంబంధము విదేశాలలోవున్న భారతీయులకు తెలిసినంతబాగా యిండియాలోవున్న మనకు తెలియదు. కాబట్టి వారు నాపద్ధతిని ఆమోదించడంవల్ల నాకధికమైన సంతృప్తి ప్రోత్సాహమూ కలిగాయి.

ఇటువంటి అమూల్యావకాశం లభించడం అరుదు

ఇపుడు మనకు అమూల్యమైన అవకాశం లభించింది. ఇటువంటిది లభించడం మిక్కిలి అరుదు అనే విషయములను ఇండియాలోనున్న భారతీయులందరూ కూడా గ్రహిస్తే యెంత బాగుంటుంది. ఈ అవకాశములను మన దేశీయులు ఉపయోగించుకొనదలచారనడానికి తగిన సూచనలేవీ నాకింకా కనపడలేదు. మంచి అవకాశం వచ్చినవెంటనే మనం వుపయోగించుకోకపోతే అది మనకోసం కనిపెట్టుకొనివుండదు. అందుకే ఆలస్య మమృతం విషం అని మన పెద్దలు చెప్పారు. కాబట్టి మనం వెంటనే చురుకుగా పనిచేయవలెనుగాని కునికిపాట్లుపడుతూ కూర్చోకూడదు. అని సుభాషచంద్రబోసుగారు యీవాళ ప్రకటించారు.

జవహరలాలుగారి రాక

"సుభాషచంద్రబోసుగారితో మాట్లాడడానికి జవహరులాలుగారు రేపు ఝూరియావస్తారు. మళ్లీ 20 వ తేదీని అలహాబాదు వెళతారు"అని అలహాబాదునుంచి యీవాళ తంతివచ్చింది.

(అ. ప్రె.)

లండనులో భారత విద్యార్థులసభ

లండనులో భ

ఆంధ్రపత్రిక
1939-వ సం॥ ఏప్రిలు నెల 19-వ తేది
బుధవారము

అల్పసంఖ్యాక సమస్య

భారతదేశమున వివిధ మతముల వారు, వివిధభాషలవారుండుట వల్ల రెండువిధములను అల్పసంఖ్యాకసమస్య ప్రాధాన్యమును వహించుచున్నది. ప్రస్తుతము పరాధీనతను బోగొట్టుకొనుట కందరును కలసిపనిచేసి స్వాతంత్ర్యమును బొందిన పిదప యీ సమస్యను పరిష్కరించుకొనవచ్చునన్న ఆగునట్లు లేదు. అడుగడుగునను యిది అడ్డము వచ్చుచున్నది. జాతీయభావములను జనులలో ప్రచారము చేసి కాంగ్రెసునందు జనసామాన్యము చేరునటుల జేసి భారతస్వాతంత్ర్యోద్యమమున భారతదేశమ్ము ముందు, తరువాత నే మతములనుబట్టియు భాషలను బట్టియు ప్రాముఖ్యమని యెంత చెప్పినను మత తీవ్రత తగ్గుటలేదు. కాంగ్రెసు ప్రభుత్వమునందున్న రాష్ట్రములందును యితర రాష్ట్రములందునుగూడ ముస్లింలీగు చేయుచున్న ప్రచారము సంస్థానములకును ప్రాకినది. రాజకోట సంస్కరణ నిర్మాణమునకు తత్కార్య నిర్వహణమునకు ముస్లింలీగు యెటుల అడ్డువచ్చుచున్నదియు జిన్నాగారు చేసిన ప్రకటనయే స్పష్టముచేయగలదు. ఈ మధ్యఢిల్లీలో జరిగిన ముస్లింలీగు సమావేశమునందు జరిగిన ప్రసంగములలో భారతదేశమునంతను హిందూమహమ్మదీయ భాగములుగ విభజన జేయవలెనను సూచనచేయబడినది. కాంగ్రెసు ప్రభుత్వమునందున్న రాష్ట్రములలో అల్పసంఖ్యాక మతస్థుల కేమాత్రము ఆస్పదము లేకున్నదనియు, వారికెన్నో హింసలు జరుగుచున్నట్లును ప్రకటించగా జూచుచున్నాము. ఇందులగూర్చి ప్రత్యేకముగా విచారణల జరుపుటకును వారు పూనుచున్నారు. ఇట్టి సందర్భములలో కాంగ్రెసు కర్తవ్యమేమిటని ముఖ్యముగా ఆలోచింపదగియున్నది.

శ్రీయుత సత్యమూర్తిగారి సందర్భమున నొక ప్రకటనచేయుచు కొన్ని సూచనల జేయుచున్నారు. ముస్లింలీగు వైఖరి నంతను వారందు చర్చించిరి. ప్రత్యేక నియోజకవర్గములు లేకుండ చేసి సంయుక్త నియోజకవర్గముల నిర్మించి అల్పసంఖ్యాకులకు ప్రత్యేక ప్రాతినిధ్యమును గలుగజేయవలెననునది క్రొత్త సూచనగాదు. అయినను అది ఆచరణలోకి అల్పసంఖ్యాక మతస్థుల అంగీకారముతో రావలెను. అంగీకారము సులభముగ సమకూరిన యెడల యీ సమస్య పరిష్కారమైనట్లే. ఇది అంత సులభము కాదు. అయినను మతపిశాచమును బోగొట్టుటకిదియే మార్గమనుటకు సందియములేదు. అయితే కాంగ్రెసుప్రభుత్వమునందున్న రాష్ట్రములందు ముస్లింలీగు పక్షమున జేయబడు దుష్టప్రచారమును ఖండించుటకు సత్యమును బయల్పరచుటకు ప్రత్యేకముగా పని జరుగుట ఆవశ్యకమైయున్నది. కాంగ్రెసు రాష్ట్రముల ప్రధానమంత్రు లందరును గలసి యిట్టి అపవాదుల కేమాత్రమును ఆధారములు లేవని ప్రకటించవలెనని శ్రీ సత్యమూర్తిగారు సూచించినటుల జేయవచ్చును. అంతేకాక పబ్లిసిటీ మంత్రులు యిట్టి ప్రకటనలను ఖండించుచు యెప్పటికప్పుడు ప్రకటనలను జేయవలసియుండును. లేకున్నయెడల, జనసామాన్యము ప్రతికూల ప్రకటనలన్నియు విజమని నమ్మును. ద్వేషభావము లేర్పడగలవు. ఇట్టి దుష్ప్రచారము జేయకుండ న్యాయముగనేయే యంశముల అల్పసంఖ్యాకస్వత్వములను స్థిరపరచుకొనగోరెదరో వానిని చర్చించి నాయకు లొక నిర్ణయమునకు వచ్చుటన్యాయము. ఇదివరలో నీ విషయముల జేసినప్రయత్నములు వ్యర్థములైనవని యూరుకొన వలసినదేనా, కర్తవ్యమేమియని అఖిలభారత కాంగ్రెసుసంఘ మీసారి సమావేశమైనపుడు చర్చించి నిర్ణయింపదగును.

అధ్యక్షునికర్తవ్యము

గాంధి, బోసు ఉభయులు కలుసుకొని కాంగ్రెసులో యేర్పడ్డచిక్కులు తీసెయ్యవలెనని రవీంద్రనాథ టాగూరు, సర్ పి. సి. రే ఉభయులకును తంతివార్తలను బంపిరి. ఇంతవరకు బోసుగారు జబ్బుతో, గాంధీజీ రాజకోట వ్యవహారంలో నిమగ్నులై యుండిరి. బోసుగారి జబ్బునయమగుచున్నది గాని రాజకోట వ్యవహారం మరింత చిక్కులలోకి దిగుతున్నది. మహాత్మునకు నిజముగా మన శ్శాంతి లేదనే చెప్పవచ్చును. ఇటువంటప్పుడు ఉభయులున్ను కలవలేదని తొందరపడితే లాభమేమిన్నీ లేదు. కాంగ్రెసులో ఐకమత్యమునకు భంగము కలుగకుండా చేయవలెనని ఉభయులకును గలదు. ఉభయులున్ను భారతదేశమునకు మంచిమార్గమేదో దానినే అనుసరించుచున్నటులదలంచుచున్నారు.

కాని శ్రీసుబాసుబోసుగారింకను బ్రిటనుకు శ్రీముఖంబంపి సంరంభంఇంకోమార్గమున లేవదీయవలెననే ధోరణిలోనే యున్నారని యిపుడు చేసిన ప్రకటన స్పష్టంచేస్తున్నది. విదేశములందలి యువకులు విద్యార్థులు యీ పద్ధతిని అంగీకరించుట చాలముఖ్యమని వారు చెప్పుచున్నారు. వారికి అంతర్జాతీయ పరిస్థితులు తెలిసియుండవచ్చును. కాని యీ దేశపరిస్థితులు వారికి దెలియవు. వాటిని తెలుసుకొన్నవాడొక్క గాంధిమహాత్ముడే. అందుచేతనే యిక్కడ జరుగవలసిన కాంగ్రెసు వ్యవహారమంతయును ఆయనకువదలివేయవలెనని కాంగ్రెసుకోరుచున్నది. ఆయనఅంగీకరించిన ప్రకారము వర్కింగుకమిటీని నిర్మింపవలెనన్నను అందుకే. గాంధిజీ కోరిన ప్రకారము కాంగ్రెసుసంఘ సమావేశములు యీనెల 28, 29 తేదీలలో సమావేశమగునటుల నిర్ణయించినందువలన యీలోగా ఆయన యిష్టప్రకారమే కాంగ్రెసు వర్కింగుకమిటీ యేర్పరుపబడుననియు, కాంగ్రెసునందు భిన్నభావములు లేకుండ పని జరుగుననియు ఆశించుచున్నాము. ప్రస్తుతమున్న అంతర్జాతీయ పరిస్థితులలోను, భారతసంస్థానముల విషయమున జరుగుచున్న సంరంభ పరిస్థితులలోను కాంగ్రెసు యేకత్వమును ప్రదర్శించి ముఖ్యమగువిషయముల నిర్ణయము చేసుకొనవలసియున్నది. దివ్యదృష్టిగల గాంధిమహాత్ముని నాయకత్వమునే శ్రీ బోసుగారు అంగీకరించి భవిష్యత్కర్తవ్యమును నిర్ణయించెదరుగాక!

ఆంధ్రరాష్ట్రప్రచారము

గౌ॥ స్పీకరు బులుసుసాంబమూర్తిగారు గోదావరీమండల పర్యటన సందర్భమున ఆంధ్రరాష్ట్ర ప్రచారమును జేసిరి. ఆ చేయటంలో చెప్పినమాటలు ఒక కార్యక్రమాన్ని చూపటంలేదు గాని గమనించవలసి ఉంటవి. మన మంత్రివర్గం చేయవలసినదంతా చేసారన్నారు. ఆంధ్రరాష్ట్రం భారతమంత్రిటప్పాలో పంపించేది కాదన్నారు. మనం చేసేదంతా చేస్తే భారతమంత్రి యిదిగో మీరాష్ట్రం మీది తీసుకోండంటూడన్నారు. రాష్ట్రంవచ్చినా, రాకపోయినా ఆంధ్రులే బాధ్యతవహించవలెనన్నారు. ఆంధ్రులు చేయవలసినదంతా చేస్తే రాష్ట్రంవచ్చితీరుతుందని వారి నమ్మకము. ఉద్యమంమాత్రం యేమాత్రం వేడితగ్గకుండా నడువవలెనని హెచ్చరించారు.

స్వరాజ్యము జన్మస్వత్వమని యెంచి యేవిధంగా ఆత్మశక్తితో దానిని పొందవచ్చునని చెప్పెదరో అట్లే ప్రతి ఆంధ్రుడును 'ఆంధ్రోహం' అని యెంచి సర్వవిషయములను వ్యవహరించినయెడల ఆంధ్రరాష్ట్రము రాకపోవునా యని గౌ॥ సాంబమూర్తిగారి యుద్దేశము కావచ్చును. అసెంబ్లీలో వారెంత వత్తాసియిచ్చినను తెలుగులో మాట్లాడక యింగ్లీషురాదా అందులో మాట్లాడలేమా యనుధీ మాయున్నపుడు ఆంధ్రత్వమెటుల ప్రస్ఫుటమగును? ఆంధ్రులకు ప్రత్యేకముగ జాతి విలక్షణములున్నపుడు, సారస్వతకళా విశేషములున్నపుడు వానిని దెలుసుకొననపుడు, వానినుద్ధరించుటకు పనిచేయనపుడు ఆంధ్రత్వమెటుల ప్రస్ఫుటమగును? ఆంధ్రవిశ్వవిద్యాలయమే యిందుకు దారి దీయనపుడు చేయగల్గినదేమి? అయినను ప్రతి ఆంధ్రుడును నిత్యమును ఆంధ్రోహం అనుకున్నందుకు చేసిన పనియేమి అని అంతర్వీక్షణముగల్గియున్నచాలును. అప్పుడు ఆంధ్రదేశమునగల పరిశ్రమ లభివృద్ధికాగలవు. ఆంధ్రభాష ప్రాధాన్యము వహింపగలదు. సత్యాగ్రహముగాని, శ్రీముఖముగాని యేమియు నక్కరలేదు. ఇందులో భారత స్వరాజ్యోద్యమమునకు ప్రాతికూల్యమేమియును లేదు. అన్యరాష్ట్ర ద్వేషము లేదు.

స్టేటుకౌన్సిలు శరణ్యము

ఇండో-బ్రిటిషువర్తకపు టాడంబడికతో గూడిన టారిఫుబిల్లును అసెంబ్లీ రెండుసార్లు త్రోసివేసిన మీదట గవర్నరు-జెనరలు సర్టిఫై చేయగా స్టేటుకౌన్సిలు అంగీకరించినది. ప్రజాప్రభుత్వము పేరు చెప్పుచు స్వాతంత్ర్యము మాటలాడుచు ప్రజాప్రతినిధులు వద్దన్న బిల్లును సర్టిఫై చేసి స్టేటుకౌన్సిలులో నంగీకరించునటులజేసి ఆ నిబంధనలను యీ దేశీయుల నెత్తిన వేయుట ప్రజాస్వామ్యపద్ధతులకేమాత్రమును తగియుండలేదు. ఆ ఒడంబడిక వద్దని ప్రజాప్రతినిధుల అభిప్రాయమైనపుడు దాని నేల భారతదేశమునకు లాభకరమని నెత్తిన రుద్దవలెను? భారతదేశము ఫెడరేషనుతో స్వాతంత్ర్యము ననుభవించునని చెప్పుట కర్థమిదేనా? రెండు శాసనసభలు కేంద్రమున నున్నంతకాలము యిట్టిసంఘటనములు తప్పవు.

అయినను యిట్టిపద్ధతుల ననుసరించి ప్రభుత్వముపంతము నెగ్గినపుడు అందుకు ప్రజలే తగినసమాధానము జెప్పవలసియుండును. అఖిలభారత కాంగ్రెసు సంఘమునందు విదేశవస్త్ర బహిష్కారమునుగూర్చి యొక తీర్మానము నుపపాదించ నొకసభ్యుడు కోరెను. కాని అట్టితీర్మానముతో నవసరము లేకుండ ప్రతిభారతీయుడును స్వదేశీదీక్ష నవలంబించినయెడల చాలును. ప్రజలు యిట్టియొడంబడిక వలన గల్గు నష్టమును గుర్తించి తమకర్తవ్యమును నిర్ణయించుకొని తగిన సమాధానము నీయవలెను.

కాశీసంస్థానములో ప్లేగు

పెక్కుమంది మరణించుచుండుట

కాశి, ఏప్రిల్ 19:—

కాశి సంస్థానమున కాశి, భదోహి జిల్లాలయందు ప్లేనుజాడ్యము వ్యాపించెను. ఈజాడ్యమువలన జనవరి 1 వ తేదినుండి 8 వ తేదీలోగా 628 మంది చనిపోయిరి. క్రిందటినెలలో యీ జాడ్యమువలన భదోహిజిల్లాలో 258 మంది చనిపోయిరి.

భారతదేశానికి రానున్న యుద్ధంతో సంబంధమే మీకు లేదు

యుద్ధప్రతికూలదినం 23-వ తేదీ జరపండి

సభలు తీర్మానములు చేయండి

భారతప్రభుత్వ చట్టసవరణబిల్లును ఖండించండి

కాంగ్రెసు అధ్యక్షుని శంఖారావము

జబల్పూరు, ఏప్రిలు 19:—

ఏప్రిలు 23 వ తేదీ భారతదేశమంతటా యుద్ధప్రతికూలదినంగా జరపవలెనని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సుబాసుచంద్రబోసుగారు ప్రకటనజేయుచు భారతదేశమున నారోజుచేయు సభలలో ప్రదర్శనములలో భారతీయులందరు రాజకీయపక్షభేదం లేకుండా పాల్గొనవలెనని యీ క్రిందివిధంగా విజ్ఞప్తిచేయుచున్నారు.

"క్రిందటిసంవత్సరం దేశమంతటా నవంబరు 11వతేదీని కాంగ్రెసుసంస్థలన్నీ యుద్ధప్రతికూలదినంగా జరిపినమాట జ్ఞాపకముండవచ్చు. కాని అప్పటినుంచి అత్యంతప్రాచ్య దేశంలోను యూరోపులోను జరిగిన విషయాలుచూస్తే అంతర్జాతీయ పరిస్థితు లెంత అధోగతిలోనున్నవో తెలుస్తుంది. గత కొలదివారములలో నేమి జరిగింది అందరికీ బాగా తెలిసిందే. చాలామంది కవి ఆశ్చర్యంగాఉండవచ్చు. కాని విదేశ వ్యవహారాలు గమనించుచున్నవారు యీ క్లిష్టస్థితి వస్తుందని యెప్పుడో తలంచియుండిరి. జర్మనీ మెమెలుఆక్రమణతో, ఇటలీ ఆల్బేనియాఆక్రమణతో యీ క్లిష్టత్వం పూర్తికాలేదు. ఇంకా విపరీతాలెన్నో జరుగు సూచనలు గాన్పించుచున్నవి.

యూరోపులో క్రొత్తగా బయలుదేరిన సామ్రాజ్య విస్తరణ కాంక్షాయుత దేశములు విజయ పన్నాగముల పన్నులు దేశములను కలుపుకొనజూచుచున్నవి. ఒకపద్ధతిమీద టప్పున తామనుకొన్నట్లు చేయుచున్నవి. ఈపన్నులలో నున్న పాతకాలపు సామ్రాజ్యదేశములు యిప్పటికి భయపడి కొంతవరకు తగ్గిపోయినవి, కాని దీనికి కూడా కొంతహద్దుంది. ఎంతకాల మూరకుండగలవు. ఈమధ్య గ్రేటుబ్రిటను, ఫ్రాంసు చేస్తున్న ప్రయత్నములు, బ్రిటిషు ఫ్రెంచి రాజకీయవేత్తలు పల్కిన మాటలు జూడ యీరెండు దేశములు నిరోధించుటకు ప్రయత్నములు చేయుచున్నట్లు గన్పించును. ఇండియా విషయంలో ఎమిచేయనున్నారో యీమధ్య ప్రభువులసభలో 1935 చట్టము సవరణబిల్లు ప్రవేశపెట్టిటంతో కొంచం సూచనకనబడ్డది. ఈ బిల్లు ఉద్దేశం రాబోయే సామ్రాజ్యయుద్ధంలో ఇండియాను భద్రంచేసి తమ యిష్టంవచ్చినట్లు త్రిప్పుకోటానికి తప్ప యింకొకటికాదు. ఆ సవరణతో సాధారణంగా యుద్ధావసరసమయాలలో రాష్ట్రీయ ప్రభుత్వాలకంటే అధికార ప్రయోజనములన్నీ తీసివేసి కేంద్రప్రభుత్వానికీయబడును. ఈ ముఖ్యమైనవిషయాన్నిగురించి పండిత జవహర్లాలు నెహ్రూ దేశానికి దెలియజేసినందుకు నాకుసంతోషము కలిగింది. సంయుక్తరాష్ట్ర కాంగ్రెసు సంఘము యీవిషయంలో తీర్మానం చేస్తూ రాష్ట్రీయ ప్రభుత్వాలకుండే అధికారాల కేంద్రప్రభుత్వం యేమాత్రం అపహరించినా నిరోధించవలెనని స్పష్టం చేసింది. అఖిలభారత కాంగ్రెసుసంఘము వర్కింగుకమిటీ అంతర్జాతీయ పరిస్థితులగూర్చి యీసవరణబిల్లుగూర్చి చర్చించి దేశానికి ఒకమార్గం చూపుకుందనుకుంటున్నాను. కాని వర్కింగుకమిటీ యేర్పడటం ఆలస్యమగుట వల్ల ఆసంస్థ యేమిచేసేదో నేనే చేయవలసిన బాధ్యత ఉందనుకొని యిట్లు ప్రకటించుచున్నాను. సామ్రాజ్య సంగ్రామంలో భారతదేశం పాల్గొనకూడదని ప్రజాభిప్రాయమును సిద్ధముచేయుటయే యిందలి ఉద్దేశము.

అందుచేత భారతదేశమంతటా ఏప్రిలు 23 తేదీ యుద్ధప్రతికూలదినముగా జరుపవలెను. ఆరోజు అంతటా సభలు ప్రదర్శనములు జరుపవలెను. అందు బ్రిటిషు పార్లమెంటులో ప్రవేశపెట్టబడిన సవరణ బిల్లును ఖండించుచును, సామ్రాజ్యసంగ్రామమున పాల్గొనుటలేదను మన విధానమును ధృవపరచుచును, అట్టి యుద్ధములో భారతదేశమును జేర ప్రయత్నమేమిచేసినను అహింసాయుతమార్గమున నిరోధింపబడునని యును, యుద్ధముకోసము యీదేశపుజనమును గాని ధనమునుగాని యుపయోగించినను అట్లే నిరోధింపబడుననియు తీర్మానించవలెను. 23 వ ఏప్రిలు తేదీని భారతీయులందరు రాజకీయపక్షమేదైనను యింపాల్గొనవలెనని విజ్ఞప్తిచేయుచున్నాను.

ఫెయిజుపూరులోను హరిపూర్లులో కాంగ్రెసునందు యుద్ధప్రతికూలతీర్మానములు చేయబడెనని జ్ఞాపకముంచుకొనవలెను. అందును యీ విధమైనభావములే ప్రకటింపబడెను. (అ. ప్రె.)

మాజిడియారైలు ప్రమాదము

మరొక అసెంబ్లీ సభ్యుడు కూడా మృతినొందెను

చావులమొత్తము 35

వైస్రాయి సానుభూతి

కలకత్తా, ఏప్రిలు 18:—

ఇ. బి. రైల్వే ప్రకటన మాజిడియా రైలు ప్రమాదమునురించి యీవిధముగా దెలుపుచున్నది.

విరిగిన బండ్లపెంటను నేడుదయమున 11-30 గంటల వరకు తీయబడినపుడు మరి 4 దేహములు దొరికెను. గాయపడినవారిలో యిరువురు ఆసుపత్రిలోను, ఒకడు కలకత్తాకు వెళ్లుచున్నప్పుడును మరణించిరి. వీటితో చావులమొత్తము 34 అగుచున్నది. మరొకవ్యక్తికికూడా గాయములు తగిలినట్లు తెలుపబడెను. దీనితో క్షతగాత్రుల సంఖ్య 36 అగుచున్నది.

చనిపోయినవారిలో 14 మంది మాత్రమే సుస్పష్టపడిరి. తతిమ శవములు గుర్తింపబడుటకు క్యాంబెల్ ఆసుపత్రిలో నుంచబడియున్నవి.

మధ్యాహ్న 1 గంటకు రెండు లైనులుబండ్ల రాకపోకలకు సిద్ధమగునని యెంచబడుచున్నవి.

డివిజనలు సూపర్నెంటు ప్రకటన

కలకత్తా, యేప్రిలు 18.—

ఇ. బి, రైల్వే డివిజనలు సూపర్నెంటు యిట్లు వ్రాయుచున్నారు.

బండ్లషెంటను తీయగా మరి 4 శవములు (ముగ్గురు పురుషులు ఒక స్త్రీ శవములు) గుర్తుపట్టుటకు వీలుకాకపోయెను. అని నెం 82 జోను లైయినులో నేడు కలకత్తాకు తేబడుచున్నవి.

రెండవలైను సిద్ధమగుట

మధ్యాహ్న 2-50 గంటలపుడు రెండవలైను కూడా బండ్లరాకపోకలకు సిద్ధమయ్యెను. ఇపుడు రెండు లైనులలో రాకపోకలు సాగుచున్నవి. లైను సిద్ధమైనతరువాత నెం 4 జోనుమెయిలు మొట్టమొదట వెళ్లెను.

అసెంబ్లీ సభ్యుడు మనోరంజన్ బానర్జి చనిపోవుట

కలకత్తా, ఏప్రిలు 18:—

మాజిడియా రైలుప్రమాదమున బలమైనగాయములు తగిలి మెడికలుకాలేజి ఆసుపత్రిలో చికిత్స పొందుచుండిన శ్రీ మనోరంజన్ బానర్జి యం. యల్. ఏ. గారు నేటిరాత్రి 7-15 గంటలకు మరణించిరి. వీరితో చావులసంఖ్య 35 అగుచున్నది.

శ్రీ మనోరంజన్ బానర్జిగారు ఆసుపత్రిలో చాలా అపాయస్థితిలో నుండినట్లు వార్త తెలియరాగానే అసెంబ్లీసభ్యులాతనిని మెడికలుకాలేజి ఆసుపత్రిలో చూడవెళ్లుటకు స్పీకరుగారు అసెంబ్లీ సమావేశమును అరగంట ముందుగా ముగింపజేసిరి.

అసెంబ్లీసభ్యుడు శ్రీ భవేంద్రనాథ ముజుందారు మరణమునకై విచారము ప్రకటించుచూ, వారి బంధువులకు తన సానుభూతిని అందజేయవలెనని కోరుచూ బెంగాలు గవర్నరు సర్ థామ్ బర్టు రీడ్ గారు పంపిన సందేశము నేడు అసెంబ్లీలో గౌ॥ ఖా॥ బ॥ అజిజుల్ హాక్ గారు చదివిరి. శ్రీమనోరంజన్ బానర్జిగారు సెమ్మదిగాంచుచున్నారని గవర్నరుగారు విశ్వసించుచున్నట్లు కూడా తంతివార్తలలో నుండెను.

డక్కాప్రజల విచారము

డక్కా, ఏప్రిలు 18:—

ప్రముఖ కాంగ్రెసు నాయకుడును మునిసిపలు కమిషనరును అయియుండిన శ్రీమనోరంజన్ బానర్జి యం. యల్. ఏ. గారు సాయంకాలమున చనిపోయిన వార్త డక్కాప్రజలకు అత్యంత విచారము కలుగజేసెను. బానర్జిస్నేహితులు చాలామంది బానర్జికుటుంబమును పరామర్శ జేయుటకు బానర్జియింటికి వెళ్లిరి. బానర్జి సతి, నిన్నరాత్రి కలకత్తాకు వెళ్లెను. కాని ఆమెభర్త ఆమెకలకత్తా చేరకమునుపే చనిపోయెను.

వైస్రాయి సానుభూతి

కలకత్తా, ఏప్రిలు 18:—

వైస్రాయిగారుపంపిన యీ క్రిందితంతివార్త బెంగాల్ గవర్నరు కార్యదర్శికి అందెను.

మాజిడియాలో జరిగిన రైలుప్రమాదము వార్తనువిని వైస్రాయిగారు చాలాభిన్నులైరి. ప్రమాదముమూలమున రుణితులైన కుటుంబములకు వారిసానుభూతిని తామందజేసిన సంతోషపడెదరు. గాయపడినవారి స్థితిగూర్చి వార్తకై వేచియున్నారు (అ. ప్రె.)

దక్షిణాఫ్రికా: యుద్ధము

స్మట్సునేనాని ప్రజాప్రబోధము

పార్ల్ (దక్షిణాఫ్రికా), ఏప్రిలు 18:—

స్మట్సునేనాని యుద్ధమువస్తే దక్షిణాఫ్రికా అవలంబించుచిధానమును వివరిస్తు యిక్కడ నుపన్యాసందర్భమున నిటులజెప్పిరి: "ఒకదేశము యుద్ధములో పాల్గొనవలెనావద్దా అనేవిషయమును ప్రజలేనిర్ణయించుకొనవలెను. అయితే యీరోజున ప్రపంచంలో జరుగుతున్న వ్యవహారాలుచూస్తుంటే, కొన్ని దేశాలుకలిసి ప్రపంచాధికారం వహించటానికి యితరదేశాలను కలుపుకోవలెనని ప్రయత్నంచేస్తుంటే దక్షిణాఫ్రికా ప్రజలు తమగర్మమునుగూర్చి నిశ్చయించుకోటం కష్టంకాదు." (హర్షము) ప్రపంచానికంతకు ఉపద్రవం సంభవించే యీ సమయంలో దక్షిణాఫ్రికా బ్రిటిషు కామనువెల్తులో యితర దేశములతోబాటు సంచరించవలసియుండునని స్మట్సునేనాని యుద్బోధించెను. (రూటరు)

సార్వభౌమ దంపతులు

అమెరికా పర్యటన కార్యక్రమం

లండను, ఏప్రిలు 18:—

సార్వభౌమ దంపతుల, అమెరికా పర్యటన కార్యక్రమము ప్రకటింపబడినది. జూన్ 7 వ తేదీని నయగారాజల పాతములయొద్ద యునైటెడ్ స్టేట్సు ప్రవేశించెదరు. అక్కడ అధికారవర్గ సన్మానము జరుగును. అక్కడనుంచి రైలులో వాషింగ్టనుచేరెదరు. అక్కడ యూనియనుస్టేషనులో జూన్8వతేదీని ఉదయం 11 గంటలకు ప్రెసిడెంటు రూజ్వెల్టు ఎతీసమేతులై సత్కరించెదరు. అంతట నైటు హౌసుకుపోయెదరు. ప్రభుత్వవిందుచేయబడును బ్రిటిషుఅంబెసీలో సార్వభౌమ దంపతులు రూజ్వెల్టుదంపతులకు విందుచేసెదరు. సార్వభౌమదంపతులు వాషింగ్టను సమాధిమీదను మరియొక అజ్ఞాతవీరుని సమాధిమీదను పుష్పములు జల్లెదరు. జూను 10వతేదీని న్యూయార్కుపట్టణమున కధికారిత్యా పోయెదరు. అట్లే నరడ్లు ఫెయిరు చూచెదరు. జూను 11వతేదీ రైలులో కనడా పోయెదరు. ఈ అమెరికాప్రయాణమంతటను కనడా ప్రధానామాత్యుడు మెకెంజీకింగుగారు వెంటనుండెదరు. (యూటరు)

జమీందారులకూ రైతులకు కొట్లాట

బొంబాయి, ఏప్రిలు 18:—

సంయుక్తరాష్ట్రాలలో పదరవునాతాలూకాలో బసగానులో భూముల హక్కును గురించి జమీందారుపక్షంవారికి రైతులపక్షంవారికి వివాదగావుంది. అది కొట్లాటగా పరిణమించింది. రెండుపక్షాలవారూ మొత్తం 300 మంది కర్రలతో కొట్టుకొన్నారు. ఈలెలతో పొడుచుకున్నారు. చాలామందికి గాయాలు తగిలాయి. వారిలో యిద్దరు అపాయస్థితిలో వున్నారు. వారినందరిని కాసియాహాస్పిటలుకు పంపారు అని గోరఖ్పూరునుంచి నిన్న తంతివార్త వచ్చింది.

అహమదాబాదుజిల్లాలో బాస్కరాయితాలూకాలో ఒక జమీందారుకు చేరిన కౌలునికలు, పాజీపూరుబోగా గ్రామములలో మామిడితోటల హక్కులనుగురించి జమీందారుపక్షం వారికిన్నీ రైతుల పక్షంవారికీ చిరకాలంనుంచి వివాదంగా వుంది. యీ నెల 16 వ తేదీని జమీందారున్నూ అతని కుమారునున్నూ కొంతమందితో ఆరెండు గ్రామములలోనూ మామిడితోటలను వశపరుచుకున్నారు. రైతులు పోలీసువారి సహాయం కోరారు. బొంబాయి హోంమెంబరుకు కూడా తంతినిచ్చారు అని అహమదాబాదునుంచి తంతివార్తవచ్చింది. (అ. ప్రె.) (యు. ప్రె.)

ఇటలీ జర్మనీలతో హంగేరి చేరును

హంగేరి ప్రధానితో ఇటలీ అధికారుల సంభాషణలు

28వ తేదీలోపుగ డాంజిగ్ ఆక్రమణము

పారిస్ పత్రికల భయములు

రోము, ఏప్రెలు 18:—

నేటిదినము మధ్యాహ్నము హంగేరి ప్రధాని కౌంటు టెలికిగారు కౌంటు అశాకిగారితో కలసి రోమునగరము వచ్చిచేరిరి. జర్మని ఇటలీలతో హంగేరి ప్రభుత్వము కలసి పనిచేయవలయునని ఇటలీ అధికారులు కౌంటు టెలికిగారికి సూచించు చున్నారు. ఇటలీ జర్మనీల విధానమునే కొంత కాలమువుండి హంగేరి అనుసరించుచున్నదని సీనరు గయధ్గారు గయోక్కలుడి ఇటాలియా పత్రికలో వ్రాసిరి.

రీచ్‌స్టాగ్ సమావేశము-ఫ్రాన్సు భయము

పారిస్, ఏప్రెలు 18:—

ఈనెల 28 వ తేది రీచ్‌స్టాగ్ సమావేశము జరుగుననియు అంతవరకు హిట్లరు వాల్టు సూచనకు హిట్లరు ప్రత్యుత్తర మివ్వడనువార్త ఫ్రాన్సు ప్రజలకు ఆందోళన కలుగుచున్నది. ఈలోపుగ డాంజిగు సమస్యను హిట్లరు పరిష్కరించునాయని కొన్నిపత్రికలు ప్రశ్నించుచున్నవి. డాంజిగును స్వాధీనమొనర్చుకొని విజయ ప్రకటనగ రూజువాల్టుకు హిట్లరు ప్రత్యుత్తర మొసగునని విజూర్ పత్రిక సూచించుచున్నది.

రుమేనియా విదేశాంగమంత్రి బర్లినుచేరుట

బర్లిను, ఏప్రెలు 19:—

రుమేనియా విదేశాంగ గషెన్కగారు బర్లిను లో రిబ్బనుట్రాపులో సంభాషణలు జరిపిరని యు, మిగుల సరసమనువిధమున ఈ సంభాషణలు జరిగినవనియు ఒక అధికారప్రకటన గావింపబడినది.

22 వ తేది లండనుచేరెదరు

లండను, ఏప్రిల్ 18:—.

రుమేనియా విదేశాంగ గషెన్కగారు ఈనెల 22 వ తేది లండను చేరెదరనియు మూడు దినములు బ్రిటిషు మంత్రులుతో సంభాషణలు జరిపెదరనియు తెలియుచున్నది.

రూజ్‌వాల్టు మంత్రులతో సంప్రదించుట

వాషింగటన్, ఏప్రెలు 18:—

యుద్ధము ప్రారంభమైనను ఆర్థిక వాణిజ్య విషయములందు అమెరికాకు ఎట్టినష్టము కలుగకుండుటకై తగు ఏర్పాటులను గావించు విషయమై ఆలోచించుటకు కొంతమంది నిపుణులను మంత్రులను రూజ్‌వాల్టుగారు సమావేశపరచుచున్నారు. ఈ సమావేశమున వ్యవసాయశాఖ కార్యదర్శి, ఫెడరలు రిజర్వుబోర్డు అధ్యక్షుడు ఫైనాన్సు కార్పొరేషను అధ్యక్షుడు ఆహ్వానింపబడుచున్నారు.

మేస్కిగారి మాస్కో ప్రయాణము

లండను, ఏప్రెలు 18:—

లండనునగరమునందలి రషియా రాయబారి మేస్కిగారు నేడు విమానముపై మాస్కోకు ప్రయాణమై వెళ్లిరి.

బల్గేరియా రాయబారి ప్రయాణము

లండను, ఏప్రెల్ 18:—

బల్గేరియాప్రధానితో సంప్రదించుటకై లండను నగరమునందలి బల్గేరియారాయబారి నేడు సోఫియాకు ప్రయాణమైరి.

ఫ్రాన్సు మంత్రివర్గమునకు మరికొన్ని అధికారములు

ప్యారిసు, ఏప్రెలు 18:—

ప్రభుత్వవర్గమునకు మరికొన్ని అధికారముల నొసగు డిక్రీచట్టములు నేటిదినము మంత్రివర్గమున ఆమోదింపబడెను. యుద్ధసామగ్రిని కొనుటకై ప్రత్యేకసంస్థను ఏర్పరచుఅధికారము ప్రభుత్వము వారి కొసగుచు ఒకడిక్రీ ప్రకటింపబడినది.

హాలండులో సైనికశిక్షకాలము అధికముచేయబడుట

హేగ్, ఏప్రిలు 18:—

నిర్బంధ సైనిక శిక్షాకాలము 11 నెలలనుండి 2½ సంవత్సరములకు అధికము చేయుచు హాలండుప్రభుత్వమువారు ఒక బిల్లును తయారుచేసిరి. సరిహద్దులను సంరక్షించుటకు తగుశిక్ష పొందిన సైనికులను తయారుచేయుటకై ఈ బిల్లు తయారు చేయబడినది. (రూటరు)

సైనికశిక్ష

నిర్బంధమొనర్చుట

కలనలు అమెరికా ఉపపాదన

లండను, ఏప్రెలు 18:—

సైనికశిక్షను నిర్బంధమొనర్చవలయుననియు ఆయుధసామగ్రి ధనము వీటిపై ప్రభుత్వమువారికి సంపూర్ణాధికారము లుండవలయుననియు కామన్సుసభలో ఒక తీర్మానము ఉపపాదింప కాలనలు అమెలిగారు నోటీసు ఇచ్చిరి. ఆ ఉపపాదనను జస్టిస్‌పూపరు, సర్ ఎడ్వర్డ్‌గ్రిగ్, సర్ బోన్ వార్డులామిల్టు, ప్లేన్ కిడ్ గార్లు ప్రభుత్వ పక్షమునకుచేరినవారు బాగా పు. 50 మంది బలపరచుచున్నారు. [రూటరు]

బ్రిటను కొత్తబాధ్యతలు

ఆయుధసామగ్రి ఉత్పత్తిని అధికము చేయుటకై ఏర్పాటులు

కామన్సుసభలో ప్రధాని ప్రకటన

లండను, ఏప్రిలు 18:—

కొన్నిరాజ్యముల స్వాతంత్ర్యమును సంరక్షించుటకు బ్రిటిష్‌ప్రభుత్వమువా రొసగిన అభయమువల్ల ఏర్పడిన క్రొత్తబాధ్యతలను నిర్వర్తించుటకై బ్రిటిషుప్రభుత్వమువా రొసగిన అభయమువల్ల ఏర్పడిన కొత్తబాధ్యతలను నిర్వర్తించుటకై బ్రిటిష్‌ప్రభుత్వమువారు ఎట్టిఏర్పాటులు గావించిరని నేటిదినము కామన్సుసభలో ఒక సభ్యుడు అడిగినప్రశ్నకు ప్రత్యుత్తరమిచ్చిన ప్రధాని ఛేంబర్లినుగారిట్లుచెప్పిరి :—

అంతర్జాతీయ రాజకీయముల పరిణామమును దృష్టియందుంచుకొని బ్రిటనుకు ఏర్పడిన కొత్త బాధ్యతలను నిర్వర్తించుటకు తగిన ఆయుధబలమును జతపరచుటకై ఎక్కువ ఆయుధసామగ్రిని త్వరితముగ ఉత్పత్తిచేయుటకై ప్రభుత్వమువారు ఏర్పాటులు గావించుచున్నారు.

సప్లైలకై ఒకప్రత్యేకమంత్రిని నియమించవలయునను సూచనకు ప్రత్యుత్తమిచ్చుచు ఈవిషయమై ప్రభుత్వమువారు త్వరలోనే ఒకప్రకటన గావించెదరని ప్రధాని చెప్పెను.

ఇతరరాజ్యములతో సంప్రదింపులు

బ్రిటిష్ ప్రభుత్వమువారు ఇతర రాజ్యములతో జరుపుచున్న సంప్రదింపులు ఏస్థితియందున్నవని ఒకసభ్యుడు అడిగినప్రశ్నకు ప్రత్యుత్తరమిచ్చుచు ఛేంబర్లినుగారిట్లు చెప్పిరి:—

హాలండు, స్విట్జర్లాండు, డెన్మార్కు ప్రభుత్వములకు ప్రభుత్వమువా రెట్టిహామీ ఇవ్వలేదు. కాని యీ రాజ్యముల స్వాతంత్ర్యసంరక్షణ బ్రిటనుకు అవసరమను విషయమును బ్రిటిష్‌ప్రభుత్వమువారు గ్రహించియున్నారని సభవారికి సంతోషగవలెను. దౌర్జన్యమును ప్రతిఘటించువిషయమై వివిధరాజ్యముల సహకారముపొందుటకు బ్రిటిషుప్రభుత్వమువారు రషియాతోను మరికొన్నిరాజ్యములతోను సంప్రదింపులు జరుపుచున్నారు. కాని ఈనెల 13వ తేదిన నేనుగావించిన ప్రకటనయందు తెలిపిన విషయములకన్న ఎక్కువ విషయములను తెలుపుటకు ఇంకను సమయమురాలేదు.

రూజ్‌వాల్టు సందేశము

శాంతిస్థాపనకై రూజ్‌వాల్టుగావించిన గొప్ప ప్రయత్నము బ్రిటిషు ప్రభుత్వమువారికి సంతోషము కలుగజేసినదని సభవారికి తెలుపుటకు ఈ అవకాశ ముపయోగించుకొనినట్లు ఛేంబర్లినుగారు చెప్పగనే సభ్యులందరు దీర్ఘముగ కరతాళధ్వనులు గావించిరి.

డిపెన్సుస్కీము కమీషనర్లు నియామకము

సివిలు డిపెన్సుస్కీము ననుసరించి ఈ దినము పేర్కొనబడినవారు ఆయాప్రదేశములను రక్షిలను కమీషనర్లుగ నియమింపబడిరని నేటిదినము కామన్సుసభలో సర్ జాన్ ఆండర్సనుగారు ప్రకటించిరి.

లండను ప్రాంత్యము:—సర్ అర్నెస్టునవర్సు అడ్మిరలు సర్ ఎడ్వర్డు ఇవాన్సుగారు.

ఈశాన్యప్రాంత్యము.—హాలైబ్ ప్రభువు.

దక్షిణప్రాంత్యము:—హరాల్డు బట్లరుగారు.

నాయవ్యప్రాంత్యము:— సర్ వారను ఫిషర్ గారు.

ఉత్తర మధ్యజిల్లాలు:—ట్రింటు ప్రభువు గారు.

మధ్యజిల్లాలు:—డడ్లి ప్రభువు.

ఆగ్నేయ ప్రాంత్యము:—సర్ ఆంథోనీ డుగిడ్జిస్ గారు.

ఉత్తరప్రాంత్యము:—సర్ హ్యాజ్ ఎలైస్ గారు.

నైరుతిప్రాంత్యము:—సర్ ఆర్థరులాంబర్టు, వేల్సు:—పోర్టరు ప్రభువు.

స్కాట్లండు:—సర్ థామస్ జాన్సను, స్కాటు హోమరులు టి. యం. కూపరుగార్లు.

శాంతిసమయములందు కమీషనర్లకు జీతమివ్వబడదని సర్ జాకా ఆండర్సనుగారు ప్రకటించిరి.

బ్రెన్‌తుపాకులసప్లై

బ్రెన్‌తుపాకులసప్లైవిషయమై ఒకసభ్యుడు అడిగినప్రశ్నకు ప్రత్యుత్తరమిచ్చుచు నేడు కామన్సుసభలో యుద్ధశాఖామంత్రి హోరుబెలిషాగారిట్లు చెప్పిరి:-

బ్రెన్‌తుపాకులఉత్పత్తి అధికము చేయబడుచున్నది. కెనడ, ఆస్ట్రేలియా, ఆఫ్రికా, ఇండియా దేశములలో ఆయుధాలను ఉత్పత్తిచేయుటకు ఫ్యాక్టరీలను నిర్మింప ఆలోచనలుజరుగుచున్నవి. ఇండియా బర్మాదేశములందుతప్ప మిగతదేశములందలి పదాతిదళములకు బ్రెన్‌తుపాకులసప్లై యుద్ధసమయమున తగినంతగ నున్నది. (రూటరు)

యుద్ధమువల్ల

జపానుబలము క్షీణించును

మార్షలు చియంగుకేషేక్ ప్రకటన

చంగకింగు, ఏప్రెలు 18:—.

ఒకపత్రికాప్రతినిధి సందర్శింప మార్షలు చియంగుకేషేకుగారి క్రింది అభిప్రాయములను తెలిపిరి:—

దూరప్రాచ్యమున త్వరలో శాంతి యేర్పడుటకు అనుకూలమగు సూచనలు కనుపడుటలేదు. తుదివరకు చైనావారు జపానును ప్రతిఘటింప సంకల్పించుకొని యున్నారు. ఈయుద్ధమువల్ల జపానుబలము ప్రతిక్షణ నానాటికి క్షీణించిపోవును. యుద్ధభారము భరించలేనిస్థితి జపానుకు రాకతప్పదు.

బెల్జియంలో నూతన మంత్రివర్గము

బ్రూసెల్సు, యేప్రెలు 18:—

పోషియలిస్టుపక్షమువారు మంత్రివర్గమునందు చేరుటకు అంగీకరింపనందున కొతలికులిబరలు పక్షములప్రతినిధులతో పీర్లాట్‌గారు నూతన మంత్రివర్గము నేర్పరచిరి.

యునైటెడ్ ఆస్ట్రేలియాపార్టీ నాయకుని ఎన్నిక

కానబెర, యేప్రెలు 18:—

అటర్నిజెనరలుగ పనిచేసిన ఆర్. జి. మెంజిస్‌గారు యునైటెడ్ ఆస్ట్రేలియా పార్టీ నాయకులుగ ఎన్నుకొబడిరి. మరణించిన లయన్సుగారి స్థానమున వక ప్రధానమంత్రిగ నియమింపబడుదురని తెలియుచున్నది. యుద్ధసమయమున ప్రధానమంత్రిగ నుండిన హ్యూజెస్ గారిని వీరు పార్లమెంటు ఎన్నికలయందు ఓడించియుండిరి. (రూటరు)

చైనాయుద్ధము

జపానుసేనలవిజయము

టోకియో, ఏప్రిలు 18:—

జపానుసేనలు కియంగసి రాష్ట్రపు ప్రధాన నగరమగు నాన్‌చంగకు ఆగ్నేయపు దిక్కున 25 మైళ్లదూరమునున్న పుట్టిన్వా నగరమును స్వాధీనపరచుకొనిరని వార్త వచ్చినది. యంగటుజినదికి దక్షిణమున జపాను సేనలు దండయాత్ర జరుపగ్రుగ సాగించుచున్నవనియు 5 మొదలు 13 తేదిలోగ జరిగిన పోరాటములందు 350 మంది చైనా సైనికులు మరణించిరనియు 150 మంది ఖైదీలుగ పట్టుబడిరనియు అధికార ప్రకటన గావింపబడినది.

క్యూలింగు జపాను వశమగుట

టోకియో, ఏప్రెలు 18:—

కుకియాంగుసరిహద్దున నున్న కూలింగునగరము జపానుసేనలవశమైనట్లు ఒక అధికార ప్రకటన గావింపబడినది. ఒక సంవత్సరమునుండి చైనాసేనలు ఈనగరము శత్రువులవశముకాకుండ పోరాడుచుండిరి.

హిట్లరుబర్లినుచేరుట

బర్లిను, ఏప్రెల్ 18:—

నేటిదినము హిట్లరు, ప్రిన్సుమార్షలుగోరింగారు బర్లినుచేరిరి.

షాంగేలో జపానువారి దురంతములు

ఒకరషియావిద్యార్థిని అనుభవములు

కొళంబో, ఏప్రిల్ 18:—

వీరప్రాంకో పెప్ అను 23 సంవత్సరముల వయస్సుగల రషియా కన్య నేడుషాంగేనుండి కొంటిపర్డిస్టీమురులో కొళంబోచేరినది. ఈమె నివాసస్థానము షాంగేనగరము. చదువుకొనుటకై రోముకువెళ్లుచున్నది. షాంగేలో యుద్ధానుభవములను గురించి ఆమె ఇట్లు చెప్పెను:—

షాంగేపై జపానువైమానికులు ఎన్నియోపర్యాయములు బాంబులను వేసిరి. నేనొక పర్యాయము స్నానపుగదిలో స్నానముచేయుచుండగ ఒక బాంబు ఇంటి వసారాలోపడెను. ఇల్లంతయు ధ్వంసమయ్యెను. నేను అదరబదర ఉడుపులను ధరించి తప్పించుకొని వీధిలోనికి వచ్చితిని. మరుసటిదినమే నేనొక నాటకశాల ప్రవేశించుచుండ బాంబులు ప్రయోగము ప్రారంభమయ్యెను. పెక్కు బాంబులు నగరముపై నెదచల్లబడెను. నాకు ఆనతి దూరమునందున్న ఒక చైనావిద్యార్థి ఒకబాంబు పేలుటవల్ల నామరూపములు లేకపోయెను. ఈదృశ్యమును చూచి నేను మూర్ఛపోతిని.

ఒకదినము జపానుసైనికులు బాయొనెట్లతో షాంగే ప్రవేశించిరి. ఒకసైనికుడు బాయొనెటుతో నన్ను పొడిచెను. వైద్యశాలలో కొన్ని నెలల కాలము నేను చికిత్స పొందితిని." (రూటరు)

పనామా కెనాల్ అభివృద్ధి

వాషింగటను, ఏప్రెలు 18:—

పెనామా కెనాలును అభివృద్ధి చేయుటకు 2770 లక్షల డాలర్లు వ్యయమును మంజూరుచేయుచు ప్రభుత్వమువారు తయారుచేసిన బిల్లు అమెరికా ప్రతినిధులసభ, వర్తక నావిక స్థాయి సంఘమువారు ఆమోదించిరి. (రూటరు)

టర్కీకి జర్మనీ రాయబారి

బర్లిను, ఏప్రెలు 18:—

అంకోలో జర్మనీ రాయబారిగ హర్‌పోన్ పేపనుగారు నియమింపబడిరని ఒక అధికార ప్రకటన గావింపబడినది. [రూటరు]

కాంగ్రెసు కార్యసంఘసభ

తీర్మానాలు

కాంగ్రెసు నాయకులలో సామరస్యం అత్యవసరం

రవీంద్రనాథు, ఆచార్య రేగార్లు మహాత్మునకు తంతివార్తల నంపుట

కలకత్తా, ఏప్రిలు 18:—

"మీరు వెంటనే సుభాషుచంద్రబోసుగారిని కలుసుకొని కాంగ్రెసువారిలో సామరస్యం కలిగించకపోతే మిక్కిలి ప్రమాదకరమైనస్థితి ఏర్పడుతుంది. దీనినిసరించి నేను బోసుగారికికూడా వ్రాశాను"అని రవీంద్రనాథుగారు మహాత్మునకు తంతి నంపారు.

ఆచార్య రేగారు మహాత్మునకు బోసుగారికి తంతులనుపంపుట

"కలకత్తాలో యీనెల 19 వ తేదీని భారత కాంగ్రెసుసంఘసభ జరుగుతుందిగనక యీలోగానే మీరు కలకత్తా వచ్చి బోసుగారితో స్వయంగామాట్లాడి కాంగ్రెసువారిలో సామరస్యమును కలిగించవలెను. ప్రస్తుతం ప్రపంచపరిస్థితులు చాలా విషమంగావున్నాయి. ఇప్పుడు మీరు వుపేక్షచేస్తే మనదేశానికి మహాదోషప్రదస్థితి కలుగుతుందనే ఆందోళనం నాకు చాలా హెచ్చుగావుంది." అని ఆచార్య ప్రఫుల్లచంద్రరాయిగారు గాంధిమహాత్మునకు తంతినిచ్చారు.

"మీరు గాంధిమహాత్మునితో మాట్లాడకుండా భారతకాంగ్రెసు కార్యసంఘసభ్యులను నియమించవద్దని నేను మనఃపూర్వకముగా మిమ్ములను కోరుతున్నాను. ప్రస్తుతప్రపంచపరిస్థితులు చాలా విషమంగా వున్నాయి. ఇప్పుడు మీరూ మహాత్ముడు కలసి మాట్లాడి కాంగ్రెసువారిలో సామరస్యం కలిగించకపోతే ఇండియాకు వంగరాష్ట్రానికి దారుణమైన విపత్తు కలుగుతుంది." అని ఆచార్య రేగారు బోసుగారికి తంతిని పంపారు.

రవీంద్రనాథుగారితో సంభాషణ

"త్రిపురి కాంగ్రెసు మహాసభ జరిగినపిమ్మట యేర్పడ్డ పరిస్థితులవల్ల నా మనసులో వ్యాకులం చాలా అధికమయింది. కాంగ్రెసువారిలో ఐకమత్యం లేకుండా పోతోంది. మహాత్ముడూ బోసుగారు కలసి మాట్లాడి యీ దుస్థితిని తొలగించాలని వారి కిద్దరికీ నేను తంతివార్తలను పంపాను. ఈ వివాద వ్యక్తిసంబంధమైన చైనా రాజకీయ సంబంధమైనా, మనస్తాపాలను తొలగించడానికి వీలున్నా లేకపోయినా, యేపార్టీవారు గాని రాజకీయాధికారమును వుపయోగించడంవల్ల యీ దుస్థితి తొలగదని నేను నిర్ధారణగా చెప్పగలను. ప్రస్తుత స్థితిలో ఐకమత్యం అత్యవసరం అనే విషయమును మరచిపోవడం మిక్కిలిపొసిగిరం. మన మింకా మజిలీలలోనే వున్నాం గాని, గమ్యస్థానం చేరలేదు. మనకు ముఖ్యంగా కావలసిన వాటిలో వక్కటి కూడా మనకు లభించలేదు. ఇటువంటి స్థితిలో యీలాగు పరస్పరవిరోధాలు కలగడానికి ఎంతటి బలవత్తర కారణాలు కలిగినాయి! విరోధులు తొలగడానికి నీతిధర్మాల పీఠిట రెండు పార్టీలవారిని హెచ్చరించడంతప్ప నాకు మరే సాధనము కనపడడంలేదు. ప్రస్తుతస్థితిలో ఐకమత్యంకంటె ముఖ్యమైనది మరేదీలేదు. ఐకమత్యాన్ని భంగపరచడానికి పరస్పర అవిశ్వాసమూ ఒకరిమీద ఒకరు నేరాలను మోపడమూ యిరెండే ముఖ్యకారణాలు. మహాకార్య సిద్ధికోసం అల్పవిషయాలను మరచిపోవలసిందని భారతీయుల నందరిని నేను ప్రార్థిస్తున్నాను. నిరర్థకమైన పరస్పర నిందలతో అమూల్యమైన కాలఘంతా వ్యర్థమయి పోయింది.

మహాత్ముడే నాయకత్వం వహించాలి

ఇపుడు జాతీయవాదులందరూ యేకీభవించాలి. గాంధిమహాత్ముడే నాయకత్వం వహించాలి. ఇపుడు మనకలభించిన గొప్ప అవకాశమును పూర్తిగా వుపయోగించుకోవాలి" అని రవీంద్రనాథుగారు అ. ప్రె. విలేఖరితో చెప్పారు.

భారతకాంగ్రెసు సంఘసభలో సత్యమూర్తిగారి తీర్మానం

"కాంగ్రెసు మంత్రివర్గాలు ఏర్పడినరాష్ట్రాలలో ముస్లిములకు చాలాబాధలు కలుగుతున్నాయని ముస్లింలీగునాయకులు చాలమంది కాంగ్రెసు మంత్రులమీద నిందలను మోపుచున్నారు గాన అన్నిరాష్ట్రాల కాంగ్రెసు మంత్రివర్గాలవారును, కలసి యీనిందలన్ని అసత్యములని స్పష్టంగా తెలుపుకూ నెంటనే ఒకప్రకటనను చెయ్యవలెను. ఆప్రకటనలో ప్రతినిందకూ ప్రత్యేకంగా సవివరంగా సుజవాబు లుండవలెను. హిందువులమీదనూ కాంగ్రెసు మీదనూ ముస్లిములకు ద్వేషంకలిగించడానికే ముస్లింనాయకులు యీలాటి అసత్యప్రకటనలను చేస్తున్నారని సభోత్తుకంగా తెలుపవలెను. ఈ ప్రకటనను అన్నిభాషలలోను కోట్లకొలది ప్రతులు అచ్చువేయించి అన్నిరాష్ట్రాలలోను ప్రతి వ్యక్తికీ లేకుండా అని అందేలాగు చేయవలెను.

మతాలనుబట్టి రాష్ట్రాలను విభజించవలెనని కొందరు ముస్లిమునాయకులు ప్రకటించారు. అహింసా సిద్ధాంతమును భంగపరచకుండాను శక్తివంచనలేకుండాను యీ ప్రకటనను దేశీయులందరుకూడా ఖండించవలెను. ప్రత్యేక నియోజకవర్గాలు తొలగిపోతే యీపని చాలాబాగా జరుగుతుంది.

ఈసారి భారతఅసెంబ్లీలో కొంతమంది ముస్లిమునాయకులు చేసిన ప్రసంగములు ముఖ్యముగా రమింపదగినవిగా వున్నాయి. చదువురాని అనాగరకప్రజలు వీటిని యిరుగుముఖతా వింటేవారిలో అత్యధికమైన ఉద్రేకంకలిగి నారు దౌర్జన్యం చేసేలాగ ప్రోత్సాహ పరుచుటకు తగిన వాక్యాలు వీళ్ళుపన్యాసాలలో చాలావున్నాయి.

"హాక్కాలువిప్పేసి యుద్ధంచెయ్యండి"

"ప్రాణంపోయిందాకా పోరాడండి"

"ఇండియాను జయించడంలో మన పూర్వులు చేసిన ఘనకార్యాలను జ్ఞాపకానికి తెచ్చుకోండి"

ఈలాటి వాక్యాలను ముస్లిమునాయకులు విస్తారంగా వాడుతూవుండడంవల్ల దేశంలో చాలాచోట్ల మతకలహాలు చాలా అధికమయినాయి.

"కాంగ్రెసుమంత్రివర్గాలేర్పడ్డ రాష్ట్రాలలో ముస్లిములకు ప్రభుత్వంవా రేలాటి యిబ్బందులూ కలిగించడంలేదు."

అని కాంగ్రెసువారు నిరంతరం ప్రకటిస్తూనే వున్నారు. కాని,

"న్యాయశాసనాలు వ్యక్తుల ఆధిక్యతను లెక్కచెయ్యవు. గొప్పవారనబడేవారు తమ బాధ్యతను సరిగా గుర్తించి సరిగా నడుచుకుంటూ వున్నంతకాలమే న్యాయశాసనాలు వారిదోలికి రావు అనేవిషయమును మహానాయకు లనబడే వారందరూకూడా బాగా తెలుసుకోగలిగేలాగు లాఆర్డరులను అమలులో పెట్టాలి."

అనే సూత్రాన్ని అనుసరించవలెనని- ముస్లిము నాయకులు ఎల్లప్పుడూకూడా ఘోషిస్తూనే వున్నారు.

"మతాలనుబట్టి దేశాన్ని విడదీయవలెనని కోరడానికి ముస్లిములకు అధికారం వుంది."

అని ముస్లిమునాయకులు కొందరంటున్నారు. ఇది మిక్కిలి అసంగతమూ హానికరమూ అయిన వాదము. ప్రత్యేకనియోజకవర్గాలను తొలగించకపోవడంవల్ల ప్రజాపరిపాలనానికి మాత్రమే కాకుండా శాంతియుతమైన పరిపాలనకు కూడా భంగంకలుగుతోంది. కాబట్టి రాష్ట్రాలలో అల్పసంఖ్యాక సంఘాల అనుమతితో వీలైనంతవరకు సమష్టి నియోజకవర్గాలను యేర్పరచాలి. న్యాయంగాను అవుదార్యంతోను అల్పసంఖ్యాక సంఘాలవారికి కొన్నిస్థానాలను ప్రత్యేకించవలెను.

మనదేశంలో హిందువులు ముస్లిములుకూడా మతకలహాలను వృద్ధినొందిస్తున్నారు. కాని ఒక్క ముస్లిములుమాత్రమే వీటిని వృద్ధినొందించడం లేదు. కాబట్టి శాంతియుత సర్వజనపరిపాలనం యేర్పడవలెనని కోరేవారందరూ దౌర్జన్యమును ప్రోత్సాహపరిచేవారి నందరిని వారేమతంవారైనాసరే విధిగా ప్రతిఘటించవలెను.

తమ బాధ్యతను తెలుసుకోగల విఖ్యాత ముస్లింనాయకులున్నూ విఖ్యాత హిందూనాయకులున్నూ కలసి ఆలోచించి రెండు మతాలవారికి ఐకమత్యమును కలిగించవలెను. ఆలాగు చేస్తే పూర్వస్వరాజ్యం వెంటనే తప్పకుండా వస్తుంది. దీనినిసరించి నేను కలకత్తాలో భారత కాంగ్రెసు సంఘసభలో ఒక తీర్మానమును ఉపపాదిస్తానని సత్యమూర్తిగారు చెప్పారు.

సర్దారు శార్దూలసింగుగారి తీర్మానం

"భారత శాసనసభకు (అసెంబ్లీ)ప్రజలచేఎన్నుకొనబడ్డసభ్యులు టారిపుబిల్లును తిరస్కరించినప్పటికి గవర్నరుజనరలు దానిని సర్టిఫయిచేసి అమలులో పెట్టాడుగనుక వీలైనంతవరకు భారతీయులందరూ బ్రిటనునుంచి యిండియాకువచ్చే సరుకులను బహిష్కరించవలెను. బ్రిటిషు సరుకుల బహిష్కరణం బాగుగా కొనసాగుటకు కాంగ్రెసురాష్ట్రాల ప్రభుత్వంవారున్నూ కాంగ్రెసుసంఘాలవారున్నూ శక్తివంచనలేకుండా పనిచెయ్యవలెను" అనే తీర్మానమును భారత కాంగ్రెసుసంఘసభలో వుపపాదిస్తానని లాహోరునుంచి సర్దారు శార్దూలసింగుగారు వ్రాశారు.

హకీలానూరుద్దీను బిహారీగారి తీర్మానం

"కాంగ్రెసుమంత్రివర్గాలు యేర్పడ్డ రాష్ట్రాలలో ప్రభుత్వంవారు ఎన్నికలసమయంలో ప్రజలకుచేసిన వాగ్దానములను యింకా నెరవేర్చలేదు అని కొందరు మతగురభీమానులు ప్రజలలో దురభిప్రాయమును కలిగించడానికి గట్టిప్రచారం చేస్తున్నారుగనక వీరిప్రచారం వట్టిఅబద్ధమని స్థిరపరచడానికి కాంగ్రెసుమంత్రివర్గాల పరిపాలనను గురించి విచారణచెయ్యడానికివల్ల భాయిపటేలు, రాజేంద్రప్రసాదు, నరేంద్రదేవు, అమరపుగార్లను ఒకసంఘంగా యేర్పరచవలెను. ఆసంఘం నన్ను కూడా వకసభ్యునిగా చేర్చవలెను" అనేతీర్మానమును వుపపాదిస్తానని ఢిల్లీనుంచి ప్రొఫెసరు హకీలానా నూరుద్దీను బిహారీగారు వ్రాశారు. (అ. ప్రె.)

బొంబాయి ముస్లిమ్ లీగుసభ

షోలాపూరులో మే 6, 7 తారీఖులలో జరుగును

న్యూ ఢిల్లీ, ఏప్రిలు 18:—

బొంబాయి ప్రెసిడెన్సీ ముస్లింలీగు రాజకీయ సభ షోలాపూరులో మే 6, 7 తారీఖులలో జరుగును. పంజాబుప్రధాని సర్ సికందర్ హయాత్ ఖానుగారు అధ్యక్షత వహింతురు. అ॥ భా॥ ముస్లిమ్‌లీగు వర్కింగ్ కమిటీసభగూడ ఆసమయమున షోలాపూరులో జరుగునని తెలియుచున్నది. (అ. ప్రె.)

రాజకోట సంస్థానం

చిక్కులు వెరుగుచుండుట

ఏడుగురిలోను 6 గురు సంస్థాన ప్రజలు కారని రాజుగారు వ్రాయుట

ప్రధాన న్యాయమూర్తి తీర్పుచెప్పిం బాకా సంస్కరణాలసంఘం పనిని ప్రారంభించకూడదని గిరాసియా సంఘంవారు వ్రాయుట.

రాజకోట, ఏప్రిల్ 18:—

"మీరు 15 వ తేదివ్రాసినవుత్తరం చేరింది. దీనిలో మీరు సూచించిన యేడుగురిలోను ఆర్గురు యీ సంస్థానం పౌరులు కారని మాన్యాయవాది చెప్పాడు. వారిలో బాచరువాలా వడెరుగారొక్కరే యీ సంస్థానం పౌరుడు. తక్కిన వారుకూడా యీ సంస్థానం పౌరులే అని సూచించడానికి తగిన కారణాలను మీరు తెలుపగోరుతాను. ఈ సంఘంలో ముస్లిములు భాయిలు హరిజనులు యీ మూడు సంఘాలవారి ప్రతినిధులు వుండాలని నేను వ్రాసినా మీరు వారిపేర్లు మీ జాబితాలో చేర్చనందుకు నేను చాలా విచారిస్తున్నాను." అని రాజుగారు మహాత్మునకు వ్రాశారు.

గిరాసియా సంఘంవారి లేఖ

"సంస్కరణాల సంఘంలో మా ప్రతినిధి వుండడమును గురించిన వివాదమును భారత ప్రధాన న్యాయమూర్తి పరిష్కరించేవరకు సంస్కరణముల సంఘంవారు పనిని ప్రారంభించగూడదు."

అని గిరాసియా సంఘమువారు మహాత్మునకు వ్రాశారు. దీనికి అసమ్మతిని తెలుపుతూ మహాత్ముడు మళ్లీ వారికి వ్రాశాడు.

హరిజన నాయకుడు

డాక్టరు అంబేత్కరుగారి రాక

డాక్టరు అంబేత్కరుగారు యీవాళ యిక్కడికివచ్చారు. రాజుగారితో యీ వాళ రాత్రిమాట్లాడారు. రేపుమహాత్మునితో మాట్లాడుతారు.

జిన్నాగారి ప్రకటన

ముస్లిముల ప్రతినిధులూ, భాయిలుల ప్రతినిధులూ మళ్లీరాజుగారితో మాట్లాడారు.

"రాజకోటసంస్థానములో రాజ్యాంగవిధానమును నిర్ణయించడానికి యేర్పరచబడే సంఘములో ముస్లిముల ప్రతినిధులుకూడా తాను ఆజ్ఞాపించిన ప్రకారమే వోటు చెయ్యాలి గాని స్వతంత్రంగా వోటుచెయ్యగూడదు. ఈమరతులకు అంగీకరిస్తే ముస్లిముల ప్రతినిధులు చేర్లనుకూడా తనజాబితాలో చేరస్తాననిన్నీ లేకపోతే చేర్చననిన్నీ గాంధిగారు ముస్లిముల ప్రతినిధులతో చెప్పారని నాకు రూఢిగా తెలిసింది. ఆత్మగౌరవముకలవారెవరూ యీమరతుకు అంగీకరించడానికి వీల్లేదు. ఆసంఘములోపరిషత్తుకు మెజారిటీవుండితీరాలని మహాత్ముడు పట్టుపట్టాడు. పరిషత్తు ప్రజలకందరికీ ప్రతినిధికాదు. పరిషత్తుపారు మాత్రమే దేశాభిమానులనడము అనుచితం. ముస్లిములకు దేశాభిమానంలేదని దానివలన సూచితమవుతున్నది. గాంధిగా రీలాగు పట్టుపట్టడం గొప్పతప్పిదంగనుక రాజకోట ముస్లిములందరూ యీసంఘమును బహిష్కరించవలెను. ఇది ప్రజలప్రతిధి సంఘమని రాజుగారు అంగీకరించగూడదు. ముందు జరుగవలసిన పనిని గూర్చి ముస్లిములందరూ బాగుగా ఆలోచించాలి. భాయిలు విచారణ నిమిత్తం ప్రయత్నిస్తున్నందుకు నేను వారి నభినందిస్తున్నాను. రాజకోట ముస్లిములలో అధికమైన యేకీభావం వున్నందుకు నేను వారి నభినందిస్తున్నాను. వారికి భారత ముస్లింలీగువారు శక్తివంచన లేకుండా సహాయం చేస్తారని ఎం. ఏ. జిన్నాగారు ప్రకటించారు. (అ. ప్రె)

హరిజన నాయకుడు

రా॥ బా॥ ఎం. సి. రాజాగారి ప్రకటన

"రాజకోట సంస్కరణాల సంఘం హరిజనుల ప్రతినిధిని నియమించడానికి గాంధిగారు అంగీకరించలేదు. గాంధిగారు సూచించిన సవర్ణ ప్రతినిధులే హరిజనుల హక్కులను కూడా కాపాడుతారని గాంధిగారు చెప్పారు. వారాలాగు చెయ్యరని అనుభవంవల్ల హరిజనుల కందరికీ బాగా తెలిసేవుంది. హరిజనుల కష్టనిష్టురాలను సవర్ణులు తెలుసుకోవడం సాధ్యంకాదు. కాబట్టి యీ సంఘంలో హరిజనుల ప్రతినిధి ముఖ్యంగా వుండాలి. ఇది చాలా ముఖ్యమైన సంఘం. రాజుగారు వక హరిజన సభ్యుని నియమించాలి అని నేనిదివరకే రాజుగారికిన్నీ గాంధిగారికిన్నీ తంతివార్తలను పంపాను. మదరాసులో రావుబహదరు ఎం. సి. రాజా. ఎం.ఎల్.ఏ. గారు(భారత హరిజన సంఘాధ్యక్షుడు) యీవాళ (18-4-39) నాకు తెలియజేశారు. (అ. ప్రె)

సహకారోద్యమ నూత్న వికాసం

కో-ఆపరేటివు సొసైటీలవల్ల రైతులలో మితవ్యయము వృద్ధియగుటలేదు

కో-ఆపరేటివు డిపార్టుమెంటు విచారణకమిటీ పని ప్రారంభించుట

గౌ॥ వి. వి. గిరిగారి ప్రారంభోపన్యాసము

మద్రాసు, ఏప్రిల్ 18:—

మద్రాసు రాజధానిలోని కో-ఆపరేటివు డిపార్టుమెంటు ఏర్పాటుగా పనిచేయుచున్న తీరు పరిశీలించుటకును దానిలోని లోపములను నిర్ణయించి ఆలోపములను సవరించి సంస్కరించుటకు సాధనోపాయములను సూచించుటకు ఒక కమిటీ నియమింపబడెను. సర్ టి. విజయరాఘవాచారిగారు యీకమిటీకి అధ్యక్షులుగా నియమించబడిరి. ఈక్రిందివారు కమిటీ సభ్యులుగా నియమింపబడిరి. టి. ఏ. రామలింగచెట్టియారుగారు, అబ్దుల్‌రహీమానుఖాను సాహెబుగారు కే. భాష్యంగారు, కళా వెంకటరావుగారు, ఎన్. సత్యనారాయణగారు, కరుణాకరమీనవుగారు, వి. కూర్మయ్యగారు, యం. శివరావుగారు, జె. మణ్యుగంపిళ్లిగారు, ఆర్. సూర్యనారాయణరావుగారు, రావు బహదూర్ యం. గిరియప్పగారు, దివాన్ బహదూర్ కే. వైదేహిభామిని మొదలియారుగారు, డాక్టరు పి. జె. థామస్‌గారు, డాక్టరు పట్టాభిసీతారామయ్యగారు, యస్. ఏ. వెంకట్రామన్ ఐ. సి. యస్ గారు (కో ఆపరేటివు సొసైటీల రిజిస్ట్రారుగారు) కే. సుబ్రహ్మణ్యంగారు (కమిటీ కార్యదర్శి).

వ్యవసాయశాఖా కార్యదర్శియగు పి. హైచ్. రామరెడ్డిగారుకూడా సభకు హాజరైరి.

కమిటీ సభ్యులు తమ విచారణ కార్యక్రమమును చీపాకలోనున్న కో ఆపరేటివు సొసైటీల రిజిస్ట్రారువారి కార్యాలయమున నేడు ప్రారంభించిరి. ఈసందర్భమున కో ఆపరేటివు డిపార్టుమెంటుకు మంత్రియైన వి. వి. గిరిగారు వారి సమావేశమును ఉపక్రమించుచు ఇట్లు చెప్పిరి:—

వి. వి. గిరిగారి యుపన్యాసము

గ్రామాలను వృద్ధిలోనికి తెచ్చుటకు సహకార సంఘములు చాలా ముఖ్యమైన సాధనములు. గ్రామస్థుల ఆర్థికదురవస్థలను కో ఆపరేటివు సొసైటీలద్వారా తొలగింపవలసియున్నది.

1927 సం॥లో మాక్లాగనుకమిటీ నియమింపబడెను. ఆ కమిటియొక్క సలహాలు పీలైనంత వరకు అమలుపరచబడెను. కాని అప్పటినుండి యిప్పటివరకు కో ఆపరేటివు ఉద్యమమందు అనేకములైన వడిదుడుకులు కలిగెను. సహకారోద్యమము కేవలము ఆర్థికసంబంధమైన ఉద్యమము. అందువల్ల ఇటీవల కలిగిన ఆర్థికమాంద్యమువల్ల కో ఆపరేటివుసొసైటీలుకూడ కొంతవరకు బాధింపబడినవి. పంటలధరలు క్షీణించుటవల్ల సొసైటీలో అప్పుతీసికొన్నరైతులు బాకీలను తీర్చలేకపోయిరి. వారిని మరింత వత్తిడిచేసినయెడల, పూర్తిగా బాకీలు వసూలుకాకుండా ఎక్కడిబాకీలు అక్కడ స్తంభించియుండెడివి.

ఈవిధముగా నూతనపరిస్థితులవల్ల కో ఆపరేటివుసొసైటీలకు యేర్పడిన చిక్కులను తొలగించుటకు సాధనోపాయములను ఆలోచింపవలెను. సహకారోద్యమము క్రొత్తమార్గముల ననుసరింపవలసియున్నది.

గ్రామస్థుల ఋణభారము అమితముగానున్నది. సహకార భూతనఖాబ్యాంకులవల్లకూడ యీ ఋణభారమునకు విమోచనకలుగుటలేదు. ఋణపంచాయితీ బోర్డులుకూడా సుమారొకవిధమగు ఏర్పాటుచేయబడినవి. కాని వీనివల్లకూడా విశేష ప్రయోజనము కలుగుటలేదు. అందువల్ల రైతు ఋణపరిహార చట్టమును మద్రాసులోని కాంగ్రెసు గవర్నమెంటు శాసించెను. ఋణపంచాయితీ సంఘములనుకూడ ప్రతి రెవిన్యూడివిజను కొకటిచొప్పున నెలకొల్పవలసియున్నది. నీలగిరి జిల్లాలోమాత్రం ఏర్పాటు చేయబడలేదు.

ఋణపరిహార చట్టమును అమలుపరచుటవల్లను, ఋణపంచాయితీబోర్డులను అమలుపరచుటవల్లను సహకారసంఘములద్వారా రైతులు అప్పు మొత్తములను తెచ్చుకోవలసినవారసుచున్నారు కనుక, రైతులకు అప్పుల నొసంగుటకును, రైతులకు కావలసిన ఆర్థికావసరములను తీర్చుటకును ఇతర పరపతులు తగ్గింపబడుటవల్ల కో-ఆపరేటివు సొసైటీలను ఋణ తనఖాబ్యాంకులను వృద్ధిచేయవలెను. రైతులకుగల ప్రాతఋణ భారములను తొలగించుటకేగాక, వారి వ్యవసాయపు పనులకుహాడా అప్పులను యివ్వవలసియుండును. ఆవిధంగా ఋణముల వ్యతిరేకాయంవల్ల రైతులకు ఎక్కిన ఫలసాయము లభించునట్లు కో ఆపరేటివు సొసైటీలు తోడ్పడవలెను.

కాని, పంటసరకుల విక్రయసౌకర్యములు రస్తా రవాణాసౌకర్యములు లేనియెడల కేవలము కో ఆపరేటివు సొసైటీలకూలుగావి విశేషప్రయోజనము వైద్యులకు కలుగజాలదనే అభిప్రాయము ఇటీవల కలిగినది.

కో ఆపరేటివు సొసైటీలద్వారా చౌకరేట్లకు అప్పులు పుట్టుచున్నవేగాని, రైతులలో మితవ్యయము పొదుపరితనము వృద్ధికాలేదను అభిప్రాయముకూడా ప్రబలియున్నది.

రైతులకు అప్పుల నిచ్చినంతమాత్రమున రైతుల ఆర్థికదురవస్థలు తొలగిపోజాలవు. రైతుల ఆర్జన ఆదాయం వృద్ధియగు సాధనోపాయములను చూపవలెను. వారిలో మితవ్యయమును వృద్ధిచేయవలెను.

పొదుపరితనము

ప్రజలు దుర్వ్యయములను చేయకుండ తమ సంపాదనను వృద్ధిచేసికొనునట్లుగా ప్రోత్సహించుటకు తగిన ఏర్పాటులు చేయవలసియున్నది. ఈ విషయమై శ్రద్ధ వహించవలెనని గవర్నమెంటువారు కోరుచున్నారు.

గ్రామాలను గ్రామస్థులను ఉద్ధరించుటకు కో ఆపరేటివు సొసైటీలు దివ్యాస్త్రము లనే భావము ఏర్పడియున్నది. కనుక, యీ కో ఆపరేటివు సొసైటీలను అందుకొరకే ఏవిధముగా వినియోగింప, వీలగునో యీ కమిటీ సలహాలు ఇవ్వవలసి యున్నది.

పంటసరకులను లాభపాటిగా అమ్ముటకు తగిన సహకార విక్రయ సంఘములు ఏర్పడవలసియున్నది. వ్యవసాయశాఖవారు వ్యాపారరంగముల అభివృద్ధినిగూర్చి శ్రద్ధవహించుచున్నారు. కనుక వ్యవసాయశాఖవారితో యీ విషయములో కోఆపరేటివు డిపార్టుమెంటు కలిసి పనిచేయవలసి యుండును.

అఖిలభారత పారిశ్రామికప్రణాళిక

యావద్భారతదేశపు పారిశ్రామికాభ్యుదయమునకై ప్రణాళికను తయారు చేయుట కొక ప్లానింగుకమిటీ ఏర్పడియున్నది. ఈ కమిటీవారు పెద్దపెద్ద ఫ్యాక్టరీలను మాత్రమేగాక, చిన్నచిన్న గృహపరిశ్రమలనుకూడ వృద్ధిచేయగోరుచున్నది. ఈచిన్న పరిశ్రమద్వారా గ్రామస్థుల ఆర్జన వృద్ధిచేయవలసి యున్నది.

కనుక గృహపరిశ్రమలను ఏరీతిగా ఎంతవరకు వృద్ధిచేయవిలసునో గవర్నమెంటువారు ముఖ్యముగా యీ కమిటీద్వారా తెలిసికోవలంచి యున్నారు.

పెద్దపెద్ద ప్రయివేటు ఆసాముల పరిశ్రమలను కార్ఖానాలను వృద్ధిచేయుటకొరకై కో ఆపరేటివు సొసైటీలు తోడ్పడుటకు తగిన సూచనలను సలహాలను యిచ్చివప్పటికిని వానిని గవర్నమెంటు ఆమోదింపజాలరు. కో-ఆపరేటివు ఉద్యమమును క్షీణింపజేయగల పద్ధతులను సూచించినను గవర్నమెంటువారు ఆమోదింపజాలరు.

ఇటీవల రిజర్వుబ్యాంకువారు కొన్నిసలహాలొసంగియుండిరి. ఒక్కొక్క కో-ఆపరేటివు సొసైటీ పేక్షు ప్రయోజనములకై పనిచేయుచుండవలెనని రిజర్వుబ్యాంకు సలహా యిచ్చెను. కాని యీవిషయములో అభిప్రాయభేదములు ఏర్పడియున్నవి. కనుక ఆసలహాలలోని అంశములను పరిశీలింపవలసి యున్నది.

కో-ఆపరేటివు సొసైటీల లెక్కల తనిఖీ పద్ధతుల గూర్చియు, సహకారోద్యమ ప్రచార పద్ధతుల గూర్చియు కొన్ని మార్పులు జరుగవలసి యున్నది. ఆ విషయమై కూడ యీ కమిటీ శ్రద్ధ వహింపవలసి యున్నది.

కో-ఆపరేటివు డిపార్టుమెంటు ఏ విధంగా పని చేయుచున్నదో అప్పుడప్పుడు చిరా ఆవిధాలు సరిచూచినట్లుగా లెక్కచూచుచుండవలెను. భూతభవిష్యద్వర్తమాన పరిస్థితులను పరిశీలించుకొనుచుండవలెను.

కో-ఆపరేటివు సొసైటీల న్యాయశాసన నిబంధనలయందు చేయవలసిన మార్పుల గూర్చి గవర్నమెంటువారాలోచించుచున్నారు. సవరణలు చిత్తగుసాయిదా తయారైనది. ఒక సవరణచట్టమును త్వరలోనే ప్రతిపాదించెదరు. ఈ కమిటీ విచారణచేయవలసిన అంశములను ఒక ప్రశ్నావళి రూపమున క్రోడీకరించుట కొక స్పెషలుఆఫీసరును గవర్నమెంటు నియమించెను. సదరు ఆఫీసరు తయారుచేసిన ప్రశ్నావళిలోని అంశములేగాక తదితర అంశములనుకూడ కొన్నింటిని విచారణచేయవలెనని తోచినయెడల యీ కమిటీ ఆ ప్రకారముగా చేయవచ్చును. ఈ కమిటీకి అధ్యక్షులుగా సర్ టి. విజయరాఘవాచారిగారివంటి అనుభవజ్ఞులు లభించుట అదృష్టము. ఆయన ఇందుకు అంగీకరించినందుకు వారికి కృతజ్ఞతా వందనములు.

కమిటీ అధ్యక్షుని ప్రశంస

ఆయన వృద్ధులయ్యును యౌవనోత్సాహంకలవారు. ఆయన యూరోపు అమెరికా సంచారంచేసినవారు. ఆయనకుగల బుద్ధికుశలత, యుక్తి, ప్రజ్ఞ చాలా కొనియాడదగినవి. అటువంటి సరదాగల ప్రముఖుని అధ్యక్షతను మీకమిటీసమావేశములు ఉత్సాహజనకములై యుండగలవు.

సహకారోద్యమమునందు నాయకప్రముఖులయినవారును అర్థికశాస్త్రవేత్తలును, వ్యాపారపారీణులును యీ కమిటీలో మెంబర్లుగా నున్నారు.

ఈకమిటీవారొసంగెడి సలహాలు అన్నిపక్షములవారికిని సమాధానకరములై సహకారోద్యమాదర్శములను ఆర్థికసిద్ధాంతములను ప్రత్యక్ష వ్యాపార ప్రపంచ పరిస్థితులతో సమన్వయింపగలవై శాస్త్రసూత్రములకును, ప్రజావసరములకును అనుగుణముగా నుండదగినవై ఆశయములను అనుభవమును మేళవింపవలెను.

అధ్యక్షుని ప్రత్యుత్తరము

సర్ టి. విజయరాఘవాచారిగారిట్లు ప్రత్యుత్తర మొసంగిరి:—

అనుభవమును ఆశయములను, శాస్త్రసిద్ధాంతములను ప్రజావసరములను అన్నింటిని సమన్వయింపవలెనని గిరిగారు కోరిరి. ఇది యీ కమిటీకి కల్పింపబడిన గొప్పవ్యవహారభార మై యున్నది.

ఈ కమిటీలో గొప్ప అనుభవజ్ఞులైన సహకారవాదులుండుటవల్ల వారు నాకు సహకారులై పనిచేయుదురను ఆశతో నేనీ కమిటీఅధ్యక్షపదవికి అంగీకరించితిని. నాయందు మంత్రులు నెల్లడించిన విశ్వాసమునకు కృతజ్ఞుడను. కమిటీ కార్యక్రమం నిర్ణయింపసాగెను. రేపు ఉదయం 8 గం॥ కమిటీ సమావేశమగును.

తిరగనిచ్చి చూడండి!

నీటి చల్లదనము ఉదకమండలమును కడించును

ఈ "కన్ను" మార్కు ఎలెక్ట్రిక్ ఫ్యాన్

శ్రేష్ఠమైన పనితనము గలది. శబ్దము చేయకను, తడబడకను తిరుగును.

చుట్టును నలవంటి కప్పుంచుటచే ఎట్టి అపాయము గలుగజాలదు.

ఖర్చు తక్కువ-సుఖమధికము

సైజులు 8, 12, 14-16 అంగుళములు.

A. C or D. C.

K. S. SHIVJI & Co.,

BROADWAY — MADRAS.



ఒరిస్సా దేవాదాయముల బిల్లు

గవర్నరువద్దకు పూరిశంకరుల రాయబారము

బిల్లుకు మహంతులప్రాతికూల్యము

పూరీ, ఏప్రిల్ 18:—

ఒరిస్సా శాసనసభలో ప్రభుత్వప్రతిపాదనముపై ఆమోదింపబడి గవర్నరుఆమోదమునకై నేచియున్న హిందూదేవాదాయ, ధర్మదాయముల బిల్లువిషయమై గవర్నరువద్దకు రాయబారము పోవుటకు శ్రీ జగద్గురు శంకరాచార్యులవారు యిచ్చటికి కాశీనుండి దయజేసిరి. శ్రీ జగద్గురువులవారు శంకరమఠమునందున్నారు. ఇచ్చట మహంతులున, వారి న్యాయవాదులును బిల్లుకు ప్రతికూలురై యున్నారు.

ఇది యిట్లుండ, మఠములపరిపాలనకై యితరంకొత్త తీర్మానశాసనము నొకదానిని ప్రభుత్వం వారు రాష్ట్రీయ కాంగ్రెసు కమిటీవారి ప్రోత్సాహముపై చేయనున్నారని తెలియుచున్నది.

(అ. ప్రె)

మౌలానా అబ్దులుకలాం అజదుగారి ఆరోగ్యం

కలకత్తా, ఏప్రిలు 18 :—

"మౌలానా అబ్దులుకలాం అజదుగారి యెడమకాలికి మూడు వారాలనుంచి పారిసు పలాస్త్రిని వేస్తున్నారు. ఆయన యెప్పుడును పరుపుమీద పడుకొనేవుండాలి. కనీసం యింకోమూడు వారాలదాకానైన యీ చికిత్సనే జరుపుతూ వుండాలి. తరువాత ఆరేడు వారాలదాకా ఆకానికి మర్దనాజరగాలి. ఆలాగు చేస్తేగాని మామూలుగా నడవడానికి వీలుండదు. ఆయన శరీరానికి మనసుకుకూడా సంపూర్ణమైన విశ్రాంతివుండాలి. అని డాక్టరులు చెప్పారుగనక వారికెవరూ వుత్తరాలుకూడా వ్రాయవద్దని కోరుకున్నాను." అని మౌలానా అజదుగారి కార్యదర్శి మహమదు అజ్మలు ఖానుగారు ప్రకటించారు. (అ. ప్రె.)

బాబురాజేంద్రప్రసాదు

పాట్నా, ఏప్రిల్ 19:—

బాబురాజేంద్రప్రసాదుగారు మధురప్రసాదు చక్రధర్‌బరణ్‌గారలతో యీఉదయం చప్రా నుండి యిక్కడికివచ్చిరి. (యు. ప్రె.)

రవీంద్రనాథుగారిరాక-అనారోగ్యము

కలకత్తా, ఏప్రిలు 18:—

రవీంద్రనాథుగారు 16 వ తేదీని శాంతినికేతనంనుంచి కలకత్తావచ్చారు. చెలుఘారియాలో ప్రొఫెసరు పి. సి. మహాలనోబిసుగారు తోటలోని బంగళాలో బసచేశారు. ఆయన చాలా అలసినట్లు కనుపించారు. ఈవాళరాత్రి శ్రీ జగన్నాథంసెల్లి అక్కడ 10-12 రోజులువుంటారు. ఆలాగు వైద్యులు సిందని డాక్టర్లు సలహా యిచ్చారు. (అ. ప్రె.)

సర్దారు పటేలుగారు బొంబాయి వచ్చుట

బొంబాయి, ఏప్రిలు 18:—

వల్లభాయిపటేలుగారున్నూ ఆయనకుమార్తె మణిబెనుకన్యగారున్నూ రాజకోటనుంచి విమానంలో యీవాళ సాయంకాలం బొంబాయి వచ్చారు. (అ. ప్రె.)

మద్రాసు రేడియో

(20-4-1939)

మద్రాసు 1.

(వి. యు. యం. 211 మీటర్లు.)

సాయంకాలము :

5-00 గం. శ్రీ టి. యస్. వెంకట్రామశాస్త్రి (గాత్రము)

5-30 గం. కర్నాటిక్ ఆర్కెస్ట్రా.

6-00 గం. శ్రీ కే. గోపాలస్వామినాయుడు (గాత్రము)

6-30 గం. శ్రీ టి. యస్. వెంకట్రామశాస్త్రి (గాత్రము)

7-00 గం. "విశ్వామిత్రమేనక" తమిళనాటకము.

7-15 గం. లయదు గురించి డాక్టర్ డబ్ల్యూ. లక్ష్మణరావుగారిచే తెలుగులో ప్రసంగము.

7-30 గం. శ్రీమతి టి. ఎ. సుందరాంబాళ్ (గాత్రము)

8-15 గం. శ్రీ బి. కే. విశ్వనాథశర్మ (పిడేలు)

9-00 గం. వార్తలు - వాతావరణవిశేషాలు.

9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు.

9-20 గం. ప్రయాణీకుల బంగళా.

9-35 గం- నుండి 10-30 గం. వరకు ముగింపు.

మదరాసు 2.

(60.98 మీటర్లు)

సాయంకాలము :

5-00 గం. నుండి 6-00 గం. వరకు మదరాసు 1 లో వలె.

6-00 గం. లలితాంగి నాటకం గ్రామఫోను పాటలు.

6-25 గం. మార్కెటుధరలు, ప్రకటనలు.

6-30 గం. నుండి 9-35 గం. వరకు మదరాసు 1 లో వలె.

9-35 గం. టి. ఏ. సుందరాంబాళ్ (గాత్రం)

10-00 గం. శ్రీ బి. కే. విశ్వనాథశర్మ (పిడేలు) ముగింపు.

* * *

ఆకాశవాణి, మైసూరు

(20-4-1939)

(70.2 మీటర్లు)

సాయంకాలము :

6-00 గం. వీణ.

6-15 గం. వార్తలు, ప్రకటనలు.

రాత్రి :

7-00 గం. నుండి 7-30 వరకు పిల్లలకై ప్రత్యేక కార్యక్రమము.

8-00 గం. గజేంద్రమోక్షమను కన్నడ నాటకం.

బెంగ్లూరు

(20-4-1939)

(810 మీటర్లు)

సాయంకాలము :

6-00 గం. నుండి 8-00 గం. వరకు శ్రీనివాసరావు ఆర్కెస్ట్రా సంగీతము.

నేటిప్రత్తిధర

బొంబాయి, ఏప్రిల్ 19:—

బొంబాయి ప్రత్తి మార్కెటులో నేటి మధ్యాహ్నము 2.25 గంటకు ప్రత్తిధర లీక్రింది విధముగా నున్నవి:—

బ్రోచ్	ఏప్రిల్ మే (1939)	153-0 0
,,	జూలై-ఆగస్టు	152-14-0
,,	ఏప్రిల్-మే 1940	152-0-0
ఉమ్రా	మే	141-2-0
,,	జూలై	141-2-0
,,	జనవరి 1940	137-0-0
బెంగాలు	మే	114-0-0
,,	జూలై	114-4-0
,,	జనవరి 1940	114-8-0

షియాల ఆందోళన

89 మంది 18 తారీఖున అరెస్టుచేయబడిరి

ప్రధానితో సున్నీల సంభాషణ

లక్నో, ఏప్రిల్ 18:—

టబజ్జో ఆందోళనసందర్భమున నేడు 89 మంది షియాలు అరెస్టుచేయబడిరి. అరెస్టయిన వారిలో బొంబాయినుండి వచ్చిన చొరాలజట్టు కూడ కలదు. సున్నీలు కొన్నిలుభవనముయొక్క ప్రదర్శనమునగాంచి షియాల ఆందోళనవలన శాంతికి భంగము కలుగవచ్చునని యు, సదరు ఆందోళనమును ఆపుచేయవలసినదనియు కోరిరి. వారి ప్రతినిధులు ప్రధాని పంతుగారిని, రెవెన్యూ మంత్రి కిడ్వాయీగారిని కలిసికొని మాట్లాడగా నగరమున శాంతి నెలకొల్పుటకు ప్రభుత్వము వారు తగిన ధైర్యగైర్యములు చుండిరనియు, కలహములు పెట్టుచురేడిన మహమ్మదీయ పత్రికలపై చర్యగైకొనవలెనని ఉత్తరువులు గావింపబడెననియు మంత్రులు చెప్పిరి. ప్రభుత్వమువారికి షియాసున్నీ భేదములు లేదని తెలుపబడెను. రాయబారవర్గమువారికి సంతృప్తి కలిగెను.

సత్యాగ్రహమునను భావల్‌పూరు వాలంటీర్లు

జలందరు, ఏప్రిల్ 17:—

ఫుజాల్‌హుస్సేన్‌గారి నాయకత్వమున 6 షియా శాంతిసైనికులు లక్నోలో సత్యాగ్రహం గావించుటకై ఈ నీరు గా వెళ్లుచున్నారు. నేడు వారిచ్చట దిగిరి. రేపు వెళ్లుదురు. ఇతర స్థలములనుండి గూడ జట్లురానున్నవి. (అ.ప్రె.)

వాతావరణ స్థితి

1939-వ సం॥ ఏప్రిల్ నెల 19-వ తేది బుధవారము ఉదయము 8 గంటలు

పట్టణములు	అత్యధికోష్ణము	అత్యల్పోష్ణము	గత 24 గంటలలో వర్షము	ఏప్రిల్ 1-వ తేదినుండి వర్షము లోటు	సామాన్యపు కన్న వర్షము లోటు
గోపాలపురం	86	76	0	0	—0.4
విశాఖపట్టణము	90	80	0	0	—0.4
కాకినాడ	99	78	0.1	0.1	—0.2
మచిలీపట్టణము	98	80	0	0	—0.8
కర్నూలు	99	79	0	0.2	—0.2
బళ్లారి	96	76	0	1.3	+0.9
కడప	101	81	0	1.3	+1.0
నెల్లూరు	101	82	0	2.3	+2.8
కడలూరు	98	81	0	5.2	+4.8
వెల్లూరు	96	80	0	5.4	—5.1
సేలము	95	77	0	3.2	—2.8
కోయంబత్తూరు	94	73	0	0.7	—0.1
తిరుచినాపల్లి	97	79	0	4.5	+4.4
నాగపట్టణము	93	81	0	11.2	10 9
మధుర	97	81	0	6.3	+5.2
పాంబన్	89	82	0	2.1	+0.9
పాలంకోట	0	0	0	0.8	—0.9
తిరువేంద్రము	89	81	0	5.6	+3.3
కొచ్చిన్	88	79	0.1	9.6	+7.1
మంగళూరు	0	0	0	0	--- 0
మెర్‌కారా	81	66	0	1.0	—0.8
మద్రాసు	95	80	0	5.2	+1.4
బెంగుళూరు	87	70	0	4.7	---0.4
మనూరు	0	0	0	0	— 0
కొడైకెనాల్	69	55	0.1	5.0	×2.4
కాలికట్టు	91	78	0	6.9	+5.3
కొలంబో	88	82	0	8.4	+3.0
బొంబాయి	87	78	0	0	+ 0
కలకత్తా	102	82	0	1.5	+ 0 6
కాన్పూరు	109	78	0	0	— 0.1
ఢిల్లీ	100	69	0	0	---0.2
కరాచీ	84	67	0	0.1	—0 1
లాహోరు	105	75	0	0	—0.2
లక్నో	92	69	0.1	0	—0.2
మైసూరు	92	69	0	1.0	— 0
నాగపూర్	104	83	0	0.3	---0.1
పెషావర్	82	61	0	0.6	—0.8
రంగూన్	101	80	0	0.1	—0.5
సిమ్లా	66	55	—	1.4	+0.1
అనంతపూరు	0	0	0	0	---1.5
ముర్రి	62	45	0	2.7	—0.4
ఉదకమండల్	71	50	0	1.9	+0.5
హైదరాబాదు	99	80	0	0.4	—0 4

పూనా, ఏప్రిలు 19—

కాశ్మీరమున సాధారణముగను, ఆసాము, తూర్పు మధ్యరాష్ట్రము కొంకనులందు కొద్దిగను వర్షించెను. దక్షిణమదరాసు ఉత్తరమదరాసు కోస్తాలో కూడ తుంపరలుపడెను. 20 వ తేదీ సాయంకాలములోగా ఆసాము బెంగాలు అగ్నేయము, కొంకన్, దక్షిణ బొంబాయి, దక్కను, దక్షిణపెనిన్సులా లందు వానపడుచూచన కలదు. (అ. ప్రె.)

స్థానికవార్తలు

శవముచెట్టున వ్రేలాడుచుండుట

మదరాసు, ఏప్రిల్ 19:—

నేడుదయమున మైలాపూరులో 50 యేండ్ల వయస్సుగల మనుష్యుని శవము నొక చెట్టున వ్రేలాడు చుండెను. పోలీసులుదానిని శవపరీక్షాస్థలమునకు చేర్చిరి. సంచాయితీ సేటి సాయంకాలము జరుగును.

చెంగల్వరాయ నాయకరు టెక్నికలు ఇన్‌స్టిట్యూటు వార్షికోత్సవము

పై ఇన్‌స్టిట్యూటు స్థాపకదినోత్సవమున్ను పాఠశాల విద్యార్థుల యూనియను వార్షికోత్సవమున్ను రేపు 20 వ తేదీ సాయం 5-30 గం. వేపేరి రంగాల్సు రోడ్డుయందలి పాఠశాల భవనమున జరుపబడును. గౌ॥ యస్. రామనాథన్‌గారు అధ్యక్షతి వహింతురు.

శ్రీ రామకృష్ణ మఠాధిపతి చెన్నపురి రానుండుట

శ్రీ రామకృష్ణ మఠము మిషనుయొక్క అధ్యక్షుడు శ్రీ స్వామి విరజానందజీ మహారాజ్‌గారు రేపు ఉదయము కలకత్తా మెయిలులో చెన్నపురికి వచ్చెదరు. వీరు మదరాసుకు వచ్చుట మొదటి పర్యాయమగుట వలన పురప్రముఖులు వారికి స్టేషనునందు స్వాగతమొసగు ఏర్పాట్లు చేయబడుచున్నవి.

ఆర్య సత్యాగ్రహులు హైదరాబాదు వెళ్లుట

మదరాసు, ఏప్రిలు 18:—

15 మంది ఆర్య సత్యాగ్రహులు గల నాల్గవ జట్టు శ్రీ. యల్. మునుస్వామిగారి నాయకత్వమున నిన్న పూరి ప్యాసెంజరులో బెజవాడ మీదుగా హైదరాబాదుకు అక్కడ సత్యాగ్రహము చేయుటకు వెళ్లిరి. సత్యాగ్రహులు అంతకు ముందు జార్జిటవును ముఖ్య వీధులందు ఊరేగింపబడిరి.

ఆత్మహత్యా ప్రయత్నము

మదరాసు, ఏప్రిలు 19—

కేశవులు అనువాడును 20 యేండ్ల వయస్సుగల అమ్మణి అమ్మ అను స్త్రీయును బలమైన కత్తిపోటు గాయములతో జనరలు ఆసుపత్రికి తేబడిరి. వారు ఆరణిలో గొంతు కోసుకొని ఆత్మహత్యజేసి కొనుటకు ప్రయత్నించినట్లు తెలియుచున్నది. పూర్తి వివరములు తెలియరాలేదు. పోలీసువారు దర్యాప్తు జేయుచున్నారు.

రాకపోకలు

మదరాసు, ఏప్రిలు 19:—

సర్ ఆర్. కే. షణ్ముగంచెట్టిగారు కొచ్చిదివాను నిన్నరాత్రి కోయంబత్తూరుకు వెళ్లిరి.

శ్రీ బొబ్బిలిరాజాగారు నేడు దయమున బొబ్బిలినుండి చెన్నపురికివచ్చిరి.

గౌ॥ బి. గోపాలరెడ్డిగారు నిన్నరాత్రి సంతకల్లుకు వెళ్లిరి.

సర్ ఏ. పి. పాత్రోగారు నేడుదయమున డిల్లీనుండి చెన్నపురికి తిరిగివచ్చిరి.

లె॥ కర్నల్ సి. యం. గణపతిగారు ఈరోడు నుండి నేడుదయమున మదరాసుకు తిరిగివచ్చిరి.

భూకంపము

బొంబాయి, ఏప్రిలు 19:—

బొంబాయికి 10 వేల మైళ్లదూరమున దక్షిణ అమెరికా ఆండిస్‌కొండలలో గొప్పభూకంపం మంగళవారము మధ్యాహ్న 12-12 గం సంభవించెను. (అ. ప్రె.)

శ్రీమతి కమలాదేవిగారు

బెంగుళూరు, ఏప్రిల్ 19:—

అమెరికాలో ఉపన్యాస సంచారము గావించుటకు శ్రీమతి కమలాదేవిగారు జూన్ నెలలో అమెరికాకు బయలుదేరెదరని రూఢిగా తెలియుచున్నది. త్రోవలో వీరు యీజిప్టు, టర్కీదేశములు చూచి, కోపన్‌హెగన్‌లో జరుగు అంతర్జాతీయ మహిళా మహాసభకు వెళ్లనుద్దేశించుచున్నారు. (అ. ప్రె.)

బెంగాలు, పంజాబురాష్ట్రాలలో రాజకీయఖైదీల విడుదల

మహాత్మునకు తంతివార్తను పంపుట

కలకత్తా, ఏప్రిల్ 18:—

"రాజకీయ ఖైదీలందరినీ ఒక సంవత్సరంలోగా వదిలేస్తారని మీరు మాకు వాగ్దానం చేశారు. సంవత్సరం దాటిపోయింది. బెంగాలులోను పంజాబులోను యింకా 150 మంది రాజకీయ ఖయిదీలను వదలలేదు. మేము ముందుచేయవలసిన పనినిగూర్చి మీసలహా మాకు అవసరం గనుక మీరు కలకత్తావచ్చి మాకు సలహా యివ్వగోరుతాము." అని డంకం చెరసాలలోవున్న ఖయిదీలు మహాత్మునకు తంతినిచ్చారు. (అ. ప్రె.)

చెన్నపట్టణమున నిరక్షరాస్యతను తొలగించవలెను

శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి సూచనలు

ప్రజలలో ఆవేశ మెత్తించవలెను

మదరాసు, ఏప్రిలు 18:—

ఆంధ్ర గ్రంథాలయ సంఘాధ్యక్షులును, డ. భా. పయోజన విద్యాసంఘ సభ్యులును అగు శ్రీ గా. హరిసర్వోత్తమరావుగారు చెన్నపట్టణమున నిరక్షరాస్యతను రూపుమాపుటకు విధానము అవలంబింపవలసిన కార్యవిధానమును గురించి నిన్న సాయంత్రము కార్పొరేషను భవనమున నుపన్యసించుచు, కొన్ని అమూల్యములగు సలహాలు సూచించిరి. చాలమంది పురపాలకసంఘసభ్యులు సభకరుదెంచిరి. మేయరు శ్రీ. వేంకటస్వామి నాయుడుగారు అధ్యక్షతవహించిరి.

విద్యావ్యాప్తిలేనిది అభివృద్ధిలేదు

హరిసర్వోత్తమరావుగారు తమ యుపన్యాసమును ప్రారంభించుచు ఆంధ్రదేశమున గ్రంథాలయోద్యమవ్యాప్తిని వివరించుచు, దానివలన ప్రజలలో విజ్ఞానవ్యాప్తికి చాల ఉపయోగము గలుగుచున్నదని తెలిపిరి. ఇంగ్లాండు, జర్మనీ, అమెరికా, ఫ్రాంసు మొదలగు దేశములలో నిరక్షరాస్యులనువారు లేనేలేరు. ప్రతివారును గూడ చదువగలరు, వ్రాయగలరు. ఆ దేశములన్నియు, నంతయు భివృద్ధిగాంచుటకు ముఖ్యమగు కారణము గూడ, విద్యావ్యాప్తి, నిరక్షరాస్యతనో అకాలమున రూపుమాపుకొనగల్గుటయే కారణమని గూడ చెప్పవలసియున్నది. ఏజాతివారైనను ఆధునికనాగరికప్రపంచమున ఇతర రాష్ట్రములతో సరిసమానత్వమును బడయవలెననినయెడల, ప్రజలనందరను విద్యావంతులుగ నొనర్చుకొనవలెను. అందుకొరకు, నిర్ణీతమగు నొక కార్యక్రమ ప్రణాళిక నేర్పరుచుకొని, పట్టుదలతో కృషి సల్పవలసియున్నది. సంయుక్తపరగణాలలోను బొంబాయిలోను, ఈ విషయమున ప్రజలును ప్రభుత్వమువారును గూడ ముందంజవేయుచున్నారు. చెన్నరాష్ట్రముమాత్రము వెనుకబడియున్నది.

చెన్నపట్నంలో ప్రారంభించవలెను

చెన్నరాష్ట్రమునకు రాజధానియగు నీ నగరమున నిరక్షరాస్యతను నిర్మూలించుటకు ఒక కార్యక్రమము నేర్పరుచుకొని, నిర్ణీతమగు కొంతకాలములోగా నిరక్షరాస్యత నీనగరమునుండి పెడలగొట్టుట అవసరము. ఇందుకవసరమగు అంగబలమంతయు నీనగరమున సమృద్ధముగ నున్నది. కార్పొరేషనువారిక్రింద కావలసినంత ఉపాధ్యాయబలగము గలదు. పాఠశాలాభవనములు గలవు. వీనినన్నిటిని సరిగ నుపయోగించుకొనుచో, చెన్నపట్టణమున నిరక్షరాస్యతను నిర్మూలించుట ఏమాత్రమునుకష్టసాధ్యముగాదు. ఇదియంతయును దేశసేవయని చెప్పి, ఉపాధ్యాయులయందలి ఉన్నతభావసంపత్తిని ప్రబోధ మొనర్చి విజ్ఞప్తిచేయుచో, వయోజనుల నిరక్షరాస్యతను తొలగించుటకు వారెంతయో సహాయ మొనర్పగలరు. సం. పరగణాలు, బొంబాయిలలోవలె ఈ రాష్ట్రమున గూడ ఇందుకు ప్రబలమగు ప్రచారమును సాగింపవలెను. విద్యావంతుడగు ప్రతివ్యక్తియు నిరక్షరాస్యులగు వారి నొకరిద్దరను అక్షరాస్యులగ నొనర్పవలెననియు, లేనిచో కొంత నిరాశమును వెల్లింపవలెననియు గోరవలెను.

ఉపన్యాసకుని సూచనలు

నిరక్షరాస్యతా నిర్మూలనమునకు గాను, చెన్నపట్టణమును కొన్ని ప్రాంతములుగ విభజింపవలెను. అందు మొదట కొన్నిప్రాంతములను దీసుకొని అచట నిరక్షరాస్యతయనున దేమాత్రమును జీకుండ తొలగించుటకు మన శక్తినంత నుపయోగించి ప్రయత్నింపవలెను. మిగిలిన ప్రాంతములలో, విద్యాప్రచార కార్యక్రమమును సాధారణమగు పద్ధతులలో సాగింపవలెను. ఆయాప్రాంతములందు గల నిరక్షరాస్యులగువారిని ఆ ప్రాంతమున నొకానొక స్థలమునకు తీసుకొని వచ్చుటకుగాను, బాలభట పటాలముల నుపయోగించవచ్చును. వారు లభింపనిచో ఇతరుల నియమింపవచ్చును. ఆ నియమముగ గొనియాబడినవారి కాయా కేంద్రములలో అక్షరజ్ఞానము నలవరుపవలెను. అక్షరజ్ఞాన మలవడిన పిమ్మట, చదువవలెనను అభిలాష ప్రతివారియందును జనించును. సమాజమున అట్టి ఔత్సుక్యతను సంతృప్తిపరచుటకు ఉచిత పఠనాలయములను, గ్రంథాలయములను ఏర్పరుపవలెను. ఒక మారు అక్షరజ్ఞానమలవడినచో, తరువాత అట్టి వారికి చదువ నేర్పుట చాల సులభము.

వయోజన నిరక్షరాస్యతను తొలగించు కార్యమున కార్పొరేషను ఉపాధ్యాయుల కుత్సాహమును గల్గించుటకుగాను, యిట్టి కార్యక్రమమున పాల్గొని సేవలొనర్చిన వారికి కార్పొరేషనువారు ఏకో యొక విధమగు ప్రత్యేక సదుపాయములను కల్పించి, ప్రత్యేకాదరణను గనపరచుచుండవలెను. అట్టి ఆకర్షణయు న్నచో చాలమంది ఉపాధ్యాయులు ఉత్సాహముతోని పనియందు పాల్గొని తోడ్పడెదరు.

ఆర్థిక సౌకర్యములు

నిరక్షరాస్యతను నిర్మూలించుట కవసరమగు ఆర్థిక వసతుల గురించి ఉపన్యాసకులు ప్రసంగించుచు ఇందు కవసరమగు పరికరములకు అవసరమగు ఖర్చునైనను కార్పొరేషను వారు భరింపవలెనని సూచించిరి. యు. పి. ప్రభుత్వమువారు 50 మందికి విద్యగరపినచో రు 25 లచొ॥ న విరాశముల నొసగెదమని ప్రకటించిరి. కాని ఆపద్ధతి సరియైనది గాదు. దానిలో కొన్నిలోపములుగూడ గలవు.

నిరక్షరాస్యతను నిర్మూలించుటకు ప్రతివారును ఆవేశముతో కృషి సలుపవలెనని హరిసర్వోత్తమరావు గారనిరి. గత 30 వత్సరములలోను రాజకీయ విషయములలో ప్రజలయందొక విధమగు ఆవేశము వ్యాపించెను. దానికలవనే, నేడు రాజకీయ విషయములయందింత అభివృద్ధిని గాంచ గల్గితిమి. అటులనే, నిరక్షరాస్యతను నిర్మూలించుటకు ప్రజలయందొకవిధమగు ఆవేశమువ్యాపించి, ఆవేశముతో నీకార్యక్రమమును సాగింపవలెను. అపుడది బ్రహ్మాండమగు ఉద్యమముగ పరిణమించి, మహాత్ముని ఉద్యమములలోవలె ప్రజలందరును గూడ పాల్గొనుటకుపిలవగలను అని హరిసర్వోత్తమరావుగారు నుడివిరి.

ఉచితపఠనాలయములు

సభ్యులలో కొందరిప్రశ్నలకు ఉపన్యాసకులు ప్రత్యుత్తర మొసగుచు తాను సూచించిన కార్యక్రమమునకు కావలసిన ఖర్చులను పురపాలకసంఘము, ప్రజలు భరింపవలెనేగాని ప్రభుత్వమువారిపై నాధారపడరాదనిరి. ప్రజాసామాన్యమున విద్యావ్యాప్తికి గ్రంథాలయములకంటె పఠనాలయము లధికముగ నుపకరించు ననియు, అందుచే వుచిత పఠనాలయములను కార్పొరేషను వారు విరివిగ నెలకొల్ప వలెనని గోరిరి.

శ్రీమతి ఆచంట రుక్మిణిఅమ్మగారు ప్రసంగించుచు సహకార సంఘములు, క్షేమనిధి నుండి కొంత మొత్తమును నిరక్షరాస్యతను తొలగించుటకు వినియోగించు నటుల ప్రభుత్వమువారు ఉత్తరువు గావింప వలెనని గోరిరి.

మరి కొందరు గూడ ప్రసంగించిన పిదప, ఉపన్యాసకులకు కృతజ్ఞతా వందనములతో సభ విరమింపబడెను.

వార్ధావిద్యావిధానము

పూర్తిగా ఒకపక్షప్రచారమునకు సంబంధించినదే !

డా॥ అరండేల్‌గారి ప్రతిఘటన

చెన్నపురి, ఏప్రిల్ 16:—

ప్రపంచమునందలి దేశములలో భారతదేశము తన స్వతంత్రస్థాన మలంకరించి ప్రతిభనుగాంచుటకు కృషిచేయతగిన వీరులను నేడు భారతదేశమునందు తయారుచేయవలెను. కాని అట్టివిద్యను వార్ధావిద్యావిధానము యొసంగుటలేదు. ఈవిధానము బహువిధములుగా, ఒకపక్షప్రచారమునకు సంబంధించినదిగనూ, ఒక రాజకీయరంగ వినియోగముకొరకును తయారుచేయబడినది అని డా॥ అరండేల్‌గారు శనివారంనాడు అడయారులో విద్యార్థుల బిందుసందర్భమున తెలిపియుండిరి.

విద్య ఎటులుండవలెను ?

ఇంకనూ ఇట్లుచెప్పిరి. బెసెంటు థియసాఫికల్ పాఠశాలయందువలె పరిశీలనాపాఠశాలలు భారతావనియంతయూ స్థాపింపబడవలెను. అటువంటి బహుసంఖ్యాకమగు పరిశీలనలు గావింపబడినపుడే దేశఅవసరమునకు తగినపాఠములు తయారు చేయబడగలరు.

ముఖ్యముగా ప్రతివిద్యార్థియు తనమతమును గూర్చి తెలుసుకొనుట, ఇతర మతములయెడ తన గౌరవము గలిగియుండుట, భారతవర్ష ఆచారసాంప్రదాయముల నిలబెట్టుట, పాఠశాలల నాశ్రమములుగ ఎంచుట, హిందువులు సంస్కృత విద్యను, ముసల్మానులు అరబిక్ భాషను అభ్యసించుట, కళలను, పరిశ్రమల నుద్ధరించి, సౌందర్యపోషణ మొనరించుట, కాలమును సరియైనవిధముగా వెళ్ళబుచ్చుట, తనవ్యక్తిత్వమును అభివృద్ధిచేసుకొనుట దీనికి సంబంధించినదిగా విద్యయుండవలెను. బహుళసంఖ్యాకులకు విద్యగరపు పద్ధతిగా వార్ధావిద్యావిధానము ఆధారపడి యున్నది. వ్యక్తిత్వమును అభివృద్ధిపరచుటకు మనము కృషిచేయవలెను. దానిపైనే భావిభారత అభ్యున్నతి ఆధారపడి యున్నది. ఆర్యవిజ్ఞానమునకు పాఠశాలలు నిలయములై అత్యంత శాంతితో విరాజిల్లుచుండవలెను అని చెప్పిరి.

పిస్టలుప్రేలి బాలిక మరణించుట

జేరాయిస్మయిల్ ఖాన్, ఏప్రిలు 17:—

మురియాలీ గ్రామములోనున్న రాయి సాహిబ్ లాలా దివాన్‌చంద్ పడకగదిలోనుండి ఒక తుపాకిప్రేలుడుశబ్దము వచ్చుటచే ఆచప్పుడువిని ఆయింటిలోనివారందలు అనటకు వెళ్లిచూడగా దివాన్‌చంద్ పదిఏండ్ల కుమార్తెమూలుగుచు రక్తపాతములో పడియుండెను. ఆమెప్రక్కనే తండ్రిగారి తుపాకిపడియుండెను. దీనినిబట్టి ఆపిల్ల తండ్రిగారి పఱుపును చుట్టబెట్టుచు పిస్టలునుచూడబోవుటచే అది ప్రేలియుండునని ఊహించబడెను. అప్పుడమందే ఆ అమ్మాయి ప్రాణములు విడిచెను.

(అ. ప్రె.)

మానవసేవయే మీ పరమావధి

శ్రీరామకృష్ణపరమహంసులవారి దివ్యబోధ

యం. రత్నస్వామిగారి ఉపన్యాసము

చెన్నపురి, ఏప్రిల్ 18:—

మానవసేవయే మీ పరమావధి యని శ్రీ రామకృష్ణ పరమహంస బోధించి యుండెను. అట్టి మహనీయచరితుని ఆదర్శముగా నిడుకొని ఆతని సందేశమును విద్యార్థులకు బోధించి దానిని ఆఖిల దిగంత వ్యాప్తి యొనరించి మీ ధర్మమును విధిని నెరవేర్చవలెను అని యం. రత్నస్వామిగారు త్యాగరాయనగరంలో రామకృష్ణమఠపాఠశాల ఉపాధ్యాయసంఘమువారిఆధ్వర్యమున జరిగినసభలో ఉపన్యసించుచూ చెప్పియుండిరి.

ప్రార్థనానంతరము వార్షికనివేదిక చదువబడెను. శ్రీ రత్నస్వామిగారు తమ ప్రసంగసందర్భమున ఉపాధ్యాయుల సర్వవిషయములను విజ్ఞానమును హృదయంగను మొనర్చుకొని విద్యార్థులకు సరియగు విద్య బోధింపవలెననియు, వారికి తగు సౌకర్యములు లేకపోయినను, జీతము చాలకపోయినను, విద్యాబోధనకు లంకెపెట్టుట ఎవరికిని తగదనియు తెలిపిరి.

తరువాత బాడ్మింటనుఆటలో గెలుపొందినవారికి మహుమతుల పంచియిచ్చిరి.

అధ్యక్షులును ప్రధానోపాధ్యాయులునగు శ్రీ వేదాంతదేశికులు మాట్లాడుచూ శ్రీరామకృష్ణుని దివ్యసందేశమును వ్యాప్తిచేయుటకు, అమ్మహనీయుని సాంప్రదాయము నిలబెట్టుటకు సర్వవిధములకృషిచేసెద మనిరి.

అంతాభివందనములతో సభ ముగిసెను.

దౌహిత్రుని దత్తత

దత్తహోమము జరిపినగాని చెల్లదా? హైకోర్టువారి తీర్పు

(ప్రధాన న్యాయమూర్తి, న్యా॥ పతంజలి శాస్త్రిగారల ఎదుట)

చెన్నపురి, ఏప్రిల్ 17:—

హిందూమతమునకు చెందినవారిలో బ్రాహ్మణులందు దౌహిత్రుని పెంపకము సందర్భమున దత్తహోమము జరిపినగాని అది చెల్లదా యను కేసు సందర్భములో ప్రధాన న్యాయమూర్తి న్యా॥ పతంజలి శాస్త్రిగారలు వేరు అయినప్పటికి ఒకే నిర్ణయము గల తీర్పు చెప్పిరి.

కుంభకోణం మునసబుకోర్టులో తాతగారికి పెంపుడుపోయిన ఒకకుఱ్ఱవాడు అతని స్నేహితునిద్వారా, తనకు బాయింటు ఆస్తిలో తన భాగము రావలె పని తాతతమ్మునిపై దావా వేసెను. పెంపుడు అయిన వెంటనే తాతగారు చనిపోయిరి. ఆస్తి విభజింపబడలేదు.

దత్తత సరిగా జరుగలేదనియూ, ఒకవేళ పెంపకము జరిగినప్పటికి, ఇతర గోత్రమువారిని పెంచుకొను సందర్భమున బ్రాహ్మణులలో దత్తహోమము జరుపుట అతిప్రధానమనియు, అది జరుపబడలేదు గావున ఈ దత్తత చెల్లదని ప్రతివాదితరపున వాదింపబడెను.

అప్పీలులో కుంభకోణం సబుజడ్జి క్రింతికోర్టు తీర్పును ఖాయపరచెను. దానిపై హైకోర్టులో రెండవ అప్పీలు చేయబడెను. మొట్టమొదట ఈ కేసు న్యా॥ వర్జ్వువర్తుగారి ఎదుటకు రాగా ఇది చాలా ప్రధానమైన న్యాయశాస్త్ర విషయములకు సంబంధించిన దగుటవలన ఆయన దీనిని బెంచివారికి పంపెను.

న్యాయమూర్తులు అప్పీలును త్రోసివేయుచు 'యము'నియొక్క ప్రత్యేక స్మృతిలో తెలుపబడిన విషయమును ఆధారముగా చూపిరి.

'దౌహిత్రునిగాని లేక సోదరుని పుత్రునిగాని పెంచుకొను సందర్భమున అగ్నిహోమము యథావిధిగా జరుపవలెను నిబంధన లేదు. ఈ సందర్భమున నోటితో ఉచ్చరించినమాత్రమే చాలును.— అని అందు వ్రాయబడియుండెను. దీనినే 20 కలకత్తా పీక్లీలో సర్ ఆషుతోష్ ముఖర్జీగారు పేర్కొనుచూ దీనియొక్క పవిత్రతను, అధికారమును ఎవరును ప్రశ్నించుటకు వీలులేనిదిగా నున్నదని తెలిపియుండిరనిరి.

తరువాత, సోదరుని పుత్రుని పెంచుకొను సందర్భమున, అలహాబాదులోనూ, 24 బొంబాయియందును పైవిధముగనే అనుసరింపబడెను.

ఈ విషయము ప్రీవీ కవున్సిల్‌కు గూడా పంపబడినట్లు 89 బొంబాయియందు గల దనిరి. యాజ్ఞవల్క్యుడు తెలిపిన ధర్మశాస్త్రముల పట్టీలో యముడు ధర్మనిర్ణయము చేయునాడని తెలుపబడి యుండెను. ఈ విషయము యమస్మృతియందు కానరాకపోయినను, దానియొక్క ప్రామాణ్యము, ప్రాధాన్యము అతి ముఖ్యమైనవి.

వాటిని ప్రశ్నించుటకు వీలులేదు. కె. యస్. దేశికనుగారు అప్పీలు చేసినవారి తరఫుననూ, కె. రాజాఅయ్యరు, ఆర్. విశ్వనాథము, వి. రామస్వామిఅయ్యరుగారలు అవతలిపక్షముననూ వాదించిరి.

ఏప్రిల్ 20 వ తేదీ హర్తాళమునలుపుడు

నగర వర్తకసంఘముల విజ్ఞప్తి

అమ్మకపుపన్నుకు అసమ్మతి

చెన్నపురి, ఏప్రిల్ 18:—

యం. సి. టి. యం. చిదంబరచెట్టియార్‌గారి అధ్యక్షతను డ॥ భా. వా. సంఘమువారి భవనమునందు నగరమునందలి వివిధ వర్తకశ్రేణులవారు సమావేశమై అమ్మకపుపన్ను ఎడ ప్రభుత్వచర్యకు అసమ్మతి తెలుపుటకుగాను ఏప్రిల్ 20 వ తేదిన రాష్ట్రమందంతటను వర్తకులు హర్తాళము సలుపవలసినదిగా తీర్మానము గావించిరి.

మద్రాసు ప్రధానికి చేంబరువారు ఒక విన్నపము పంపుచు 19 వ తేదీతో సెలెక్టుకమిటీ బిలిమినరీసమావేశము ముగియుననియు, అప్పటినుండియు అంత్యసమావేశము జరుగనున్నదని తమకు తెలియవచ్చెననియు, వివిధ వర్తకసంఘముల ప్రతినిధులనుండి ఓరల్‌గా సెలెక్టుకమిటీవారు సాక్ష్యము తీసుకొనకపోవుటకు తమకు ఆశాభంగము కలిగెననియూ సెలక్టుకమిటీ చర్చలసందర్భమున ప్రజాభిప్రాయముఎడ తగిన లక్ష్యము ప్రభుత్వము గనపరచుట లేదనియు అందు తెలుపబడియుండెను.

కడప రెడ్‌క్రాస్ సొసైటీ

కడప, ఏప్రిలు 17:—

కడప రెడ్‌క్రాస్ సొసైటికి మునిసిపల్ చైర్మెను పుల్లగూడ శేషయ్య శ్రేష్ఠిగారి ఉపపాదనపై కలెక్టరు టి. శివశంకర్గం, ఐ. సి. యస్. గారు అధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి. కడప శిక్షణాశాలయములో స్త్రీవైద్యురాలిని నియమించు విషయమై చర్చరాగా, అందుకు సగముఖర్చు జిల్లాబోర్డువారు భరించునెడల మునిసిపాలిటీవారు తక్కిన సగముభరించి, లేడీడాక్టరును ఏర్పాటు చేసెదమని శేషయ్య శ్రేష్ఠిగారు తెలుపగా, సభవారందుకు ఒప్పుకొని తీర్మానించిరి. కడప పట్టణములో క్షయవ్యాధితో బాధపడు చుండువారి సంఖ్యను పైచేటు డాక్టర్ల సహాయముతో నేకరించుటకు తీర్మానించిరి.

(స్వ. వి.)

మా కుటుంబములోనివారందరు Kolynos ఉపయోగించుటలో ఆశ్చర్యములేదు. సామాన్యపు టూత్‌పేస్టులు అంత బాగుగ పనిచేయవనియు, అంత శ్రేయస్కరమైనవి కావనియు, వాడుకకు అంత చౌక కాదనియు వేలకొలది దంతవైద్యులు చెప్పుచున్నారు.

Kolynos పండ్లను శుభ్రముగాను, తెల్లగాను ఉంచుటయేగాక, పండ్లను చెరచు క్రిములను సంహరించును.

Kolynos లో జంతువులక్రొవ్వు చేరియుండలేదు.

తయారుచేయునప్పుడు చేతితో తాకబడదు.

Kolynosతో నీ నవ్వును వికాసపరచుకొనుము.

తక్కువ ఖరీదునకు— పెద్దగొట్టము కొనుము.

203-x

విజయసింధూతైలము

[illegible]

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ, ఏలూరు

మీరు ఆయిలును అన్ని చోట్ల కొనవద్దు...



వేక్‌ఫీల్డు పేటెంట్ కాస్ట్రల్ మోటారు ఆయిలు డీలరువద్దకు వెళ్లుడు

మీ ఇంజనునకు కావలసిన సరియైన ఆయిలును సప్లయి చేయుటకు పొడుగైన రోడ్లమీద కాస్ట్రల్ డీలర్లు సిద్ధముగనున్నారు. కేవలము అశ్రద్ధవలన డబ్బు వ్యర్థముగా ఖర్చు చేయనద్దు. ప్రపంచమంతట పేరుపడిన అత్యుత్తమైన కాస్ట్రలునే కోరుడు. అది మీ ఇంజను సులభముగ పనిచేయుటకు తోడ్పడును. మీకు తెలియకుండానే కారు మరమ్మతు ఖర్చులుకూడ తగ్గును.

దక్షిణ ఇండియాకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

అడిసన్ అండ్ కో., లిమిటెడ్.

మౌంట్ రోడ్, మద్రాసు.

మరియు బెంజ్వారు, తిరుచునాపల్లి, కోయంబత్తూరు, ఉదకమండలం, కాకినాడ, విశాఖపట్నం.

ఆర్థిక, వ్యాపారవిషయములు

చెన్నపురి ధరలు

మదరాసు, ఏప్రిల్ 19:—

మారకము

బి. సి. రేటు తంతి	పె 17-27/32
బి. సి. రేటు దర్శనము	17-27/32
బ్యాంకు అమ్మకము తంతి	17-29/32
బ్యాంకుఅమ్మకము దర్శనము	17-29/32
బ్యాంకు (కొనుగోలు) దర్శనము లండనుమీద	18/-
కొనుగోలు రేటు 3 మాసముల దర్శన వాయిదా లండనుమీద	18-3/32
కొనుగోలు రేటు 6 మాసముల దర్శన వాయిదా లండనుమీద	18-3/16
మార్కెటు నిలకడ	
ఫ్రాన్సు బ్యాంకుల (అమ్మకము) దర్శనము 1305 ఫ్రాంకులు రు 100 కు	
జర్మనీ బ్యాంకుల (అమ్మకము) దర్శనము 85½ మార్కులు రు 100 కు	
అమెరికా డాలర్సు బ్యాంకులు(అమ్మకము దర్శనం రు 287½ లు 100 డాలరులకు	
అమెరికా డాలర్సు బ్యాంకు(కొనుగోలు)దర్శనము రు 280 లను డాలరులు	
సింగపూరు డాలర్సు బ్యాంకులు (అమ్మకము) దర్శనము రు 157-1/4 లు 100 డాలరులకు	
సింగపూరు డాలర్సు బ్యాంకులు (కొనుగోలు) దర్శనము రు 152 లు 100 డాలరులు	
హాంకాంగ్ (అమ్మకము)	85¾
షాంగాయ్ ,,	60
జపాను బ్యాంకులు (అమ్మకము) దర్శనము లేక తంతి రు 100 యన్	79
జావా బ్యాంకు(అమ్మకము) దర్శనము లేక తంతి 65 రు 100 లకు	
జావా బ్యాంకు (కొనుగోలు) తంతి నామకము	
ప్యారిస్ లండన్ క్రాస్ 1.76.73 ఫ్రాంకులు పౌను స్టర్లింగులకు	
లండన్ - న్యూయార్కుకు లండన్ 4.68.04 పౌను స్టర్లింగులకు	

వడ్డీరేటు

రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీరేటు	3%
బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండు వడ్డీరేటు	2%
బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్స్ రేటు	6% (19-4-1939) నుండి

గవర్నమెంటు పత్రములు

2½% 1948/52 పత్రములు	97-2-0 నుండి
3% 1963/65 గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఋణము	96-8-0
3% మదరాసు ఋణము 1941	101-8-0
3% ఇండియా గవర్నమెంటు 1951-54 పత్రములు	రు 99-2-0 నుండి
3½% ఇండియా గవర్నమెంటు రూపాయి కాగితము	రు 92-10-0 నుండి
3½% ఇండియా గవర్నమెంటు 1947-49 ఋణములు	రు 102-14-0 నుండి
4% ఋణము 1943	106-12-0 నుండి
4% ఇండియా గవర్నమెంటు 1960-70 ఋణములు	రు 108-14-0 నుండి
4½% ఇండియా గవర్నమెంటు 1955-60 ఋణ పత్రములు	రు 114-4-0 నుండి
5% ఇండియా గవర్నమెంటు 1939-44 ఋణములు	రు 109-10-0 నుండి
5% ఇండియా గవర్నమెంటు 1940-43 ఋణములు	రు 104-2-0 నుండి
5% ఇండియా గవర్నమెంటు 1945-55 ఋణములు	రు 112-14-0 నుండి
5% ఇండియా గవర్నమెంటు బాండ్లు	రు నుండి
3% గవర్నమెంటు ఆఫ్ మైసూరు 1956-61	100-14-0 నుండి
3½% మైసూరు స్టేటు ఋణములు 1951-58	రు 105-8-0 నుండి
4% మైసూరు స్టేటు 1958-68 ఋణములు	రు 111-14-0 నుండి
5% మైసూరు సంస్థానపు 1955 ఋణపత్రములు	రు 124-10-0 నుండి
5½% మైసూరు ప్రభుత్వ 1938 ఋణము	రు నుండి
6½% మైసూరు ప్రభుత్వ 1940 ఋణము	రు 105-0-0 నుండి
6½% మైసూరు ప్రభుత్వ 1941-51 ఋణపత్రము	109-12-0 నుండి
5% కొచ్చిను గవర్నమెంటు 1948-58 ఋణము	107-2-0 నుండి
3½% తిరువాంకూరు ఋణము 1956-61	నుండి 102-1-0
3½% కొచ్చిను గవర్నమెంటు 1956	103-2-0 నుండి
3% మద్రాసు గవర్నమెంటు 1952 ఋణము	98-8-0
3% మద్రాసు ఋణము 1953	98-8-0

బొంబాయి షేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, ఏప్రిల్ 18:—

నేటి దినము బొంబాయి స్టాకు ఎక్సుఛేంజి మార్కెటునందు వ్యాపారము మందముగ నుండెను. అసోసియేటెడ్ సీమెంట్సు, సింధియా స్టీమ్సు కంపెనీవాటాలు తప్ప మిగత వాటాల ధరలు నిలకడగా నుండెను. ప్రభుత్వపు సెక్యూరిటీల ధరలు మందముగ నుండెను. ముగింపు ధరలు ఈ క్రింది విధమున నుండెను.

మారకము

తంతిద్వారా (తయారు)	పె 1/5-29/32
	పె 1/5-29/32
డిమాండు బ్యాంకిబిల్లు	పె 1/6-1/16
న్యూయార్కు టి. టి.	286¼

ఎప్పటికప్పుడు హాజరు వడ్డీ 2½%

గవర్నమెంటు సెక్యూరిటీలు

2½% ,,	1948/52	97-6-0
3% ,, ఋణము	1941	101-9-0
3% ,,	1951/54	99-6-0
3% ,,	1963/65	96-10-0
3½% వడ్డీ ప్రభుత్వపత్రములు		92-13-0
3½% ఋణము	1947/50	103-0-0
4% ,,	1943	106-14-0
4% ఋణపత్రము	1960/70	109-4-0
4½% ,,	1955/60	114-12-0
5% ,,	1939/44	100-8-0
5% ,,	1945/55	113-2-0
5% ,,	1940/43	104-2-0

మిల్లుల వాటాలు

అహమ్మదాబాదు అడ్వాన్సు	376-4-0
బొంబాయి కలంకారి	747-8-0
సెంట్రల్ ఇండియా (అ)	99-0-0
సెంచురీ	199-0-0
కొలాబా	101-8-0
గోకాక్	122-0-0
ఇండియన్ స్లీచింగ్	97-0-0
కోహినూర్	201-8-0
పానుక్	212-0-0
బోలాపూరు	3200-0-0
సింప్లెక్సు	65-0-0
స్వదేశీ	198-0-0
విష్ణు మిల్లు దూది	1055-0-0

మిశ్రమములు

ఆల్ కాక్	818-0-0
బెలాపూర్ షుగర్	172-8-0
బొంబాయి, బర్మా (పాతది)	421-0-0
బొంబాయి బర్మా (క్రొత్తది)	146-4-0
బొంబాయి స్టీం	210-0-0
బొంబాయి టెలిఫోన్	80-0-0
బొంబాయి ట్రామ్ (అ)	126-8-0
బ్రిటిష్ బర్మా పెట్రోల్	3-1-6
సింధియా స్టీం నావిగేషన్ కంపెని	16-13-0
శివ్‌రాజ్‌పూరు	32-8-0
ఆంధ్రవల్లి	1345-0-0
తాతా పవర్ (అ)	1211-4-0
తాతా హైడ్రో (అ)	144-8-0
తాతా స్టీల్ (డిఫర్డు)	1162-8-0
తాతా ,, (ఆర్డినరి)	253-0-0
పెరిమియర్ కన్‌స్ట్రక్షన్	59-4-0
ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ (అ)	22-12-0
బర్మా కార్పొరేషన్	5-7-0
ఇండియన్ కాపర్	1-15-0
ఎలెక్ట్రిక్ సిటీ అజ్మీరు	11-8-0
బొంబాయి సుబర్బను	140-0-0

సిమెంటు

అసోసియేటెడ్ సిమెంటు కంపెని	118-8-0
న్యూ ఇండియా ఇన్సురెన్సు	33-4-0
తాతా స్టీల్ 6% 1-వ ఋణము	205-0-0
7½% 2-వ ఋణము	155-8-0

బ్యాంకులు

సెంట్రల్ బ్యాంకి	31-14-0
ఇంపీరియల్ (పూర్తిగా చెల్లించినది)	1505-8-0
,, (సగము చెల్లించినది)	365-0-0
బ్యాంకు ఆఫ్ ఇండియా	139-8-0
రిజర్వు బ్యాంకు	110-0-0

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, ఏప్రిల్ 18:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో బ్రోచ్ (జూలై-ఆగస్టు-1939) ప్రత్తిధర రు 153-0-0 లతోను ప్రారంభ మైనది.

ధర నిలకడగా ఉండెను. ముగింపుధర లీ క్రిందివిధముగా ఉన్నవి:—

		రు. అ. పై
బ్రోచ్ ఏప్రిల్-మే (1939)		152-10-0
,, జూలై-ఆగస్టు		152-8-0
,, ఏప్రిల్-మే (1940)		151-8-0
ఉప్రా మే		140-14-0
,, జూలై		140-14-0
బెంగాల్ మే		136-8-0
,, జూలై		118-12-0
,, జనవరి	1940	114-8-0
బ్రోచ్ (జూలై-ఆగస్టు)అత్యధికధర		153-2-0
,, అత్యల్ప ధర		152-4-0

లండను మార్కెట్టు

—:o:—

(రూ. స్పె. కేబిల్)

లండను, ఏప్రిల్ 18:—

నేటి దినము లండను స్టాకు ఎక్సుఛేంజి మార్కెటునందు ప్రారంభమున ధరలు స్థిరముగనుండినను మార్కెటు మూయుసరికి ధరలు తగ్గినవి. ప్రభుత్వపు సెక్యూరిటీల ధరలు తగ్గెను. వాతోస్ట్రీటు వ్యాపారము స్థిరముగనుండెను.

బంగారు వెండి ధరలు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, ఏప్రిల్ 18:—

వెండి 100 తులములకు తయారు	52-14-0
ఇదటి వాయిదా (డ్యూటీతో)	52-12-0
రెండవ వాయిదా ,,	52-11-0
బంగారాల బంగారు తయారు రు 1-కి	36-15-9
మొదటి వాయిదా (డ్యూటీతో)	37-0-3
రెండవ వాయిదా	37-0-9
పసరసు 1-కి	23-11-0

(రూటరు) లండను, ఏప్రిల్ 18:—

	డడవటిధర	నేటిధర
వెండి హాజరు	20/-	20-1/16
వాయిదా	19-3/4	19-7/8
కాన్సులార్ బంగారు పా.	7-8-6½	7-8/6

వేరుసెనగలు

చెన్నపురి, ఏప్రిల్ 19:—

కోరమాండల్ మెషీన్ పప్పు ప్రెంచి	24-14-0	25-0-0
,, క్రొత్తది మెషీన్		
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) ఎక్సుపెల్లర్		
గ్రాడ్డుటూరు రెడి	42-12-0	43-0-0
ఎక్సుపూర్ రెడి	42-12-0	43-0-0
టింజిలీ ఆయిల్ (తరంగల్) టిన్		5-0-0
కొబ్బరినూనె కాండి కొచ్చిరకము 500 పౌనులు గలది నెల		
కొలంబో	58-0-0	
నువ్వులనూనె (39½ పౌనులు మూటలు ఒక డబ్బా) తరంగల్ రకము స్టాకులేదు		
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది	55-0-0	

(రూటరు) లండను, ఏప్రిల్ 18:—

కోరమాండల్ తీరపు వేరుసెనగ టన్ను 1-కి	డడవటిధర	నేటిధర
	10-7-6	మే 10-7-6
	విక్రేతలు	చెల్లించినది
	10-8-9	జూన్ 10-8-9
	విక్రేతలు	చెల్లించినవి

చక్కెర ధరలు

చెన్నపురి, ఏప్రిల్ 19 —

చక్కెర (3 హండ్రెడ్ వైట్ బస్తా 1-కి)	
స్వదేశీ కృష్టల్ పంచదార	30-6-9
జావా రెడి	30-8-9
ప్యారిస్ "యస్" షుగర్ బస్తా	30-8-9
సంబారాం ఇండియన్ షుగర్	స్టాకులేదు
రీఫైండు బ్రిటిష్ చక్కెర	30-8-9

విదేశధరలు

(రూటర్ ప్రత్యేక సర్వీస్)

లండను స్టాక్ మారకము

లండను, ఏప్రిల్ 18:—

	డడవటిధర	నేటిధర
యూపాయిపత్రములు 3½% పా	68½	68½
కాన్సోల్సు 2½% పా	65¾	65½
కన్వర్షనులోను 3½% 1961	92¼	92⅛
యుద్ధపత్రములు 3½ 1952 పా	93¾	93½
ఫండింగులోన్ 4% 1960/90	103½	103¼
విక్టరీ బాండ్లు 4% పా	103⅜	103/-
గార్డర్సు బ్యాంకి ఐ. ఎ. అండ్ సి.	7¾	7⅝
ఈస్టరన్ బ్యాంకు పా	5½	5½
హాంగ్ కాంగ్ ష్యాంగ్‌హ్యాంకు పా	80/-	80/-
నేషనల్ బ్యాంకు ఆఫ్ ఇండియా పా	28¾	28½

లండను మారకము

లండను, ఏప్రిల్ 18 —

అంతెమీద	డడవటిధర	నేటిధర
లండను - న్యూయార్కు	4.68.04	4.68.04
లండను - ప్యారిసుకు	176.73	176.71
,, బెర్లినుకు	11.69	11.69
,, మాడ్రిడ్	42.25	42.25
,, మాంట్రియల్	4.70-11/16	4.70-7/16
,, అమ్స్టర్‌డమ్	8.81-9/16	8.81-5/8
,, బ్రస్సెల్సుకు	27.83¼	27.83¾
,, మిలాన్	89.00	89.00
,, జరకార్తకు	20.87¼	20.87-1/4
,, బొంబాయి (కొ)	1/5-15/16	1/5-15/16
,, హాంకాంగ్‌కి	1/5-60/64	1/5-61/64
,, షాంగాయి (కొ)	0/8⅛	0/8⅛
,, షాంగాయి(అ)	0/8-3/8	0/8-3/8

(నిర్రేతలు

లివర్‌పూల్ దూది

లివర్‌పూల్, ఏప్రిల్ 18:—

	నిన్నటిధర	నేటిధర
ఏప్రిల్ ,,	4.67	4.71
మే ,,	4.67	4.71
జూన్ ,,	4.54	4.59
జూలై ,,	4.45	4.49
ఆగస్టు ,,	4.41	4.44
సెప్టెంబరు ,,	4.35	4.33
అక్టోబరు ,,	4.33	4.37
నవంబరు ,,	4.32	4.35
డిసెంబరు ,,	4.33	4.37
జనవరి 1940	4.35	4.38
ఫిబ్రవరి ,,	4.36	4.39
మార్చి ,,	4.38	4.41
ఏప్రిల్ ,,	4.39	4.42
మే ,,	4.40	4.44
జూలై ,,	4.42	4.45
అక్టోబరు ,,	4.43	4.47
మధ్యరకము హాజరు	5.02	5.08

ముగింపుసమయమున ధరలు నిలకడగా నుండెను.

ఈజిప్టు దూది

లివర్‌పూల్, ఏప్రిల్ 18 —

సాకెల్లారిడిస్	నిన్నటిధర	నేటిధర
ఎఫ్. జి. ఎఫ్. హాజరు	6.76	6.76
(అగ్వర్)		
మే ,,	5.57	5.57
జూలై ,,	5.55	5.57
సెప్టెంబరు ,,	5.55	5.57
అక్టోబరు ,,	5.55	5.58
నవంబరు ,,	5.53	5.56
జనవరి 1940	5.54	5.57
మార్చి ,,	5.56	5.59
ఎఫ్. జి. ఎఫ్. ఫ్లాట్	5.73	5.77
(గీజ నెం 1)		
మే ,,	5.85	5.85
(గీజ నెం 2)		
మే ,,	6.57	6.55
జూలై ,,	6.64	6.64
సెప్టెంబరు ,,	6.64	6.64
అక్టోబరు ,,	6.71	6.70
నవంబరు ,,	6.71	6.70
జనవరి 1940	6.74	6.73
మార్చి ,,	6.74	6.73
ఎఫ్. జి. ఎఫ్.	6.76	6.76

మార్కెటు నిలకడగా నుండెను.

న్యూయార్కు దూది

న్యూయార్కు, ఏప్రిల్ 18 —

	డడవటిధర	నేటిధర
మే	8.09	8.18
జూలై	7.80	7.84
అక్టోబరు	7.46	7.48
మధ్యరకము హాజరు	8.84	8.93

(నామమాత్రము

అవిసెనూనె

లండను, ఏప్రిల్ 18:—

	డడవటిధర	నేటిధర
పొట్టుతీసినది లండన్-హండ్రెడ్ వైటు		
,,	23/9 ఏప్రిల్	23/9
	విక్రేతలు	విక్రేతలు
,,	23/9 మే-ఆగస్టు	23/9
	విక్రేతలు	విక్రేతలు

మార్కెటు నిలకడగ నున్నది.

లండను ధాన్యాదులు

(రూటరు) లండను, ఏప్రిల్ 18.—

టన్ను, టోరియా	డడవటి	నేటిధర
రెడ్ సీడు ట	11-10-0 ఎప్రిల్-మే	11-10-0
	విక్రేతలు	విక్రేతలు
ఆముదపుగింజలు బొంబాయి టన్ను	10-5-0 ఏప్రిల్-మే	10-5-0
	విక్రేతలు	విక్రేతలు

ప్రత్తిగింజలు

ఈజిప్టువల్లనివి	5-7-6 ఏప్రిల్	5-6-3
	విక్రేతలు	విక్రేతలు
అనిసిగింజలు- అష్టటా	11-3-9 ఏప్రిల్	11-3-9
	విక్రేతలు	విక్రేతలు

మద్రాసు మార్కెటు రిపోర్టు

(19-4-1939)

స్వదేశీ మిల్లునూలు ధరలు

	రు. అ. పై
80 నెంబరు ఇండియా నూలు (5 పౌనుల కట్ట) మధుర మిల్లులు	రు. 6-9-0
60 నెం॥ నూలు (5 పౌనులకట్ట) మధుర మిల్సు	4-13-0
40 ,, (5 పౌనులకట్ట) కోయంబత్తూరు మిల్సు	4-14-0
32 నెం॥ ఇండియన్ నూలు (5 పౌనులకట్ట) మధురమిల్సు	స్టాకులేదు
80 నెం॥ నూలు (5 పౌనులకట్ట) ,, మధుర మిల్సు	2-14-0
20 నెం॥ నూలు (10 పౌనులకట్ట) ,, మధుర మిల్సు	4-0-0
,, గోకాక్ మిల్సు	

ఇత్తడి రాగిరేకుల ధరలు

ఎల్లో మెటల్ షీట్స్ "డిటోమాబ్"	173-0-0
ఎ. సి. సి.	172-0-0
రాగిరేకులు(బారువ)1-కి రు 20 × 30	225-0-0

లోహములు:—రపౌనులధ నిలుకడతో నున్నను స్థానిక మార్కెట్టు సరళమై యున్నది. మద్రాసులో యీచౌకవైఖరి కలుగుటకు కారణ మేమనగా బొంబాయినుండి తక్కువధరతో బంగారము దిగుమతియగునని నిరీక్షింపబడు చున్నది.

సిమెంటు ధరలు

గిల్డుహాం ("చెయ్యి" బ్రాండు) పీపా 1-కి	9-2-0
,, 94 పౌను బస్తా 1-కి	2-4-0 2-6-0
చార్ మినార్ బ్రాండ్ పాహాహాద్ సిమెంటు 112 పౌను బస్తా 1-కి	రు 2-2-0
"నీలగిరి" బ్రాండ్ కోయంబత్తూరు సిమెంటు మూట 112 పౌనులు	2-2-3

పదునుచేసిన తోళ్ల ధరలు

ఆవుతోలు (8-8½) ఆవ్ కంట్రీ	రు. 0-9-3 టు 0-9-6
పదునుచేసిన ఆవుతోలు ఆవ్ కంట్రి (7-7½) ,,	రు 0-9-6 టు 0-9-9
,, (5½-5¾)	రు 0-11-0½ టు 0-11-3
,, (8-8½)	రు 0-9-6 టు 0-9-9
పదునుచేసిన (5½-5¾)	రు 0-11-3½ టు 0-12-3
జెజవాడ (7-7½)	రు 0-9-6 టు 0-9-9
గేదతోలు (10 పౌ 12)	రు 0-7-0 టు 0-7-3
(రకం) టు	0-8-9. తేలిక 0-9-6
గేదెదూడతోలు	రు 0-10-9 టు 0-11-3
ఆవుదూడతోలు	రు 1-0-6 టు 1-2-0

పదునుచేసిన మేకచర్మములు

5½/6 ప్రైమాస్	రు 1-7-0 టు రు 1-8-6
ప్రైమ్స్ మెలురకము	రు 1-6-6 టు 1-7-6
7/8 ప్రైమ్స్	రు 1-9-8 టు రు 1-10-2
9/10 ప్రైమ్స్	రు 1-10-8 లు టు రు 1-10-9

పదునుచేసిన గొర్రెచర్మములు

సూపర్ ప్రైమ్స్	రు 1-6-6 నుండి 1-8-6
మేలురకము	రు 1-4-6 నుండి 1-6-0
దండిగల్ మీడియం	రు 1-6-6 లు నుండి రు 1-7-0
రిజక్షన్సు	రు 0-13-0 లు నుండి రు 1-0-0

శ్రీ కృష్ణరాజేంద్ర మిల్లు నూలు ధరలు

మదరాసు, ఏప్రిల్ 19:—

నెం 12½	రు 10 రతులు	పె 1 కి	రు. 3-6-0
20	10 రతులు	,,	4-0-0
30	10 రతులు	,,	5-2-0
40	10 రతులు	,,	6-0-0

విదేశమారకములు

లండన్, ఏప్రిల్ 18:—

నేడుదయమున ధరలు

న్యూయార్కు	4.68.03
ప్యారిస్	176.73
బర్లిన్	11.69
మాడ్రిడ్	42.25 (విక్రేతలు)
ఆమ్స్టర్డాము	8.81-5/8
వెండి	20-1/16 19-7/8
బంగారు	7-8-6
న్యూయార్కుదూది ప్రారంభధర	జూలై 7.77
లివర్పూలుదూది ముగింపుధర	,, 4.49

(రూటరు)

కొలొంబోరబ్బరు

కొలంబో, ఏప్రిల్ 18:—

నేటి మధ్యాహ్నము 2-15 గంటలకు రబ్బరు వెల యీ క్రింది విధముగా నుండెను.

చాప 40 క్రేప్ 44½ సెంట్లు.

నిన్నటి ముగింపుధర

చాప 40½ క్రేప్ 44½ సెంట్లు.

సింహళముపంటలు

కొబ్బెర బారువ 1-కి రూ. 28/50 కొబ్బెర నూనె (యస్ ఓ. బి.) రు. 178/75. చేరము జరిగెను. (అ. ప్రె.)

మద్రాసు స్టీమరువార్తలు

మద్రాసు హార్బరులోని స్టీమర్లు

పేరు	వెళ్లుస్థలము	బయలుదేరుతేది
		ఏప్రిల్
జపాను	(కలకత్తా, రంగూను)	-
పాపా	(కాకినాడ, కలకత్తా)	-
టమగాపమారు	(,)	20
టలంబా	(రంగూను)	21

మదరాసుకు రానున్న స్టీమర్లు

		ఏప్రిలు
సిటి ఆఫ్ లేవిల్	(అమెరికా, రంగూను, కలకత్తామీదు)	20
జలరత్న	(నాగపట్నం)	20
జలమోహన్	(కలకత్తా)	20
మల్బేరా	(కలకత్తా)	23
క్లాన్ మెక్నీల్	(లండన్, స్వాన్సీ)	24
గోల్కొండా	(బొంబాయి, కరాచీ)	24
ఎల్లెంగా	(రంగూను)	24
హూగ్ కర్కు	(కలకత్తా)	26
రిండా	(కలకత్తా, రంగూను)	26
మనిపూరు	(కలకత్తా)	28
సిటి ఆఫ్ బరోడా	(లండను, డండీ, డంకర్కు)	28
రోహ్నా	(స్ట్రెయిట్సు)	29
క్లాన్ మెకైవర్	(కలకత్తా, చిట్టగాంగ్)	29
		మేనెల
క్లాన్ మెక్బీన్	(లండన్, డంకర్కు)	1
షిలాంగ్	(లండన్, కాంటినెంటు)	2
ఎహిరెన్సెల్సు	(కలకత్తా)	3
సిటి ఆఫ్ ఆక్లాండు	(కలకత్తా)	3
ఇరాంగోమటి	(రంగూను, కలకత్తా)	4
హైట్రాన్సుపోర్టర్	(బొంబాయి, కొలొంబో)	6
నిర్పురా	(కలకత్తా)	8
మహారాజా	(పోర్టుబ్లెయర్)	9
ఛాంటిల్లి	(హైఫాంగ్)	9
సిల్వర్ బెల్	(కలకత్తా)	8
ఇంచంగా	(ఆఫ్రికా)	8
క్లాన్ స్టూవర్టు	(లండను, గ్లాస్గో)	10

రైళ్లరాకపోకలు

మద్రాసు సెంట్రలుస్టేషను

బండ్లపేరు	బయలుదేరువేళ	వచ్చువేళ
కలకత్తా మెయిలు	రా. 7 10	ఉ. 7 45
గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెస్	ఉ. 7 45	రా. 6 5
పూరీ ప్యాసింజరు	రా. 7 30	ఉ. 11 0
కావలి ప్యాసింజరు	మ. 12 35	మ. 2 40
బొంబాయి మెయిలు	రా. 8 55	ఉ. 6 0
బొంబాయి ఎక్స్‌ప్రెస్	ఉ. 8 20	సా. 5 55
రాయచూరు ప్యాసింజరు	ఉ. 9 25	సా. 3 40
రేణిగుంట ప్యాసింజరు	—	ఉ. 9 45
రేణిగుంట ప్యాసింజరు	—	రా. 9 30
బెంగ్లూరు మెయిలు	రా. 9 30	ఉ. 6 15
బెంగ్లూరు ఎక్స్‌ప్రెస్	మ. 12 50	మ. 2 20
బెంగ్లూరు ప్యాసింజరు	ఉ. 6 30	రా. 8 15
బెంగ్లూరు ప్యాసింజరు	రా. 9 40	ఉ. 5 30
జోలార్పేట ప్యాసింజరు	మ. 12 55	మ. 2 0
కాట్పాడి ప్యాసింజరు	సా. 5 30	—
అరక్కోణం ప్యాసింజరు	సా. 6 30	—

యస్. ఐ. రైల్వే (సెంట్రలు)

కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్	రా. 7 16	ఉ. 8 35
మలబార్ ఎక్స్‌ప్రెస్	రా. 8 6	ఉ. 7 30
నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా. 9 15	ఉ. 6 35

యస్. ఐ. ఆర్. (ఎగ్మూరుస్టేషను)

ఇండోసిలోను ఎక్స్‌ప్రె	రా. 7 16	ఉ. 8 35
షెనోయ్ కోట ప్యాసింజరు	ఉ. 7 30	రా. 7 5
కడలూరు ప్యాసింజరు	మ. 3 40	ఉ. 11 5
తిరువేంద్రం ఫా॥ ప్యా॥	రా. 9 40	ఉ. 6 0
తిరుచినాపల్లి పార్సలు	రా. 10 20	ఉ. 5 30

(కార్డులైను మీదుగ)

తిరువేంద్రం ఎక్స్‌ప్రెస్	రా. 8 20	ఉ. 7 15
ధనుష్కోటి ఫా॥ ప్యా॥	ఉ. 11 35	మ. 2 50
,, (నెం 25)	,, రా. 7 40	ఉ. 7 50

యస్. ఐ. రైల్వే (బీచిస్టేషను)

కాంజీవరం ప్యాసింజరు	ఉ. 6 19	ఉ. 9 27
,, ,,	మ. 1 26	సా. 5 55
,, ,,	సా. 5 56	రా. 5 37

కలకత్తా షేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, ఏప్రిల్ 18.—

నేటిదినము కలకత్తా స్టాకు ఎక్స్ఛేంజి మార్కెటునందు, మార్కెటు మూయుసరికి జనసారవాటాల ధరలు స్థిరపడెను. కాని వ్యాపారము మాత్రము కొద్దిగ జరిగినది. జూట్ తేయాకు వాటాలకు గిరాకి లేకుండెను. ప్రభుత్వపు సెక్యూరిటీల ధరలు కొద్దిగ తగ్గెను. ముగింపు ధరలు ఈ క్రిందివిధమున నుండెను.

గవర్నమెంటు సెక్యూరిటీలు

	రూ. అ. పై.
2¾% బుణము 1946-52	97-2-0
5% బుణము 1939-44	100-4-0
3½% జి. పి.	92-8-0

బ్యాంకులు

రిజర్వు	110-0-0

రైల్వేలు

డార్జిలింగ హిమాలయన్	105-8-0
సెరాబోగంజ్	101-8-0
సాహాదరా (ఢిల్లీ) సహారాన్పూర్	139-0-0

దూదివాటాలు

మోహర్ మిల్సు	65-8-0
న్యూ విక్టోరియా	2-12-0

బొగ్గుగనులవాటాలు

బెంగాల్	286-8-0
బురాకార్	11-8-0
ఈస్టిండియా	30-0-0
న్యూఖీర్యాబుస్సు	14-12-0
సౌత్ కరన్పురా	3-12-0

నారమరలు

అలయన్సు	260-0-0
ఆంగ్లో ఇండియా	328-0-0
అక్లాండ్	169-0-0
బార్నసూరు	149-8-0
బెల్విడెర్	348-0-0
కర్లా ప్రిఫర్డు	14-15-0
చెవియట్	162-0-0
క్లయివు	25-0-0
క్రెయిగ్	0-6-0
గౌరీపూర్	525-0-0
హుగ్లీ	47-0-0
వలారా	52-7-0
ఇండియా	292-0-0
కమ్మర్హట్టీ	478-8-0
కల్విన్	415-0-0
సేమనలు	21-6-0
ప్రెసిడెన్సీ	3-5-0

మిశ్రమములు

బర్మా కార్పొరేషను	5-8-0
కన్సాలిడేటెడ్ టిన్	5-10-0
ఇండియన్ కాపర్	1-15-0
రొడీషియా కాపర్	1-2-0
డాల్మియా సిమెంటు	9-14-0
డిటో డిఫర్డు	2-15-0
హుకుంచంద్ స్టీల్	1-9-0
ఇండియన్ గాల్వనైజింగు	18-4-0
ఇండియన్ ఐరన్	22-10-0
స్టీల్ కార్పొరేషను ఆర్డినరి	10-11-0
డిటో (ప్రి)	94-0-0
బరారీకోక్	17-4-0
వి. ఐ. కార్పొరేషను	2-6-0
డిటో ప్రిఫర్డు	139-8-0
ఎన్‌లక్ రబ్బరు	15-4-0
డిటో ప్రిఫరెన్సు	10-0-0
రోహ్టాస్ ఇండస్ట్రీస్	23-12-0
భారత్ ఆయిల్	2-4-0
ఓరియంటలు పేపర్	6-1-0
స్టార్ పేపర్	5-4-0
టెటాఘర్ పేపరు	3-13-0

సంచదారవాటాలు

బలరాంపూరు	8-6-0
బులాండ్	11-4-0
క్యారూ అండు కో	9-14-0

తేయాకులు

ఈస్టు యిండియా	6-6-0
నంబూరునాడి	4-14-0
న్యూటేర్	10-12-0
తేజ్‌పూరు	5-15-0
టక్వాక్	9-12-0

షేర్ మార్కెటు

కొలంబో, ఏప్రిలు 18.—

నహబిల్లా ఎస్టేట్సు	రూ 11
అబోలాండ్సు టీ	రూ 10¾
జెలిమాటీ	రూ 11
టాల్గాస్వెల్లాటీ	రూ 25
బాలాంగోడాటీ	రూ 2
మాల్లామాటీ	రూ 10

(అ. ప్రె.)

బొంబాయిపంటలు

బొంబాయి, ఏప్రిల్ 18:—

గోధుమలు	(మే)	రూ. 3-4-0
అవిశెగింజలు	(మే)	5-2-0

(అ. ప్రె.)

హైదరాబాదు హిందూమహమ్మదీయ సామరస్యము

భగ్నమైన సంభాషణల సారాంశము

నరసింగరావుగారు బాధ్యతాయుత పరిపాలన కోరుట

(ప్రత్యేకవిలేఖరి)

హైదరాబాదు, ఏప్రిలు 16:—

కొన్ని మాసములక్రిందట నొక యశుభ ముహూర్తమున నిజాంరాష్ట్ర ప్రజలలో ప్రధాన మతస్థులగు హిందూ ముసల్మానులమధ్య సామరస్యము కుదిరించి రాష్ట్రీయ ప్రభుత్వమందు రెండు మతములవారును సుఖజీవనము గడుపు వీలునన ట్లేర్పాట్లను గావించునిమిత్తం 'ఐకమత్య సంభాషణల'నే పెద్దపేరుతో హిందువుల తరఫునుండి 'రయ్యత్' పత్రికా సంపాదకులగు శ్రీమందుముల నరసింగరావు గారికిని, ముసల్మానుల తరఫున "తన్జీమ్" ఉద్యమ నాయకులైన నవాబ్ బహదూర్ యార్‌జంగ్ బహద్దర్ గారికిని కొన్ని సంభాషణలును, మరికొన్ని యుత్తర ప్రత్యుత్తరములును జరిగినవి. ఈ సంప్రతింపులు సుమారు ఎనిమిదిమాసములు నడచినవి. ముందు కొన్నాళ్లు స్వభావనిర్మతితపురుషుల వ్యక్తిగతంగా సంప్రతింపులు జరిపినను అనంతరం వాళ్లిరువురుమధ్య కుదరబోయే ఒడంబడికకు ప్రాణముండుటకుగాను వారిరువురును తమ తమ మత నాయకులవద్దనుండి లిఖితపూర్వక ప్రాతినిధ్య పత్రములు పొందిన బాగుండునని తలంపబడెను. నవాబు సాహెబుగారికట్టిది త్వరలోనే లభించినది. కొంచెమాలస్యమైనను నరసింగరావుగారికి కూడా సంపూర్ణ ప్రాతినిధ్యము లభించినది.

ప్రణాళిక

తదుపరి సంభాషణలు సంపూర్ణమగు పట్టుదలతో ప్రారంభింపబడినవి. ఒక నియామకము పై యీ సంభాషణ లాధారపడవలసి యున్నది. కనుక కొన్ని షరతులుకల యొకవిధమైన ప్రణాళిక తయారు గావింపబడెను. అందు రెండుమతములవారి భాష, మతవిషయక హక్కులు, ఉద్యోగములందు పాల్గొనుట అనేకవిషయములు చేరియుండెను. చిల్లర విషయములందు చాలవర కేమాత్రమును భేదాభిప్రాయములు లేక సంభాషణలు సాఫీగానే సాగిపోయినవి. బోధనాభాష, ఉద్యోగములందు పంపకము మున్నగు విషయములందు కూడ భేదాభిప్రాయము లేర్పడినను అన్నిటికంటె ముఖ్యమైనదియు, సంభాషణలు తునాతునుకలగుటకు ముఖ్యతమ కారణము ప్రభుత్వవిధాన పరమావధి, 'బాధ్యతాయుత పరిపాలనమ'ను విషయము. ఈ ఒక్కవిషయముపై ఏడుమాసములు వర్ధిల్లిన 'సంధి సంభాషణలు' పటాపంచలైనవి. రాష్ట్రీయ ముసల్మానులుకూడ పరిపాలనా విధానపు పరమావధి బాధ్యతాయుత ప్రభుత్వమేనని మ్ముందుగనే ప్రకటింపవలెనని రావుగారి పట్టుదల ముందు 'కామన్ ప్లాట్‌ఫారము' (సామాన్య వేదికను) ఏర్పరచుకొనిన వెనుక నెప్పుడో పరమావధి మాట యాలోచింతమని నవాబుగారి పట్టుదల.

భగ్నమైన యీ సంధి సంభాషణలకు స్థానిక పత్రికలలో మహాప్రాముఖ్య మొసంగబడినవి. నవాబుగారికిని నరసింగరావు గారికిని నడచిన యుత్తరప్రత్యుత్తరములు కాలముల తరబడి స్థానికపత్రికలలో ప్రకటింపబడ్డవి. వీటినొక పుస్తకరూపంగాకూడా ప్రచురిస్తారని తెలుస్తుంది.

స్టేటుమెంట్లు

ఉత్తర ప్రత్యుత్తరములు ముగిసినవో లేవో యీసంభాషణలకు సూత్రకారుడని యిప్పుడు తెలియుచున్న మహమద్ సిద్దికు అనే మహానుభావుడు యీసంభాషణల పుట్టుపూర్వోత్తరాలు తన దృష్టిలో తెలుపుచూ ఒక పెద్దవాఙ్మూలమును పత్రికలకు పంపిరి. ఇందులో పైసంభాషణలు భగ్నమగుటకు కారణం నరశింగరావుగారే అన్నట్లుగా చూచాయగా తేల్చివేసిరి.

పిల్లనచ్చినా పుర్రెటికంపు వదలదే దన్నట్లు సంభాషణలు చల్లపడినా పాపం నాయకులకు స్టేటుమెంట్లు యిచ్చేబాధ ఇంకా తగ్గలేదు. పై చెప్పిన సిద్దికుగారి ప్రకటనలోని నిజానిజాలను ప్రపంచాని కెరింగించేనిమిత్తం శ్రీ నరశింగరావు గారొక దీర్ఘమైన ప్రకటనను గావించిరి. ఇందు సంభాషణల పుట్టుపూర్వోత్తరాలు కొంతవరకు వివరింపబడినవి. ఈసంభాషణలు కేవలం నిష్ఫలాలుగా పరిణమించినా కొంత చారిత్రక ప్రాముఖ్యతను పొందినట్లుగామాత్రం గోచరిస్తాయి.

నరశింగరావుగారి ప్రకటన

నరశింగరావుగారు తమప్రకటనలో హైదరాబాదు ప్రజాపరిషత్తు ప్రకారం హిందుమహమ్మదీయసామరస్యంకుదరక పోయినప్పటినుండికూడా సూత్రకారుడైన సిద్దికుగారు, హిందూమహమ్మదీయుల మధ్యనెట్లియినను రాజీనికుదర్చ ప్రయత్నములు సల్పుచుండిరనియు, యీ సంభాషణలు జరిపిన బాగుండెనని నరశింగరావు గారికి సూచించినదికూడ నాయనయేయనియు దృఢముగా తెలిపిరి. ఆప్రకారం కొన్నాళ్లు నరశింగరావుగారును నవాబు బహదూరు యార్‌జంగు గారును సంప్రతించిరి. ఇందు మొదటిసమావేశం 1347 ఫ॥ 23 మే మాసాన జరిగెను. అట్టి సమావేశములలో కడపటిది. అదీఫసలీ 8వ ఆబాన్ నాడు జరిగెను. అనంతరం వ్యక్తిగతంగా కొనసాగిన ప్రాథమిక సంప్రదింపులు మాట్లాడాలని నిశ్చయించుకొని నాయకులు తత్ప్రకారం తమతమ ప్రాతినిధ్యాలను నేకరించుకొనిరి. సంభాషణలుప్రారంభమైనపుడే నరశింగరావుగారు నిస్సందేహముగా 'బాధ్యతాయుత ప్రభుత్వమే' తమయాశయమనియు, వారందుల కంగీకరించినట్లయినచో తా మికనూచిత సంభాషణలు జరుపగలరనియు తెలిపినట్లును, దానిపై నవాబుగారి మౌనమంగీకారముగా నెంచబడెననియు తెలుపుచున్నారు.

మాతృభాషలో బోధనవిషయం, మరికొన్ని యితరవిషయాలలోకూడా కొంతవరకు నరశింగరావుగారు అనలువిషయముపై మనసునందిడుకొని లొంగిపోయిరట. ఉద్యోగములవిషయమెన్ని సూచనలు గావింపబడినను అయ్యవి "ప్రాతినిధ్యము"తీసుకొనినపనుకు ఆలోచింపబడలేదని తెలుపుచున్నారు.

తాత్కాలిక అంగీకారము

నరశింగరావుగారు వార్ధాపెళ్లివచ్చినతరువాత "బాధ్యతాయుతప్రభుత్వము"మాట యటుంచి సిద్దిక్ గారిచే నొక "తాత్కాలిక అంగీకారము" క్రింద నొక ప్రణాళికతయారుచేసి ఆయనకుం దుంచబడెనట. అది ఆయనకు మనస్కరించనందున ఆయన తిరిగికొన్నిసూచనలను గావించిరట. అందు శాసనసభా నియమావళి కార్యక్రమమును గూర్చినమార్పులేగాక రాష్ట్రీయ రాజ్యాంగ పరిణామము బాధ్యతాయుతప్రభుత్వమే సను విషయము నొక్కి చెప్పబడెను. అందులకు నవాబుసాహెబుగారు హిందువులు తమ నిష్కల్మషప్రవర్తనవలన తమ మహమ్మదీయసోదరుల కొప్పించిన స్వాభావికముగా స్వేచ్ఛాప్రియులగు ముస్లిములు బాధ్యతాయుతప్రభుత్వమును తామే వాంఛించెదరనియు, అయ్యది ఒకమరుగానుంచుట సమంజసముకాదని సూచించిరట.

అదిగాక యీ మార్పులు గల తాత్కాలిక ప్రణాళిక నరశింగరావుగారు గ్రామమునందు లేనిసమయమున వ్రాయబడి తాము తిరిగి వచ్చినతరువాత మాత్రమే మాపింపబడెనట.

సిద్దిక్ గారి ప్రకటనయందు నరశింగరావుగారు తొలుదొల్త బాధ్యతాయుత ప్రభుత్వవిషయమున నంతగట్టిగా పట్టుపట్టలేదనియు వార్ధాపెళ్లి వచ్చినతరువాత వారిదృష్టి మారినదనియు తెల్పియుండిరి. వార్ధాపెళ్లుటకు దానికి ఏమియు సంబంధములేదనియు, వార్ధా వారుపెళ్లినది బాధ్యతాయుత ప్రభుత్వమును గూర్చిన పరిపూర్ణమైన వివరముల తెలుసుకొనుటకు మాత్రమే పోయియుంటిమని తమ పరిస్థితులను చక్కగా ప్రకటించిరి.

విజ్ఞాన ఉపన్యాసము

శికందరాబాదు, ఏప్రిలు 9:—

నేటి సాయంకాలము స్థానిక ఆంధ్రసంరక్షణీ గ్రంథాలయసుమారు యాభైసూన్యమున గ్రంథాలయపు భవనమున నొక సమావేశము జరిగినది. బ్రహ్మశ్రీ కల్లూరి వీరభద్రశాస్త్రిగారు "పురాణ సారస్వతము : విజ్ఞానలక్ష్యము" అను విషయమునుగూర్చి బ్రహ్మాండముగ నుపన్యసించిరి. నిజాం కథాశాల ఆంధ్రభాషాధ్యక్షులగు శ్రీ కుసుగంటి సీతారామయ్యగారధ్యక్షత వహించిరి.

హైదరాబాదు సత్యాగ్రహులు: నిర్మాణకార్యక్రమము

హిందుసభలో ప్రబోధము

(ప్రత్యేకవిలేఖరి)

హైదరాబాదు, ఏప్రిలు 16:—

ఇటీవల విడుదలయైన కాంగ్రెస్‌సత్యాగ్రహులకు నేటిసాయంకాలము శ్రీ మందుముల రామచంద్రరావుగారి యింటియం దొకవిందొసంగబడెను. ప్రస్తుతము నగరమందుగల సుమారు 95 మంది సత్యాగ్రహులు విచ్చేసియుండిరి. అల్పాహారానంతరము సత్యాగ్రహుల ఛాయాపటమొండు గైకొనబడెను.

అటుపిమ్మట కడపటినియంతయైన శ్రీ కాశీనాథరావు వైద్యగారు జైల్లులో కొట్టుకొన్నలతో విసిగిపోయిన తమకందరకు నాడు బంధుగావించిన శ్రీ రామచంద్రరావుగారికి తమ కృతజ్ఞత నెరిగించిరి. సత్యాగ్రహులందరు నచ్చట తిరిగి కలియుట్టు సంతోషాస్పదము. కాని సత్యాగ్రహులు యింతటితో తమకర్తవ్యము ముగిసినదని యూరుకొనక నిర్మాణకార్యక్రమం నడపవలసివుంటుందని సెలవిచ్చిరి.

ఘూత్ గారి ప్రబోధము

అనంతరం శ్రీ రామకృష్ణఘూత్ గారు మాట్లాడుచు, విడుదలయైన సత్యాగ్రహులందరకు యీ జాతీయవారము ముగియువరకు ఖద్దరుధరింపయున తోడ్పడవలసినదని మనవిగావించుకొనిరి. ఈ వారము ముగియులోపల కనీసము పదివేలరూపాయలవిలువగల ఖద్దరునైనను విక్రయింపవలెను. అప్పుడు ధైర్యవిశ్వాసములతో తాము మహాత్ములవద్ద కేగి హైదరాబాదు కాంగ్రెస్ వారు సత్యాగ్రహమొనరించి, జైలుకు వెళ్లుటయేగాక నిర్మాణకార్యక్రమమును కొనసాగించుటయందు కూడ నేర్పరులని నిరూపింపవచ్చు ననిరి. ఈ వారంరోజుల యంత్రం జాతీయవారము ముగియును గనుక నాటిసాయంకాలము శ్రీ మాడపాటి హనుమంతరావుగారి యధ్యక్షతను హఫ్‌మత్ మంజిలు యందొక బహిరంగసభ జరుగగలదనియు అందు గోవిందరావునానక్, తిర్మలీగారలు మాట్లాడగలరనియు తెల్పిరి.

శ్రీ రామచంద్రరావుగారు అతిథులందరకు కృతజ్ఞతాపూర్వకవందనము లర్పించుచు, నాటి సమావేశమును జయప్రదముగా గావించినది శ్రీ చిక్కపల్లి రామచంద్రరావుగారనియు, వారికి వందనము లర్పింపవలసియున్న దనిరి.

"రయ్యత్" సంపాదకీయము

కాంగ్రెసు సత్యాగ్రహుల విడుదలనుగూర్చి శ్రీ నరసింగరావుగారు తమ "రయ్యత్" (ఉద్దూ వారపత్రిక)యం దొక చక్కని సంపాదకీయం వ్రాసిరి. దాన్ని సంక్షేపంగా క్రింద పొందుపరుస్తున్నాను:

సత్యాగ్రహులను విడచుటయందు ప్రభుత్వ విధానం ప్రశంసనీయము. సత్యాగ్రహులనుకూడ అభినందిస్తున్నాము. విడుదలయైన కాంగ్రెసు సత్యాగ్రహుల ఛాయ్యతి చాలయెక్కువగా నున్నది. మహాత్ముని యాదేశానుసారం. వీరు నిర్మాణకార్యక్రమంకొనసాగించవలసియున్నది. అందలి ప్రథమాంశము హిందూమహమ్మదీయ సఖ్యము. వీరు కులతత్వాన్ని ఎదిరించవలసియున్నది. ముస్లిములు అల్పసంఖ్యాకులు. అల్పసంఖ్యాకు లెప్పుడును ఆందోళన చేస్తునుండుటం మామూలు. కనుక ఒకవేళ వారి కులతత్వం క్షంతవ్యమైనప్పటికి హిందువులం దట్టి తత్వం గుప్తాహము. అల్పసంఖ్యాకులయందు తమ హక్కులనుగూర్చి విశ్వాసముకల్గించు బాధ్యత అధికసంఖ్యాకులపై కలదు. రెండవయంశము హరిజనోద్ధరణము. ఇయ్యది యిదివరలో కొద్దిగా రాష్ట్రమున జరిగియుండెను. కాని అంతకంటె ఉత్సాహపూర్వకముగా కొనసాగింపవలసి యున్నది. మూడవయంశము ఖద్దరుకు సంబంధించినది. రాష్ట్రమునందలి ఖద్దరుత్పత్తి కేంద్రములకు సరియైన ప్రోత్సాహము లేదు. అట్టి ప్రోత్సాహము సంగడబడవలెను. జాతీయవారాన్ని ఖద్దరు రాష్ట్రమందు ఖద్దరు విస్తరణకు చాల వీలున్నట్లు చూపుచున్నది. నాల్గవ యంశము గ్రామీయులలో రాజకీయవిజ్ఞానము కల్గించుట. కొద్దిరోజులలో రాజ్యాంగ సంస్కరణలు ప్రకటింపబడనున్నవి. వానినుండి క్షేమైవంత ఆశించి ప్రయోజనము బడయుటకు ప్రజలు శక్తిమంతులుగా నుండవలెను. ఇట్టిరాజకీయ విజ్ఞానమును ప్రసరింపజేయుటకు పత్రికలు, వేదికలు ముఖ్యమార్గములు. వీనిపై ప్రస్తుతం గొప్ప నిరోధములు కలవు. ఈనిరోధమును ప్రభుత్వమువారు తొలగింపవలసియున్నది.

సత్యాగ్రహులను విడచినందుకు ప్రభుత్వచర్య ప్రశంసనీయమే కాని యింతటితో సరిపోదు. కాంగ్రెసుపైనున్న నిషేధము తొలగింపవలెను. తొలగించి ఫలితమును గమనింతురుగాక. కాంగ్రెసువెడ ప్రభుత్వమున కున్న అనుమానములు తొలగిపోవలసి యున్నది. అవి తొలగిపోయినట్లయిన కాంగ్రెసువారు ప్రభుత్వమునకు గొప్ప హితులని మేము నిర్ధారణగా చెప్పగలము. వారి సహకారముచే ప్రస్తుతము రాష్ట్రమందుగల మతవైషమ్యపూరిత మగు వాతావరణమును చాల వరకు శుద్ధిచేయగలరు. అనంతరము ఆర్యసమాజ సత్యాగ్రహమునుగూర్చి వ్రాయుచు వారుకూడ సత్యాగ్రహమును విరమించిన బాగుండవచ్చు ననియు, అట్లు చేసినచో బహుశః వారికష్టములు తొలగిపోవచ్చు ననియు సూచించిరి.

సానుభూతితీర్మానము

శికందరాబాదు, ఏప్రిలు 11:—

కంటోన్మెంటు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా నుండి యిమామ్య ప్రమాదవశమున హుస్సేను సాగరునందు మరణించిన మేజర్ ఏ. ఆర్. వాట్సన్ గారి మరణమునకు సంతాప మెరిగించు తీర్మానము నేడు జరిగిన ప్రత్యేకసమావేశమున ఆమోదింపబడెను.

నంద్యాలలో జలియన్‌వాలాబాగుదినం

నంద్యాల, ఏప్రిల్ 17:—

నంద్యాలలో జాతీయవారము ఆఖరున జలియన్‌వాలాబాగుదినము సభకు దేశాయి కుప్పారావుగారు అధ్యక్షతవహించిరి. స్వామి నారాయణానంద, డా॥ కైప సుబ్రహ్మణ్యశర్మ, జి. వెంకటరెడ్డి, యం. యల్. ఏ. గారు ఉపన్యసించిరి. జాతీయవారమున గుంటూరు జిల్లా ఖద్దరు సంఘమువారు తమప్రతినిధి ద్వారా ఇచ్చట ఇంటింటికి తీసికొనివెళ్లి ఖద్దరు విక్రయించిరి. (స్వ. వి.)

గోరక్‌పూర్ జిల్లాలో టపా దోపిడి

తపాలాబంట్రోతు చానగొట్టబడుట

లక్నో, ఏప్రిల్ 17:—

గోరక్‌పూర్ జిల్లాయందు టపాదోపిడి జరిగినట్లు గౌర్‌బజారునుండి యిక్కడకు వార్త వచ్చెను. ఏప్రిల్ 14 తేది సాయంత్రము 6 గురు ఒక తపాలా బంట్రోతును లాఠీలతో చావమోదినాడు తెలివితప్పిపోయిన స్థితియందుండగా వాని వద్ద నుండి 172 రూపాయలు కొన్ని రిజిష్టర్డు కవరులను తీసికొనిపోయిరి. ఈ విషయమయి పోలీసువారు దర్యాప్తు గావించుచున్నారు. (అ. ప్రె.)

రాజప్రతినిధిదంపతులు సిక్కిం వెళ్లుట

న్యూఢిల్లీ, ఏప్రిలు 17:—

ఘనతవహించిన రాజప్రతినిధి గారు, తమసతి, తమకుటుంబ యితరసభ్యులతోను, తమపరివారంతోను ఢిల్లీనుండి సిక్కిమునకువెళ్లిరి. రాజప్రతినిధిగారు గాంగటక్ (సిక్కిం) ఏప్రిల్ 22 తేది విడచి కమాన్ డివిజనులోగల ఢీకలకువెళ్లెదరు. మే 6 తేదికి రాజప్రతినిధిదంపతులు సిమ్లా వచ్చెదరు.

కేంద్ర శాసనసభయందు రాజప్రతినిధిగారు కాంగ్రెసుపక్షనాయకు లగు భూలాభాయి దేశాయిగారికి, యం. ఏ. జిన్నా, యల్. సి. బన్‌గార్లకు దర్శన మిచ్చెనంగిరి. (అ. ప్రె.)

జాన్సీటొంగవాలాలు సమ్మెచేయుట

జాన్సీ, ఏప్రిలు 17:—

పోలీసువారి అత్యాచారములను నిరసించుచూ యీదినం జాన్సీటొంగవాలాలు సమ్మెచేసిరి. (అ. ప్రె.)

బొంబాయిగవర్నరుసతి

బొంబాయి, ఏప్రిల్ 18:—

బొంబాయిగవర్నరుసతి లమ్లీగారు యీ దినం విమానములో యింగ్లండు వెళ్లిరి. (అ. ప్రె.)

ఈ వేసంగి దినములను మీరు

నీలగిరి - కొడైకెనాల్ హిల్స్ - లేక కుత్తాలం (టెంకాశి స్టేషన్) వద్ద గడుపుడు

కూనూరు, వెల్లింగ్టన్, ఉదకమండలం, కొడైకెనాల్ హిల్ బోట్ ఏజెన్సీ (కొడైకెనాల్ రోడ్డు స్టేషన్ నుండి 100 మైళ్లు దూరమున నున్న స్టేషనులవరకు గాని, స్టేషనులనుండి గాని) మరియు టెంకాశి జంక్షనులకు 100 మైళ్లకుపైగా దూరము నున్న స్టేషనులనుండియు, స్టేషనుల కున్ను 1½ సింగిల్ ఛార్జీ చొప్పున 10 దినములవరకు ఉపయోగపడు 3-వ తరగతి రానుపోను టిక్కెట్లు జారీ చేయబడుచున్నవి.

అదే మాదిరిగా 1, 2 తరగతులు, మరియు (నౌకరులకు) 3-వ తరగతి రానుపోను టిక్కెట్లు 45 దినములు ఉపయోగపడునట్లు జారీ చేయబడుచున్నవి.

వివరములకొరకు స్టేషన్ మాస్టర్ల నడుగుడు.

సౌత్ ఇండియన్ రైల్వే. S. I. R.

రేడియో మూలముగా మీ రికార్డులను

HIS MASTER'S VOICE

మీరు కూర్చున్న నలమునందే పాడించి విన నగును

"హెచ్. ఎం. వి." రికార్డు ప్లేయర్ మీ యొద్ద ఉన్నట్లయితే, రికార్డులను మీ రేడియో రిసీవరునందు ఎలెక్ట్రిక్ కరెంటు మూలమున పాడించి, మీకు అత్యంతప్రియమైన గ్రామఫోన్ సంగీతమును కోరినప్పుడెల్ల విని, ఆనందించ నగును. నేడే మీవ్యాపారులయొద్ద దీనిని చూడండి.

"హిస్ మాస్టర్స్ వాయ్స్"

Advertise in Andhra Patrika,
The Premier Telugu Daily,
& increase Your Sales.

ఆంధ్రపత్రిక

1939 సం॥ ఏప్రిల్ 19 తేది బుధవారము

బుర్రా రంజిత్ రావు
101
వాషింగ్ పౌడర్

ఆంధ్రనాటక కళాభివృద్ధి

గౌ॥ సాంబమూర్తిగారి సూచనలు

ఆంధ్రనాటక కళాశాల ప్రథమవార్షిక ప్రదానోత్సవము

ఏలూరు పురపాలకసంఘమువారు గౌ॥ సాంబమూర్తిగారిని సన్మానించుట

(స్వకీయవిలేఖరి)

ఏలూరు, ఏప్రిల్ 18:—

ఏలూరువారు శ్రీ బండా కనకలింగేశ్వరరావుగారిచే స్థాపింపబడి నడుపబడుచున్న ఆంధ్రనాటకకళాశాల ప్రథమ వార్షిక ప్రదానోత్సవము నిన్న సాయంకాలము 5½ గంటలకు కొండమీద యున్న ప్రజాసంఘ భవనమున శ్రీ బులుసు సాంబమూర్తిగారి అధ్యక్షతను జరిగెను. పట్టణులు, కృష్ణాజిల్లా కలెక్టరుగారి సతీమణి శ్రీమతి లక్ష్మీభాస్కరరావుగారిచే దీపంగబడెను.

సమావేశమునకువచ్చిన ప్రేక్షకులచే యువజనసంఘ హాలంతయూ క్రిక్కిరిసియుండెను.

వందేమాతరం గీతముతో సభ ప్రారంభమయ్యెను. అనంతరము కళాశాల మేనేజింగుబోర్డు తరఫున శ్రీ సాంబమూర్తిగారికి స్వాగతపత్రము చదువబడి సమర్పింపబడెను. తరువాత కళాశాల కార్యదర్శి గతసంవత్సర నివేదిక జదివిరి.

కళాశాలతరఫున ప్రప్రథమమున జరిపిన పరీక్షలలో నుత్తీర్ణులైనవారికి డిప్లొమా ప్రమాణపత్రము లీయవలసినదని, శ్రీ కనకలింగేశ్వరరావుగారు, శ్రీమతి లక్ష్మీ భాస్కరరావుపతి గారిని కోరినంతట వారు పట్టములను విద్యార్థులకు సంచిపెట్టుచు ఇట్లుపల్కిరి :—

శ్రీమతి లక్ష్మీభాస్కరరావు సతీమణిగారి యుపన్యాసము

"ఈనాడు భారతదేశంలో ఒకానొక మహాసంచలనం కలిగింది. ఈ సంచలనము రాజకీయంగా, ఆర్థికంగా కళాత్మకరూపంగా ప్రతిక్షణం ప్రతి వ్యక్తియొక్క నరాలలో ఉద్రేకం కలిగిస్తోంది. కళాప్రపంచంలో రవీంద్రుడు, నందలాల్, ఉదయశంకర్, గోవిందాస్ పేరులు వినని వారుండరు. పవిత్ర భారతమాత పూర్వవైభవాన్ని స్మరించుకుంటే ఎల్లోరా, అజంతా, హంపి, టాజ్‌మహాల్ మనకంతికలెత్తుచు సాక్షాత్కరిస్తాయి. పతనమైన భారత కళాస్థితి చూచి కన్నీరుకార్చాలో లేక పూర్వవైభవాన్ని తలచుకుని గర్వపడాలో తెలియకుండావుంది. పరమేశ్వరుని అనుగ్రహంచేత భారతదేశాన్ని యుగయుగాలుగా క్రమ్ముకున్న మబ్బులు క్రమక్రమంగా విడిపోతున్నాయి."

"ఇక తెలుగు తల్లిమాట. ఆంధ్రదేశం బౌద్ధయుగం నుండునుంచి కూడా అభ్యున్నతస్థానం ఆక్రమించింది. కవితా ప్రపంచంలో నన్నయ, తిక్కన, పోతన, శ్రీనాథ మొదలగు మహాకవులు అభ్యుత్తమమైన తమ కవిత్వాన్ని అసమాన ప్రతిభతో ఆంధ్రమాతకు కానుకగా యిచ్చారు. గోపరాజు, త్యాగరాజు, పోతరాజు, యీ భక్తత్రయము ఆంధ్రమాతకు అమూల్యాలంకారము. ఈనాడో విశ్వనాథవారు కవిత్వాని కగ్రతాంబూలము అందుకుంటున్నారు. చావలివారు, దాశెర్లవారు చిత్రకళలలో అసమానమైన ఖ్యాతిగడించుచున్నారు. కూచిపూడివారు భరతనాట్యానికి పెట్టింది పేరు. ఇలాంటి పుత్రరత్నాలుకలిగి మాడ ఆంధ్రమాత తన కళాప్రాశస్త్యాన్ని యికరులపు పాటలేకుండా వుంది. దీనికి కారణం మన పుపేక్షయే. ఇక ఆంధ్రులందరు కార్యోత్సాహులై కళను పెంపొందింపజేయాలి. ఏదేశముయొక్క వైభవమైన యెంచి చూడాలంటే ఆ దేశంలో కళావైభవాన్ని గుర్తిస్తే చాలు. పతనమై ఆంధ్రనాటక కళ క్షీణిస్తూవుంటే యీనాటి సినీమాలు చచ్చిన సర్పాన్ని చావబోసినాయి.

అదీ మన అదృష్టము అనుకోవాలి. యీనాటికైనా కళాప్రాముఖ్యం గుర్తింపబడింది. కనకలింగేశ్వరరావుగారు దీనికి పూనుకోవడం చాలా సంతోషము. కేవలం సంతోషించడం మాత్రమే గాకుండా అందరూ చేయూత యివ్వాలి. నాట్యకళాశాల స్థాపించుచున్న ఉదయశంకరుకు ప్రభుత్వంవారు 800 ఎకరములభూమిని ఉచితంగా యిచ్చారు. ఆ విధంగానే ఏలూరు పురపాలక సంఘమువారు, జిల్లాబోర్డువారు, మద్రాసుప్రభుత్వమువారు శక్తికొలదిని సహాయపడుతూ ఆంధ్రనాటక కళాశాల ఆంధ్రులు యావన్మందికి చెందినదిగాని ఒక్క కనకలింగేశ్వరరావుగారిదే కాదని గుర్తించి విశ్వవిద్యాలయంవారిచే కళాశాల నిర్వహణము నైకొనునట్లుచేసి ఆంధ్రనాటకకళను ఉద్ధరిస్తారని తలుస్తాను. కళాశాలవారుకూడ నాటకకళలో సంగీతమునకుగల స్థానము, స్త్రీలు పాల్గొనుట, ఆదర్శ నాటకములు, సాంఘిక నాటకములు, నాటక నిర్వచన, నాటకమాడుకాలము మొదలగు సమస్యలు తృప్తికరమగు విధమున నిర్వచించెదరని తలుస్తాను." అని పల్కిరి.

తరువాత శ్రీ సాంబమూర్తిగారిచే కళాశాల ప్రెసిడెంటుగానున్న శ్రీ మోతే నారాయణరావు జమీందారుగారి నైలవర్ణ చిత్రపటము బహిరంగపర్చబడెను. ఆనుదర్శనమున శ్రీ కనకలింగేశ్వరరావుగారు రుపన్యసించుచూ, శ్రీ మోతే నారాయణరావుగారు ప్రథమంలో ఆంధ్రనాటకకళోద్ధరణకు చేయూత యొసంగిన ప్రముఖులలో నొకరనియూ, ప్రస్తుతం వారు స్వయంగా ఏ నాటక కంపెనీని నడుపుచుండకపోయినా, కళయందు దత్యంత యభిమానముతో, ప్రభాత్ థియేటర్సువారికే, ఆంధ్రనాటక కళాశాలకు ఎక్కువ సహాయకారులుగా యుండుటయే గాక, విశాలమగు తమ హాలు నొకదాని నుచితముగా కళాశాలకొరకు యిచ్చిరనియూ, అందులకు తమ కృతజ్ఞత దెలిపిచ్చుటకు మేమీవిధమున చేయుచుంటిమనియూ దెల్పిరి.

తరువాత శ్రీ సి. హెచ్. బి. జె. శర్మగారిచే అతిరమణీయముగ భరతనాట్యము చేయబడెను. కళాశాల విద్యార్థులైన శ్రీ ఎస్. పి. రాజారావుగారునూ, మరొక విద్యార్థినియూ, బొబ్బిలి, భుజ్జీ రాజ్యపతనములలోని రెండుసీనులను ప్రదర్శించిరి.

శ్రీ సాంబమూర్తిగారి ఉపన్యాసం

తరువాత శ్రీ సాంబమూర్తిగా రీక్రింది విధంగా యుపన్యసించారు:—

నేను నాటకకళనుగురించి యుపన్యసించడం సాహసమే. భారతసంగ్రామరంగంలో పాత్రధరించటంతప్ప ఈ నాటకరంగాన్ని గురించి ఉపన్యసించటానికి నాకధికారం అనుభవంలేదు. నాప్రయాణములలో భారతదేశమందలి వివిధ ప్రాంతీయ రంగస్థలములన్నీ చూచియుంటిని. దాదాపై నాకుగల్గిన అనుభవమునుబట్టి ఆంధ్రదేశంలోని నాట్యరంగం ఏ ప్రాంతీయ నాట్యరంగానికి ఏ విషయంలోనూ ఎంతమాత్రము తీసిపోదు. కాని మన నాట్యకళకు అంతప్రాముఖ్యం అంత కీర్తిలేకపోవటానికి కారణం, మనకు బెంగాలీలకు గల అదృష్టవైజు మొంటు లేకపోవుటయే. బెంగాలులో, మహారాష్ట్రంలోనే మహాపురుషులుద్భవించలేదు గాని మన మహాపురుషులకు సైతం ప్రకటనలేదు. అందుచేతనే మనం వెనుకబడియున్నాం. మరొకారణం, మన పెద్దవాండ్రలో ఐకమత్యం సహనం లేకపోవటం. కాన విద్యలో ఆంగ్రులలో ప్రత్యేక ప్రతిభ ఉంది. అసలు మనభావములోనే సంగీతం ఉంది. వీణాగానం ఆంగ్రులసొమ్ము. కాని మనకు ప్రసిద్ధిలేదు. దాక్షిణాత్యులే అందు ఘటికులని అందరూ అనుకుంటారు. మనవారందరూ ఒకరి నొకరు పెద్దచేసికొని అందరకూ గౌరవం సంపాదించుకోటానికిమారు, ఒకరి నొకరు తక్కువ చేసికొని, అందరూ పేరుప్రతిష్ఠలు లేనివారనుచున్నారు. ఆంగ్రులలో అనేకమంది పట్టాభద్రులున్నా వారి నెవరూ ఎరుగరు. కాని, బెంగాలీలలో ఒకశాస్త్రంలో పంకిక్కులైతేనే దేశజేశాల పేరు మ్రోగుతాయి.

ఈ ఐకమత్యశూన్యత యేనాటకరంగంలో కూడ మనలను వెనుకబడ చేయుచున్నది. నటులలో ఒకరినిచూచిన ఒకరికి గిట్టదు. మననాటకరంగం అభివృద్ధి లేకుండుటకు కారణం. తగినపోషకులు లేకపోవుటయే. ఉన్న ఉత్సాహమంతా ఏకోన్ముఖంచేసి దూషణీయాగలవారు లేరు. మన ఆంగ్రులసహజలక్షణం ప్రారంభోత్సాహమే. భగ్నమంటుపండినట్లు పెద్ద ఉత్సాహం వచ్చితగ్గిపోతుంది. అంతేకాని చేపట్టిన కార్యాలు సఫలమయ్యేవరకూ నిరంతరకార్యదీక్ష మాకు శక్తి మనవారిలో లేదు. ఆంధ్రదేశంలో ఏ పెద్ద సంస్థ మనం ప్రారంభింపలేదు? ప్రారంభించిన సంస్థ ఒక్కటైనా చివరవరకు నిలువగల్గినదా? ఈ కాలేజీకూడ అట్లుగాక, చివరవరకూ సాగించాలి. ధనంకూడా మనకు క్షణములభంగానే లభిస్తుంది. కార్యదీక్ష పట్టుదలయే కావాలి. యూనివర్సిటీవారు దీనిని రికగ్నైజు చేయవలెనని మీరు కోరియున్నారు. మన కళాశాల బాగుగా నడిపి దానిని ప్రతిభావంతంగాచేస్తే, మనం కోరనక్కర లేకుండానే, యూనివర్సిటీవారే మన కొరకు చెనుకుంటూవస్తారు. మన శక్తి ప్రజ్వలిల్లి వారి నిక్కడకు ఆకర్షించాలి.

ఆంధ్ర రాష్ట్రం

ఆంధ్రరాష్ట్రం విషయంలోకూడా అంతే. అది యాచిస్తే తీర్మానాలుచేస్తే ఎవరోయిస్తే వచ్చేదికాదు.

మనలో శక్తియుంటే సామర్థ్యంఉంటే సెక్రటరీ ఆఫ్ స్టేట్ యివ్వనంటే రాకమానేదికాదు. మనరాష్ట్రవాంఛ తీవ్రంగా ప్రజ్వలించిననాడు ఉత్తరాలులేకుండా, సెక్రటరీ ఆఫ్ స్టేట్ మనవద్దకు పరుగెడివస్తాడు. అంతేకాని మనం సుఖంగా నిద్రపోతూయుంటే ఎవరో తెచ్చిపెట్టు వస్తువుకాదు. ఆలా ఇంగ్లీషువాడిచ్చే రాష్ట్రంలో, ఆంధ్ర యూనివర్సిటీలో మృగ్యమగు ఆంధ్రత్వంవలెనే, ఆంధ్రతత్వంలేని నక లీరాష్ట్రంవస్తుంది. అది మనకక్కరలేదు. ఏదేశంలోనూ స్వాతంత్ర్యం గుప్టివల్లరాలేదు. మనమూ, స్వాతంత్ర్యంకోసం ఆఖరు పోరాటం పోరాడేకాలం ఆదన్నమైనది. స్వరాజ్యమన్నా, ఆంధ్రరాష్ట్రమన్నా సంపాదించడం మన శక్తిలోనే యున్నది.

ఈ నాటకాలుకూడా కాలానుగుణంగా క్రొత్త పంథా తొక్కవలసియున్నది. పాతనాటకాలుపోయి రానున్న భారతసంగ్రామంలో పాత్రధరించుటకు ప్రజల నుత్సహింపజేసి, వీర్యవంతముచేయు నాటకములు కావలసియున్నది. ప్రజలలో ఆత్మసమర్పణ గావించుటకుగల శక్తి నుద్దీపింపజేయు నాటకములు కావలసియున్నవి. నేడు నాటకములలో కావలసినది శృంగార భక్తిరసములుకాదు. వీరరసమేకావలయును. ఈ వీరభావములను మన యువతీయువకులలో నాటికినాడే మన నాటకరంగము తన విధిని నిర్వర్తించును."

తరువాత శ్రీ కనకలింగేశ్వరరావుగా రుపన్యసించుచూ తాము ప్రారంభించిన ఈ ప్రయత్నమునకు ప్రజలందరూ ఉత్సహించి, తమ నైతిక బలము నొసంగిన చాలునని యూ, ఉత్సాహపరులగు యువకులే ఈ కళాశాలకోసం సర్వం అర్పణజేసి జయప్రదముగ నిర్వహింపగల రనియూ, నుడువుచూ శ్రీ సాంబమూర్తిగారికి వందనము లర్పించిరి.

నేడు శ్రీ సాంబమూర్తిగారు శ్రీబండా కనకలింగేశ్వరరావుగారి అతిథులుగా యుండిరి. నేటి మధ్యాహ్నం వారికి శ్రీ దండు నారాయణరాజుగారు అల్పాహార మొసంగియుండిరి.

* * *

పురపాలకసంఘ సన్మానమునకు జవాబు

ఏలూరునందలి ఆంధ్రనాటకకళాశాల ప్రథమ పట్టప్రదానోత్సవముజేయుటకై యిటుకరుజేంచిన మద్రాసు లెజిస్లేటివు అసెంబ్లీఅధ్యక్షులు గౌ॥ శ్రీ బులుసు సాంబమూర్తిగారికి, నేడు ఏలూరు పురపాలక సంఘమువారు సంఘము తరఫున స్వాగతపత్రము సమర్పించిరి.

శ్రీ సాంబమూర్తిగారు 9-30 గంటలకు పురపాలకసంఘ భవనమునకు విచ్చేసిరి. అట శ్రీ డా॥ హ. వ. జోగయ్యశర్మగారు (చేర్మెన్) స్వాగతపత్రము చదివి సమర్పించిరి.

స్వాతంత్ర్యమునకు సమాధాన మొసంగుచూ శ్రీ సాంబమూర్తిగా రీక్రిందివిషయములనుడివిరి.

'మీ స్వాగతపత్రములో' "బీదజనులను పరిపాలించు ఈప్రభుత్వమునకు కొన్నిసలహాలనీయవలసిన"దని కోరియున్నారు. ఈ ప్రభుత్వము బీదజనులను పరిపాలించు, ప్రభుత్వంకాదనియూ, బీదజనులే ప్రభుత్వము చేస్తున్నారనియూ అభిప్రాయము మీరు ప్రజలలో బాగా వ్యాపింపజేయవలయును. ఏలనగా నేడు ప్రభుత్వం వారు ఒకరూపాయ ఖర్చుచేసినా ఈ బీదజనులప్రతినిధులచే కూడియున్న శాసనసభయొక్క ఆమోదాన్ని తప్పక పొందవలసియున్నది. ఈ మంత్రివర్గంకూడా పూర్తిగా శాసనసభకే బాధ్యత గలిగియున్నది. అంతేగాని చక్రవర్తికి గాని, అతని ప్రతినిధి గవర్నరుకుగాని ఎంతమాత్రం బాధ్యతగల్గలేదు. కనుక ప్రజలచేఎన్నుకొనబడిన ప్రజాప్రతినిధులే నిజంగా రాజ్యం పరిపాలిస్తున్నారు. కనుక ఈ ప్రజానాయకత్వం ఇంకా బాగా నృవపడేటందులకూ, ప్రస్ఫుటం అయ్యేటందులకూ మీరు కృషిచేయాలి. ఎల్లప్పుడూ తాము ప్రజాసేవకులమే అని మంత్రులు అనుక్షణం అనుకునేటట్లు మీరు చేయాలి. నావిషయంలో నేను గవర్నమెంటుకు సలహాదారు నెంతమాత్రంకాను. అందువల్ల మీరు తెలిపినవిషయాలేవీ నాకు సంబంధించినవిగావు. నానిధి ప్రజల ప్రతినిధులద్వారా పరిపాలనచేసే శాసనసభయొక్క హక్కులకు ఎంతమాత్రం భంగంవాటిల్లకుండా చూచుటయే. అసెంబ్లీ స్పీకర్ అంటే ఏదో మామూలుగా అధ్యక్షుడనీ, సభ సరిగ్గాజరిగేటట్లు చేయటంతో అతనినిధి పూర్తిఔతుందనీ మీ రనుకొనకూడు. నేడు అధికారం మంత్రులదికాదు. మంత్రులు యేదిచేసినా శాసనసభకు లోబడే చేయాలి. కనుక అసలు రాజ్యాధికారంఅంతాశాసనసభదే. శాసనసభ నిర్మాతలు ప్రజలు. కావున ఆశాసనసభ అధికారానికి ఏమి లోటుకలగకుండా, ఎవరూ దానిని తిరస్కరించకుండా, చివరకు గవర్నరయినాసరే, చక్రవర్తి అయినాసరే, కాపాడటం స్వీకరుపని. గవర్నరుగానైనా శాసనసభలో ఒకభాగమేగాని దానిపైవాడుకాడు. ఇవన్ని దృష్టిలో వుంచుకొనే నేను పనిచేస్తున్నాను. కాని స్పీకరంటే ఊరికే అధ్యక్షుడనే అనుకుంటె ఎవరూ ఏమీచేయలేరు.

నేను మీ అందరితోపాటు సంపూర్ణస్వాతంత్ర్య సంపాదనలో ఒక వలంటీరును. స్పీకరు నయినాను. నావలంటీరుపదవిని నేనెన్నడు విడనాడజాలను. నేటి నాయొక్కయూ, యీమంత్రుల యొక్కయు పదవులు క్షణికములు. ఏమిమంలో పిలువనస్తే ఆక్షణంలో వానిని తన్నివేసి రంగంలో దుముకుట కందరూ సిద్ధంగాయున్నారు. మనలక్ష్యం సంపూర్ణ స్వాతంత్ర్యము కాని, ఈచిన్నచిన్న కోర్కెలు కాదులవు.

ఆంధ్రరాష్ట్రం

ఆంధ్రరాష్ట్రంవిషయంలో, మంత్రులు, ఉత్తరప్రత్యుత్తరాలు జరపటంద్వారాను, ఏవో తీర్మానాలు చేయటంవలననూ, రాష్ట్రం యెంతమాత్రం రాజాలదు. ఆలావస్తుందనే భ్రమ మీకందరకూ ఇదివరకే తొలగిపోయిందని నావిశ్వాసం. రాష్ట్రంరావటం మీచేతిలోఉన్నది. ప్రజాశక్తి మీరు తీవ్రంగా విజృంభింపచేసిననాడే రాష్ట్రం వస్తుంది. మనం స్థాపించదలచే రాష్ట్రం ఇతర రాష్ట్రాలవంటి వకటు రాష్ట్రంలేదు. ఆంగ్రుల తేజం మూర్తీభవింపజేయగల రాష్ట్రం కావాలి. ఇతర రాష్ట్రాలవలె. పరభావములో అన్నీ జరిగేరాష్ట్రం మనకు అక్కరలేదు. మీ ఆంధ్రరాష్ట్ర వాంఛ మీనిత్యజీవితంలోకూడ కనుపడవలె. నేడు ప్రపంచంలో అనుక్షణం ఎదురుచూడబడుచున్న ప్రళయ యుద్ధజ్వాల నెదుర్కోవడానికై బ్రిటీషు ప్రభుత్వము 24 గంటలూ పనిచేయుచున్నది. ఆ తొందరలో ఎక్కడకో ఒకదేశంలో ఒక రాజధానిలో భాగమైన ఆంధ్రదేశానికి ప్రత్యేక రాష్ట్రం విషయం విచారించడానికి వారికి ఎలా తీరిక ఉంటుంది. గనుక మనం మన సర్వశక్తులు వినియోగించి, మనకేర్పరిచినపడేటంతో ధ్వనితో చేయవలెను. ప్రస్తుతం జరుగుచున్న పని ఏమాత్రం చాలదు, ఆంధ్రులింకనూ, తమ బలప్రదర్శనం కావించవలయును."

చల్లబజారు పురఃప్రతిష్ఠాపన

తరువాత శ్రీ సాంబమూర్తిగారు కోటక్రింద పురపాలక సంఘంవారు నిర్మింపదలచిన చల్లబజారు పురఃప్రతిష్ఠాపన గావించిరి.



రామచంద్రపురం కో-ఆపరేటివు బ్యాంకు నూతనగృహప్రవేశ మహోత్సవము



సాలూరు కో ఆపరేటివు బ్యాంకునకు గౌ॥ మంత్రి వి. వి. గిరిగారు పోయినపుడు జరిగిన సన్మానసభ.

విశాఖపట్నంజిల్లా రైతుసంఘము

విశాఖపట్నం, ఏప్రిలు 18:—

జిల్లా పైసంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశము ఏప్రిలు 23 ఉదయం 10 ఘంటలకు విశాఖపట్నం టర్నరుసత్రములో జరుగునని యస్. నరసింహమూర్తిగారు తెలుపుచున్నారు.

డా॥ ఎం. వి. కృష్ణరావుగారు, ఆంధ్ర సెనేటుసభ్యులు కుమారి రాజేశ్వరమ్మ బి. ఎ. గారిని వివాహమాడినపుడు, డా॥ సి. ఆర్. రెడ్డిగారు మున్నగు పెద్ద లాశీర్వదించిరి.

కర్నూలుజిల్లా కాంగ్రెసు సంఘము

నంద్యాల, ఏప్రిల్ 18:—

పైసంఘకార్య నిర్వాహకవర్గ సమావేశము నంద్యాలలో ఏప్రిలు 21 తేదిన జరుగునని ప్రధాన కార్యదర్శిగారు ప్రకటించుచున్నారు.

(స్వ. వి.)

తాటిపర్తిగ్రామ కాంగ్రెసుసంఘం

తాటిపర్తి, ఏప్రిల్ 18:—

పైసంఘపు అధ్యక్షుడు అల్లూరి కోదండరామిరెడ్డిగారు రాజీనామానిచ్చినందున, వారిస్థానే లక్క సర్వారెడ్డిగారు ఎన్నుకొనబడిరని కార్యదర్శి తెలుపుచున్నాడు.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 6, 7 & Thambu Chetty Street, G.T. Madras Editor:— S. SAMBHUPRASAD